https://teluguislam.net



**من هم أهل السنة والجماعة؟** (بلغة التلغو)

(في ضوء الكتاب والسنة الصحيحة)

# అహ్‌లుస్ సున్నత్

# వల్ జమాఅత్ అంటే ఎవరు?

కూర్పు:

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

https://teluguislam.net



# من هم أهل السنة والجماعة؟

(بلغة التلغو)

(في ضوء الكتاب والسنة الصحيحة)

تأليف

ظفر الله خان ندوي

داعية /بجمعية إحياء التراث الإسلامي

فرع الجهراء – الكويت

جمعية إحياء التراث الإسلامي

مركز الهداية لتوعية الجاليات– فرع الجهراء – الكويت

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

الحمد لله الهادي إلى سواء السبيل، أمر عباده باتباع صراطه المستقيم، وحذرهم من الشبهات والضلالات والفتن، حيث قال جلا وعلا:

**﴿ وَأَنَّ هَٰذَا صِرَٰطِي مُسۡتَقِيمٗا فَٱتَّبِعُوهُۖ وَلَا تَتَّبِعُواْ ٱلسُّبُلَ فَتَفَرَّقَ بِكُمۡ عَن سَبِيلِهِۦۚ ذَٰلِكُمۡ وَصَّىٰكُم بِهِۦ لَعَلَّكُمۡ تَتَّقُونَ ١٥٣ ﴾ الأنعام: ١٥٣**

والصلاة والسلام على خاتم الأنبياء وسيد المرسلين، بعثه الله رحمة للعالمين، وعلى آله وصحبه الطيبين الطاهرين، وعلى من أتبع سنته واقتدى بهداه إلى يوم الدين

أما بعد:-

فإن هذا الكتاب القيم «**من هم أهل السنة والجماعة؟**» من الكتب المهمة في بيان منهج أهل السنة والجماعة الداعي إلى إخلاص التوحيد لله سبحانه وتعالى والتحذير من أهل الشرك والخرافات وفيه أيضا مباحث كثيرة للعقيدة الإسلامية النقية و كشف الشبه التي تثار حول الدعوة السلفية زورا وبهتانا وقد قام بتأليفه وترجمته (بلغة التلغو) **الشيخ/ظفر الله بشير خان ندوي** وفقه الله تعالى وهو أحد الدعاة في "**مركز الهداية للتعريف بالإسلام وتوعية الجاليات في جمعية إحياء التراث الإسلامي فرع الجهراء** " والذي سبق له القيام بأعمال التأليف والترجمة للعديد من الكتب والمطويات والنشرات والأشرطة النافعة عن طريق المركز فجزاه الله عنا خيرا الجزاء ونسأل الله تعالى أن يبارك له في وقته وعمله وجهده لخدمة الإسلام والمسلمين وأن يجعل هذا العمل خالصا لوجهه الكريم.

وآخر دعوانا أن الحمد لله رب العالمين،،،،

وصلى الله على سيدنا محمد آله وصحبه أجمعين،،،

**كتبه**

**رئيس مركز الهداية للتعريف بالإسلام**

**عجمي ماجد المطيري**

**الكويت ــ الجهراء**

1432/6/5هـ

2011/5/8م

https://teluguislam.net



Book of :Ahlussunnh-wal-jamath

Composition By :Zafarullah khan Nadvi

All Rights Reserved

First Edition :2011

Price :

Copies :

Published by:

**Hidaya Guidance Center**

Post Box No: 1513 Jahra 01017- Kuwait

**Tel:**24550481-24552655- 24553655

**Fax:**24558953- 24552611

Design&Typeset By :Zafarullah khan Nadvi

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

الحمد لله والصلاة والسلام على سيدنا ونبينا وحبيبنا رسول الله صلى الله عليه وسلم، وعلى آله وصحبه أجمعين...امابعد:

﴿ وَٱلْكِتَٰبِ ٱلْمُبِينِ ﴿٢﴾ إِنَّا جَعَلْنَٰهُ قُرْءَٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُونَ ﴿٣﴾ وَإِنَّهُۥ فِىٓ أُمِّ ٱلْكِتَٰبِ لَدَيْنَا لَعَلِىٌّ حَكِيمٌ ﴿٤﴾ ﴾ الزخرف: ٢ - ٤

‘‘స్పష్టమైన ఈ గ్రంథం(ఖుర్ఆన్) సాక్షిగా! - నిశ్చయంగా, మీరు అర్థం చేసుకోగలగటానికి, మేము దీనిని అరబ్బీ భాషలో ఖుర్ఆన్‌గా అవతరింపజేశాము. - మరియు నిశ్చయంగా, ఇది మా వద్దనున్న మాతృ గ్రంథంలోనిదే! అది మహోన్నతమైనది, వివేకంతో నిండి ఉన్నది.’’ (అజ్ జుఖ్రుఫ్:2-4)

﴿ وَمَن يُشَاقِقِ ٱلرَّسُولَ مِنۢ بَعْدِ مَا تَبَيَّنَ لَهُ ٱلْهُدَىٰ وَيَتَّبِعْ غَيْرَ سَبِيلِ ٱلْمُؤْمِنِينَ نُوَلِّهِۦ مَا تَوَلَّىٰ وَنُصْلِهِۦ جَهَنَّمَ ۖ وَسَآءَتْ مَصِيرًا ﴿١١٥﴾ ﴾ النساء: ١١٥.

‘‘మరియు తనకు సన్మార్గం స్పష్టంగా తెలిసిన పిదప కూడా, ఎవడు ప్రవక్తకు వ్యతిరేకంగా పోయి విశ్వాసుల మార్గం గాక వేరే మార్గాన్ని అనుసరిస్తాడో! అతడు అవలంభించిన త్రోవ వైపునకే, అతనిని మరల్చుతాము మరియు వానిని నరకంలో కాల్చుతాము మరియు అది ఎంత చెడ్డ గమ్యస్థానం.’’ (సూరతున్ నిసా:115)

https://teluguislam.net



بسم الله الرحمن الرحيم

# ముందు మాట

ప్రతి జాతిలోనూ ప్రజలు వర్గాలుగా విభజించబడడం అనేది అనాదిగా వస్తున్న వాస్తవం. కనుక ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్పినట్లుగా **యూదులు** డెబ్బైఒక్క వర్గాలు(శాఖలు)గా, మరియు **క్రైస్తవులు** డెబ్బైరెండు వర్గాలుగా చీలిపోయారు. మరియు **నా సముదాయపు ప్రజలు** డెబ్బైమూడు వర్గాలు (శాఖలు)గా చీలిపోతారని అన్నారు. అలాగే చీలిపోయారు కూడా. ఇక్కడ మనం ముఖ్యంగా తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే? ఆ డెబ్బై మూడు వర్గాలలో ఒక వర్గం మాత్రమే నిజమైన ధర్మానికి అనుగుణంగా అనుసరించి స్వర్గానికి చేరుకుంటుంది. మిగిలిన వర్గాలు నరకానికి ఆహుతి చేయబడతాయి అని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అన్నారు.

ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) మరణం తరువాత అనేక పేర్లతో వర్గాలు ఉనికిలోకి వచ్చినప్పటికి; అనేక ఇస్లామీయ ధర్మ గురువులు **‘‘అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్’’** వర్గమే ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) విధానాలకు అసలైన వారసులనీ అంగీకరించారు.

కనుక చాలా వర్గాలు తమకు తాము **‘‘అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్’’** అని పేర్కొంటూ **(చిష్తీ, ఖాద్రీ, నఖ్షబందీ, సహర్‌వర్దీ, రిఫాయి, అష్అరీ, మాత్రుదీ, ముఅతజలీ, దేవ్‌బందీ, ఫన్‌ఫజరీ, బరేలీ, మరియు హయాతీ, మమాతీ)** అనేక పేర్లతో మన సమాజంలో ఉన్నారు. వారిలో కొందరు నాలుగు ఇమాముల **(హనఫీ, షాఫయీ, మాలికి, హమ్బలి)** మార్గాల్లో

https://teluguislam.net



ఏదోఒక్క మార్గాన్ని అనుసరించే వరకు **''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్''** కు వారసులు కారని అంటారు.

కొందరు **సూఫీల మార్గాలకు** అనుగుణంగా ఆరాధనలు పాటించకపోతే **''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్''**కు వారసులు కారని అంటారు. మరియు **'బరేలీ'** వర్గానికి చెందిన ఉలమాల విశ్వాసాన్ని నమ్మనివారు మార్గభ్రష్టులని వారు అంటారు.

అలాగే **'తబ్లీగ్ జమాఅత్'** మరియు **దేవ్‌బందీయుల** గురువుల అడుగు జాడల్లో ప్రజలు నడుచుకోకపోతే మార్గవిహీనులుగా వారు కూడా భావిస్తారు. మరియు వారిలో ప్రతి వర్గం ఇతర వర్గాన్ని వ్యతిరేకంగా భావించి ప్రతి ఒక్కరు **'కుఫ్ర్' ఫత్వాలు** జారి చేస్తుంటారు.

మరోవైపు **'అహ్లుస్‌సున్నత్ వల్ జమాఅత్'**కు చెందిన ఒక వర్గం **'అహ్లుల్ హదీస్'** పేరుతో ఖుర్‌ఆన్, హదీసులకు కట్టుబడి ధర్మాన్ని ఆచరిస్తుంది. ఇంకా వారు ఖుర్‌ఆన్ మరియు **ప్రామాణికమైన హదీలకు వ్యతిరేకంగా ఇమాముల, ముఫ్తీల, మహా ఉలమాల, పెద్ద సూఫీల ఫత్వాలు (తీర్పులు) ఉంటే వాటిని తిరస్కరిస్తారు. మరియు వారి తీర్పులను లెక్క చెయ్యకుండా ఖుర్‌ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులను మాత్రమే అనుసరించాలని గట్టిగా నమ్ముతారు.** కనుక **'అహ్లుల్ హదీస్'**లను దేవ్‌బందీయులు, బరేలీయులు మరియు వారి అడుగుజాడల్లో నడుచుకునే కొన్ని జమాతులు కలిసి: **''ఇమాములను తిరస్కరించేవారు, సహాబాలను కించపరిచేవారు, ఔలియాలను ఖాతరు చెయ్యనివారు''** అని నిందిస్తారు. మరియు వారిని **'అహ్లుస్‌సున్నత్ వల్ జమాఅత్'**కు వ్యతిరేకులు అని అనేక తప్పుడు నిందలు అంటగట్టి అమాయక ప్రజలలో ప్రచారం చేస్తారు. చివరికి వారిని కించపరుచుటకై **'వహాబీలు'** మరియు **'గైర్ ముఖల్లిదీన్'** అని పేర్కొంటుంటారు.

గడిచిన కొన్ని సంవత్సరాల నుండి చాలా మంది ప్రజలు **'అహ్లులుల్ హదీస్'** వర్గంలో ఉన్న సత్యాలను గ్రహించి మారుమనస్సు పొంది **ఖుర్ఆన్, హదీసులకు** అనుగుణంగా అనుసరిస్తున్నారు. కనుక **దేవ్‌బందీయుల** మరియు **బరేలీయుల** గురువులు ఆ విషయాన్ని పసిగట్టి **'అహ్లులుల్ హదీస్'** వర్గం నుండి ప్రజలను నియంత్రించుట కొరకు అనేక విధాల సాధనాలు ముమ్మరం చేసారు. ఆ కోవకు చెందిన ఒక భాగంగా **'తబ్లీగ్ జమాఅత్'**కు చెందిన అమాయక ప్రజలను రెచ్చగొట్టే కార్యాకలాపాలు జోరుగా సాగించారు. ఆ అమాయక ప్రజలను అడ్డుపెట్టుకొని **'అహ్లులుల్ హదీసుల'**ను అనేక విధాలుగా పీడిస్తున్నారు. అసత్య మాటల మూటలు కట్టి ప్రజలను **'అహ్లులుల్ హదీస్'**కు విరుద్ధంగా తయారు చేస్తున్నారు. అనేక తప్పుడు నిందలు అంటగట్టి, కరపత్రాలు తయారు చేసి పంచుతు న్నారు. అదేపనిగా **జుమా ఖుత్బాలలో 'అహ్లులుల్ హదీస్'**కు విరుద్ధంగా విషపూరితమైన పదజాలాన్ని ఉపయోగిస్తుంటారు.

దాని వలన సాధారణ ప్రజలు మరియు **'తబ్లీగ్ జమాఅత్'**కు చెందిన ప్రజలు సత్యాసత్యాలను తెలుసుకోకుండా **''అహ్లులుల్ హదీసుల''** వర్గాన్ని ఇస్లాం ధర్మానికి విరుద్ధమైనదిగా భావిస్తున్నారు. దాని వలన వారు **'అహ్లులుల్ హదీసుల'**కు చెందిన మసీదులను కూలద్రోసి, కాల్చిన సంఘటనలను అక్కడక్కడ మనం చూస్తునే ఉన్నాము. **అంతటి పాపానికి ప్రజలు సిద్ధమయ్యారంటే ఆ అమాయక ప్రజలను దేవ్‌బందీయులు మరియు బరేలీయులు ఏ విధంగా రెచ్చగొట్టారన్న విషయం అర్థమవుతుంది. మరియు ఆ గురువుల మూర్ఖత్వం, స్వార్థం ఎంతటి భయంకరమైనదో తెలుస్తున్నది.**

ఈ పుస్తకంలో మేము మా ప్రాంతానికి సంబంధించిన **దేవ్‌బందీ గురువుల** మూర్ఖత్వాన్ని మరియు మా ప్రాంతాలకు చెందిన **తబ్లీగ్ జమాఅత్** అమాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకొని వాస్తవాలను స్పష్టం చేయుట కొరకు ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలను **''అహ్లుల్ హదీసుల''**కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వారిలో మన చిత్తూర్ జిల్లాకు చెందిన కొంతమంది దేవ్‌బందీ ఉలమాలు, గురువులు కూడా ఉన్నారు. **కాని వారి పేర్లను ఇక్కడ ప్రస్తావించడం వారిని అగౌరవ పరిచినట్లవుతుంది. మరియు నా చిన్నప్పటి మిత్రులలో కొంత మంది 'తబ్లీగ్ జమాఅత్'కు చెందినవారు కూడా మూర్ఖంగా రెచ్చగొట్టేవారిలో ముందున్నారు.** అల్లాహ్ వారందరిని క్షమించి, సన్మార్గం ప్రసాదించుగాక, ఆమీన్.

**దేవ్‌బందీ** గురువుల విశ్వాసం కంటే **'తబ్లీగ్ జమాఅత్'**కు చెందిన ప్రజల విశ్వాసమే నేను మేలనుకుంటాను. ఎందుకంటే? **దేవ్‌బందీ** గురువులు కలిగిఉన్న షిర్క్ మరియు బిద్అత్ విశ్వాసాల గురించి సామాన్య **తబ్లీగ్ జమాఅత్** ప్రజలకు అంతగా తెలియదు. ఎందుకంటే? వారికి ఇస్లామీయ ఆరాధనలకు సంబంధించిన **కలిమా, నమాజ్, రోజా, హజ్జ్ మరియు దుఆలు, ఖుర్ఆన్** పారాయణం వంటి పుణ్యాకార్యాల జ్ఞానం మాత్రమే ఉంటుంది. వాటినే వారు తమ ప్రసంగాలలో వివరిస్తారు. చివరికి **'ఫజాయిలే ఆమాల్'** పుస్తకంలో ఉన్న తప్పుడు కథనాలు కూడా ఆ అమాయకులకు తెలియవు. **అందుకనే ఆ పుస్తకంలో ఉన్న తప్పుడు కథనాలను వారి ముందు ఎత్తి చూపినప్పుడు 'తబ్లీగ్ జమాఅత్'కు చెందిన చాలా మంది మిత్రులు ఆశ్చర్యంగా చూస్తు ఉండిపోతారు.**

దేవ్‌బందీయుల, బరేలీయుల మరియు సూఫీల విశ్వాసాలకు చెందిన షిర్క్ మరియు బిదఅత్ లేక కట్టుకథలను ఎత్తి చూపుట కొరకు మనం

https://teluguislam.net



ఈ పుస్తకాన్ని రచించడం లేదు. కాని విభేదాలకు చెందిన వాస్తవాలను వివరించుట కొరకు ఉపమానంగా కొన్ని విషయాలను మాత్రమే నమోదు చేసాము. ఎందుకంటే? **'తబ్లీగ్ జమాఅత్'**కు చెందిన అమాయక ప్రజల వద్ద ఆరాధనలకు సంబంధించన మిడిమిడి జ్ఞానం మాత్రమే ఉంటుంది. కాని విభేదాలకు చెందిన జ్ఞానం వారికి ఉండదు.

మేము ఈ పుస్తకాన్ని వర్గాలను లేక గురువులను తప్పుపట్టుట కొరకు రచించడం లేదు. కాని వర్గాలకు చెందిన అసలైన ఆంతర్యం ప్రజలు గ్రహించాలి. అసలైన **'అహ్లుస్ సున్నత్ వల్ జమఅత్'**ను తెలుసుకోవాలి. సత్య ధర్మం మరియు వర్గాల మధ్య ఉన్న తేడాలను ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులో సామాన్య ప్రజలు తెలుసుకుంటే మన మధ్య వ్యాపించి ఉన్న అపోహాలు దూరమవుతాయి. మరియు ప్రజలు స్వార్థపరుల గురువులను పసిగట్టి వారి వలలో చిక్కుకోకుండా బయటపడతారని మా అభిప్రాయం.

ఈ పుస్తకంలో **'అహ్లుస్ సున్నత్ వల్ జమఅత్'** గా చెప్పుకునేవారి ముఖ్యమైన కొన్ని వర్గాల మధ్యలో ఉన్న కొన్ని విభేదాల పట్ల మాత్రమే చర్చించటం జరిగింది. ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల వెలుగులో **'అహ్లుల్ హదీస్' వర్గం కట్టుబడి ఉన్న వాస్తవాన్ని కూడా తెలియజేయడం జరిగింది. ఆ ఆధారాల వెలుగులో ఏ వర్గం రుజు మార్గంపై ఉన్నదో, ఏ వర్గం రుజుమార్గం తప్పినదో ప్రజలే తీర్మానించాలి.**
అల్లాహ్ మనందరినీ సన్మార్గాన్ని ప్రసాదించుగాక , ఆమీన్.

**జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ**

**తిరుపతి**

02/04/2011

https://teluguislam.net



## విషయ సూచిక


| విషయం | పేజి |
| --- | --- |
| **ఇస్లాం ధర్మం పరిపూర్ణమైనది** | **13** |
| ఖుర్ఆన్ మరియు హదీసులు ఇస్లాం ధర్మానికి మూల ఆధారాలు. | 18 |
| ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులే రుజుమార్గం. | 22 |
| **1-అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్** | **28** |
| ప్రవక్తల మరియు సహాబాల విశిష్టత | 32 |
| అషరే ముబష్షరా | 33 |
| అహ్లెబైత్ | 34 |
| ముహాజిర్లు మరియు అన్సారులు | 34 |
| వృక్షం క్రింద ప్రమాణం చేసినవారు | 35 |
| బదర్ షహీదులు | 35 |
| విశ్వాసనీయులైన మహిళలు | 36 |
| ప్రవక్త ప్రియ సహచరుల పట్ల 'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్' కలిగి ఉన్న విశ్వాసం | 36 |
| సహాబాల తరువాత రెండు తరాలవారు పుణ్యాత్ములు | 37 |
| **2- ఔలియా అల్లాహ్ ఎవరు?** | **39** |
| ఔలియా అల్లాహ్ గుణాలు | 39 |
| ఔలియాల కరామతులు | 40 |
| ప్రవక్తలకు మరియు పుణ్యాత్ములకు మరణం లేదా? | 42 |
| పుణ్యాత్ములు మరియు షహీదులు | 44 |
| పుణ్యాత్ముల మరణానంతరం వారి ఉన్నత స్థానాల కొరకు దుఆ చేయడం ధర్మం | 48 |
| **3-షైతాన్ ఔలియాలు** | **49** |
| **4- నాలుగు ఇమాములు** | **56** |

https://teluguislam.net




| | |
|---|---|
| హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా(రహ్మతుల్లాహి అలైహి) తీర్పు | 56 |
| హజ్రత్ ఇమామ్ షాఫయీ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు | 58 |
| హజ్రత్ ఇమామ్ మాలిక్ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు | 58 |
| హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హమ్బల్ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు | 59 |
| **5–తఖ్లీద్ (అనుసరణ)వాస్తవికత** | **62** |
| **6–వహాబీల వాస్తవికత** | **64** |
| 'వహాబీ' అనే పేరు ఎలా వచ్చింది? | 64 |
| ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) హజ్జ్ యాత్ర మరియు ధర్మజ్ఞాన అధ్యాయనం | 65 |
| ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారి కాలంలో ముస్లిముల ధర్మ స్థితి | 66 |
| దావత్ వ తబ్లీగ్ (ధర్మ బోధన) మరియు కష్టాలు | 66 |
| 'దర్యియహ్' రాజు గారి ఆహ్వానం మరియు జిహాద్ | 71 |
| 'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్' (రహ్మతుల్లాహి అలైహి) మరణం | 73 |
| 'సవూదియా అరేబియా' పరిపాలన | 73 |
| **7– 'వహాబీ' అనే బిరుదు ఎందుకు వచ్చింది?** | **75** |
| **8– ఇస్లాంలో నూతన వర్గాలు** | **79** |
| దేవ్‌బందీయులు మరియు బరేలీయులు: | 79 |
| దేవ్‌బందీయులు, బరేలీయులు ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి) వర్గీయులా? | 84 |
| **9– సూఫీలు మార్గభ్రష్టులు** | **88** |
| **10–తబ్లీగ్ జమాఅత్** | **96** |
| తబ్లీగ్ జమాఅత్ మరియు దేవ్‌బందీయులు'అహ్లుల్ హదీసు'ల వ్యతిరేకతకు కారణాలు | 100 |
| **అతిశయిల్లటం (హద్దు మీరటం)** | 108 |

https://teluguislam.net



# ఇస్లాం ధర్మం పరిపూర్ణమైనది

అల్లాహ్‌కు మాత్రమే సర్వ స్తోత్రములు చెందును. ఆయనే సర్వలోకాలకు ప్రభువు, ప్రతిఫల దినానికి అధిపతి, ఆయన ఎంతో పరిశుద్ధుడు పవిత్రుడు. అల్లాహ్ శాంతి మరియు కృపా కటాక్షాలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై, ఆయన కుటుంబీకులపై మరియు అనుచరులపై, పుణ్యాత్ములైన సత్య మూర్తులపై కురియుగాక!.

అల్లాహ్ మాత్రమే ఆరాధ్యుడు, ఆయన ఒక్కడే, ఆయనకు సాటి ఎవ్వరు లేరు. మరియు ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ దాసుడు మరియు ఆయన చిట్టచివరి ప్రవక్త. అల్లాహ్ ఆయనకు సన్మార్గాన్ని ప్రసాదించి, సత్యధర్మాన్ని అనుగ్రహించాడు. కాబట్టి ఆయన అల్లాహ్ సందేశాలను ప్రజలకు అందజేసారు, తన కర్త వ్యాన్ని పూర్తి చేసారు, తన సర్వ శక్తులను ధారపోసి, సర్వప్రయత్నాలు చేసి, సర్వమానవాళికి ధర్మాన్ని గురించి ఉపదేశించారు.

ఇలా ఇస్లాం ధర్మాన్ని సంపూర్ణంగా అందజేసిన తరువాత ఆయనకు మరణం ప్రాప్తమయ్యింది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ ٱلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِى وَرَضِيتُ لَكُمُ ٱلْإِسْلَٰمَ دِينًا ﴾ المائدة: ٣

**‘‘ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీపై నా అను గ్రహాన్ని పూర్తి చేసాను. మీ కొరకు ఇస్లాంను మీ ధర్మంగా అంగీకరించాను’’**

(అల్‌మాయిదా:3).

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తమ జాతి ప్రజలకు ధర్మపరంగా చేయవలసిన ప్రతి విషయం గురించి తెలియజేసారు. కనుక ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنَّهُ لَيْسَ شَيْءٌ يُقَرِّبُكُمْ مِنَ النَّارِ وَيُبَاعِدُكُمْ عَنِ الْجَنَّةِ إِلاَّ وَقَدْ نَهَيْتُكُمْ عَنْهُ، وَإِنَّهُ لَيْسَ مِنْ شَيْءٍ يُدْنِيْكُمْ مِنَ الْجَنَّةِ وَيُبَاعِدُكُمْ مِنَ النَّارِ إِلاَّ وَقَدْ أَمَرْتُكُمْ بِهِ،....(السلسلة الصحيحة:2866)**

''నిశ్చయంగా స్వర్గానికి దగ్గర చేర్చే, నరకానికి దూరం చేసే ఏ ఒక్క విషయాన్ని వదలకుండా, వాటన్నిటి గురించి నేను మీకు తెలియజేసాను. మరియు నరకానికి దగ్గర చేర్చే, స్వర్గానికి దూరం చేసే ఏ ఒక్క విషయాన్ని వదలకుండా, వాటన్నిటి గురించి నేను మీకు హెచ్చరించాను''....

(సిల్సిలతుస్ సహీహా లిల్ అల్బానీ: 2866)

మరొక హదీసులో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియజేశారు:

**عَن العِرْبَاضُ ابْنِ سَارِيَةَ يَقُوْلُ قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: لَقَدْ تَرَكْتُكُمْ عَلَى مِثْلِ الْبَيْضَاءِ لَيْلُهَا كَنَهَارِهَا لاَ يَزِيْغُ بَعْدِيْ عَنْهَا إِلاَّ هَالِكٌ. (ظلال الجنة20/1)**

**''నేను మీకు ఒక తేటతెల్లనైన (స్పష్టమైన) మార్గంపై వదలిపోతున్నాను, దాని రాత్రి (చీకటి) కూడా ఉదయంలా ప్రకాశిస్తూ ఉంటుంది. నా తరువాత నా మార్గాన్ని తప్పిపోయే వ్యక్తి నాశనమవుతాడు.''**

(జిలాలుల్ జన్నాహ్:1/20,ఇబ్ను మాజా:5, సహీహుల్ జామే:9)

హజ్రత్ సల్మాన్ ఫార్సి(రదియల్లాహు అన్హు) గారిని ఒక ముష్రిక్ (బహుదైవారాధకుడు) కాలకృత్యాలు తీర్చుకునే పద్ధతి సహితం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు మీకు నేర్పారా? అని ఎద్దేవ చేశాడు. దానికి హజ్రత్ సల్మాన్ (రదియల్లాహు అన్హు) గారు **'అవును'**

https://teluguislam.net



**''మేము మల మూత్ర విసర్జన సమయాల్లో ఖిబ్లా వైపునకు అభి ముఖమై ఉండటాన్ని లేదా కుడిచేత్తో కడుక్కోవటాన్ని లేదా మూడుకన్నా తక్కువ పెడ్డలతో ఇస్తింజా(పరిశుభ్రత) చేయటాన్ని లేదా (ఎండిన)పేడతో, లద్దెతో, ఎముకతో ఇస్తింజా చేయటాన్ని ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **వారించారు.''** అని సగర్వంగా సమాధానమిచ్చారు. (ముస్లిం:385)

ఇంకా హజ్రత్ అబూ జర్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేశారు:

**''ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **గారు ఆకాశంలో ఎగిరే పక్షులు రెక్కలను చాపుతూ అవి తమ రెక్కల్ని ముడుచుకుంటూ ఎలా ఎగురుతున్నాయో! వాటి జ్ఞానాన్ని సహితం మాకు తెలియజేసారు.**

(అహ్మద్:5/153,162, జామివుల్ వులూమ్ వల్హికమ్)

ఖుర్ఆన్ గ్రంథం ద్వారా అల్లాహ్ ప్రతి విషయాన్ని స్పష్టంగా తెలియజేశాడు. ధర్మానికి చెందిన ప్రతి విషయం గురించి అంటే; ఏకదైవ విశ్వాసము గురించి, ఏకదైవారాధన గురించి మరియు అన్ని విధములైన ఆరాధనల గురించి తెలియజేశాడు. చివరికి సభ సమావేశాలలో కూర్చోవలసిన విధానాలను మరియు ఇతరుల వద్దకు పోయి అనుమతి కోరే విధానాలను సహితం నేర్పాడు. ఖుర్ఆన్లో ఇలా ఉంది:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قِيلَ لَكُمۡ تَفَسَّحُواْ فِي ٱلۡمَجَٰلِسِ فَٱفۡسَحُواْ يَفۡسَحِ ٱللَّهُ لَكُمۡۖ ﴾ المجادلة: ١١

**''ఓ విశ్వాసులారా! సమావేశాలలో (వచ్చేవారికి) చోటు కల్పించమని మీతో అన్నప్పుడు, మీరు జరిగి చోటు కల్పిస్తే, అల్లాహ్ మీకు విశాలమైన చోటును ప్రసాదిస్తాడు.''** (సూరతుల్ ముజాదిలహ్:11).

https://teluguislam.net



మరియు ఇండ్లలోనికి పోయే విధానం గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَدۡخُلُواْ بُيُوتًا غَيۡرَ بُيُوتِكُمۡ حَتَّىٰ تَسۡتَأۡنِسُواْ وَتُسَلِّمُواْ عَلَىٰٓ أَهۡلِهَاۚ ذَٰلِكُمۡ خَيۡرٌ لَّكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُونَ ﴿٢٧﴾ فَإِن لَّمۡ تَجِدُواْ فِيهَآ أَحَدًا فَلَا تَدۡخُلُوهَا حَتَّىٰ يُؤۡذَنَ لَكُمۡۖ وَإِن قِيلَ لَكُمُ ٱرۡجِعُواْ فَٱرۡجِعُواْۖ هُوَ أَزۡكَىٰ لَكُمۡۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ عَلِيمٌ ﴿٢٨﴾ ﴾ النور: ٢٧ - ٢٨

**''ఓ విశ్వాసులారా! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతి లేకుండా మరియు ఆ ఇంటివారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి. ఈ పద్ధతి మీకు అతి ఉత్తమమ్మైనది. మీరు ఈ హితోపదేశం జ్ఞాపకం ఉంచుకుంటారని ఆశింపబడుతోంది. మరియు ఒకవేళ మీకు దానిలో (ఆ ఇంటిలో ఎవ్వరూ కనబడకపోయినా), మీకు అనుమతి ఇవ్వబడేవరకు అందులోకి ప్రవేశించకండి. మరియు (అనుమతి ఇవ్వక), మీతో తిరిగి పొమ్మని (ఆ ఇంటివారు) అంటే! తిరిగి వెళ్ళిపోండి, ఇదే మీ కొరకు శ్రేష్ఠమైన పద్ధతి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు''**

(24,సూరతున్ నూర్:27-28)

ఇలా దుస్తులు ధరించే, నడిచే, తినే, త్రాగే పద్ధతులను సహితం మనకు అల్లాహ్ నేర్పినాడు. అలాగే ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి విధేయతను పాటించువారు అల్లాహ్ విధేయతను పాటించినట్లుగా పేర్కోన్నాడు. ఇలా అన్నాడు:

﴿ مَّن يُطِعِ ٱلرَّسُولَ فَقَدۡ أَطَاعَ ٱللَّهَۖ وَمَن تَوَلَّىٰ فَمَآ أَرۡسَلۡنَٰكَ عَلَيۡهِمۡ حَفِيظًا ﴾ النساء: ٨٠

**''ఎవరు ప్రవక్తకు విధేయత చూపుతారో, వాస్తవంగా వారు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే''** (సూరతున్ నిసా:80)

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అంతిమ హజ్ యాత్రలో చివరి ప్రసంగంలో ఇలా సెలవిచ్చారు:

**‘‘ఓ ప్రజలారా! నా తరువాత వేరే ప్రవక్త (రసూల్) లేక వేరే సందేశహరుడు (నబీ) రాడు. మరియు ఏ క్రొత్త ధర్మము రాదు. కనుక జ్ఞానవంతులై మెలగండి.**

**ఓ ప్రజలారా! ఇంకా నేను మీకు తెలియజేస్తున్న ఈ మాటలను మంచిగా అర్థం చేసుకోవలెను: ‘‘నేను నా వెనుక రెండు విషయాలను వదలి వెళ్ళుతున్నాను, ఒకటి దివ్యఖుర్ఆన్, రెండవది నా నిదర్శనం (సున్నత్). మరియు మీరు ఈ రెండిటినీ గనుక అనుసరిస్తే, ఎట్టి పరిస్థితులలోను మార్గభ్రష్టులు కాలేరు.’’** (హాకిమ్)

https://teluguislam.net



# ఖుర్ఆన్ మరియు హదీసులు ఇస్లాం ధర్మానికి మూల ఆధారాలు

ఇస్లాం ధర్మాన్ని అర్థం చేసుకోవడానికి, ఇస్లామీయ ఆదేశాలను అనుసరించడానికి ప్రజలు రెండు మౌలిక అంశాలపై ఆధారపడవలసి ఉంటుంది.

**ఒకటి: ఖుర్ఆన్, రెండవది: ప్రామాణికమైన హదీసులు.**

**ఖుర్ఆన్ గ్రంథం:** దైవవాణి, లేక దైవ సందేశం. అల్లాహ్ తరపు నుండి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి ప్రాసాదింపబడిన గ్రంథం. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَٱلۡكِتَٰبِ ٱلۡمُبِينِ ۝٢ إِنَّا جَعَلۡنَٰهُ قُرۡءَٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمۡ تَعۡقِلُونَ ۝٣ وَإِنَّهُۥ فِيٓ أُمِّ ٱلۡكِتَٰبِ لَدَيۡنَا لَعَلِيٌّ حَكِيمٌ ۝٤ ﴾ الزخرف: ٢ - ٤**

**''స్పష్టమైన ఈ గ్రంథం(ఖుర్ఆన్) సాక్షిగా! – నిశ్చయంగా, మీరు అర్థం చేసుకోగలగటానికి, మేము దీనిని అరబ్బీ భాషలో ఖుర్ఆన్‌గా అవతరింపజేశాము. – మరియు నిశ్చయంగా, ఇది మావద్దనున్న మాతృ గ్రంథంలోనిదే! అది మహోన్నతమైనది, వివేకంతో నిండి ఉన్నది.''**

(అజ్ జుఖ్‌రుఫ్:2-4)

**హదీసు అంటే:** ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి ప్రవచనాలు, ఆదర్శాలు, ఆయన సూచనలు, ఆయన సహచరుల ఆచరణ, ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) దృష్టికి వచ్చిన మీదట ఆయన(సల్లల్లాహు అలైహి వ సల్లం) మౌనం వహించిన దృష్టాంతాలన్ని **''హదీస్''** అనబడతాయి. దీనినే' సున్నత్'(ప్రవర్తన) గా కూడా పేర్కొంటారు.

https://teluguislam.net



**హదీసుల(సున్నతుల)ను మనం అల్లాహ్ ఆజ్ఞగానే భావించాలి.**

ఎందుకంటే? ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) దైవాదేశానుసారమే మసలుకున్నారు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ وَمَا يَنطِقُ عَنِ الْهَوَىٰ ۝٣ إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ ۝٤ ﴾ النجم: ٣ - ٤

**''అతడు తన మనోవాంఛలను అనుసరించి ఏది చెప్పటం లేదు. ఇది అతనిపై అవతరింపజేయబడే ఒక వహీ (దివ్యావిష్కృతి)''**

(సూరతున్ నజ్మ్:3-4).

హదీసులను ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) కాలం నుండే లిఖించడం జరిగింది. మరియు ఎవరికి వారు కంఠస్తం చేసుకుంటు వచ్చారు. ఇలా రెండు మూడు తరాల వరకు జరిగింది. ఆ తరువాత కాలంలో ప్రజలు అనేక విభేదాలకు గురికాబడి వర్గాలుగా ఏర్పడ్డారు. అలాగే ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి నిజమైన సూచనలతో సహా కల్పిత విషయాలు కూడా ధర్మంలో జొప్పించబడ్డాయి. దానిని గమనించిన ఇమాములు మరియు హదీసువేత్తలు హదీసు విద్యపై అపూర్వమైన, అద్వితీయమైన కృషి చేసారు. ఆ తరువాత కల్పిత విషయాలను మరియు నిరాధారమైన హదీసులను తొలిగించి నిజమైన హదీసు గ్రంథాలుగా రచించారు. ఆ గ్రంథాలలో **'సహీహ్ బుఖారీ షరీఫ్,** మరియు **'సహీహ్ ముస్లిం షరీఫ్'** అని ధృడంగా నమ్మవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే దివ్యఖుర్ఆన్ తరువాత అతి ప్రామాణికమైన గ్రంథాలు అవి. ఆ తరువాత **'సునన్ అబూదావూద్, సునన్ తిర్మీజీ, సునన్ ఇబ్నుమాజా, సునన్ నసాయిూ, ముఅత్త ఇమామ్ మాలిక్, ముసన్నిఫ్ అబ్దుర్ రజ్జాఖ్, ముస్నదుల్ హుమైది, ముస్నద్ అహ్మద్, ముసన్నఫ్ అబీ షైబా,**

https://teluguislam.net



**సునన్ దారిమి. సహీహ్ ఇబ్ను ఖుజైమా,** ఇలా అనేక హదీసు గ్రంథాలను హదీసు వేత్తలు కూర్పు చేసారు.

హదీసుల ప్రామాణికతను గుర్తించడానికి ఆ మహానీయ హదీసువేత్తలు చరిత్రలో లేని విద్యను సృష్టించారు. అవి ఇల్మె రిజాల్, తబఖాత్, జరహ్, తాదీల్ వంటి గ్రంథాలు. తద్వారా హదీసు ప్రామాణికతను, హదీసు ఉల్లేఖకుని చరిత్రను **(అతను ఎలాంటివాడు, మనసా, వాచా, కర్మణ (త్రీకరణ శుద్ధి) ప్రకారం విశ్వాసనీయుడా కాదా! గుణవంతుడా, గుణహీనుడా అన్న విషయాలు)** తెలుసుకోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. మరియు హదీసులను ప్రామాణికమైన వ్యక్తుల ద్వారనే సేకరించుటకు సులభతరమైనది. ఈ విధంగా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) వారి ప్రవచనాలలో తప్పుడు వ్యక్తులు, జ్ఞానవిహీనులు తమ ఇష్టానుసారంగా హెచ్చు తగ్గులు చేయకుండా, కల్పితాలకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేసారు.

ఇలా జాగ్రత్తలు తీసుకున్న తరువాత కూడా కొన్ని నిరాధారమైన మరియు కల్పిత హదీసులు సమాజంలో ప్రచురించబడుతున్నాయి. వాటిని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆదేశాలుగానే ప్రజలు నమ్ముతున్నారు. నిరాధారమైన హదీసులను ఆధారంగా చేసుకొని అనేక మంది ప్రజలు నూతన పోకడలను అనుసరిస్తున్నారు. ఎందుకంటే? సామాన్య ప్రజలు హదీసు ప్రామాణికతను తెలుసుకోవాలంటే కొంత కష్టంగానే మారింది. ఈ కష్టాన్ని గమనించిన కొంతమంది హదీసువేత్తలు ప్రజలకు ప్రామాణికమైన, నిరాధారమైన హదీసులను ఇంకా సులభంగా తెలుసుకొనుటకై వారు ప్రతి హదీసు గ్రంథాన్ని క్షుణంగా పరిశీలించి, వాటికి అంకెల ప్రకారం కూర్పుచేసి

ప్రామా ణికమైన హదీసులను వేరు చేసారు. అలాగే నిరాధారమైన హదీసులను కూడా వేరు చేసారు. దాని కారణంగా సామాన్య ప్రజలు వాటిని అధ్యాయనం చేసిన వెంటనే ఫలాన హదీసు ఫలాన గ్రంథంలో ఈ నెంబరు హదీసు నిజమైనది లేక ఈ నెంబరు హదీసు నిరాధారమైనదని సులభంగా నిర్ధారణ చేయవచ్చు.

ఇంతటి మహత్తరమైన కృషి చేసిన హదీసువేత్తలలో అనేక మంది ఉన్నారు. వారిలో **'ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీ, షుఐబ్ అల్ అర్నవూత్, అబూఇస్హాఖ్ హువైని, సలీం అల్ హిలాలి, ముఖ్బిల్ బిన్ హాది అల్ వాదియి, అహ్మద్ షాకిర్** ప్రముఖుల పేర్లు చెప్పుకోవచ్చును.

నేటి హదీసువేత్తలలో ప్రామణికమైన హదీసులను మరియు నిరాధారమైన హదీసులను వేరు చేయడంలో మహాప్రసిద్ధి పొందిన, అపూర్వమైన, అమూల్యమైన కృషి చేసిన, మహనీయుడు **అల్లామా 'ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీ (రహ్మతుల్లాహి అలైహి) గారు.**

**ప్రపంచ వ్యాప్తంగా హదీసు జ్ఞానం కలవారిలో ఆయన ప్రముఖులు. మరియు ప్రపంచ ధర్మజ్ఞానులందరూ ఆయన చేసిన కృషిని ఏకగ్రీవంగా అభినందించారు. అంతేకాకుండా వారందరు ప్రామాణికమైన మరియు నిరాధారమైన హదీసుల కొరకు ఆయన గ్రంథాలనే ఆధారంగా తీసుకుంటున్నారు.**

https://teluguislam.net



# ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులే రుజు మార్గం

ఇస్లామీయ ధర్మ అనుసరణ విషయంలో అల్లాహ్ ఆదేశాలను మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) నిజమైన హదీసులను, సున్నతుల ను మాత్రమే అనుసరించవలెను. వాటిని తప్ప ఇతరుల ఆజ్ఞలను లేక వారి విధేయతను ధర్మంగా పాటిస్తే, వారి ధర్మం అల్లాహ్ వద్ద ఆమోదించబడదు.

ఎందుకంటే? ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇస్లాం ధర్మానికి చెందిన ఏ ఒక్క విషయాన్ని వదలిపెట్టకుండా పరిపూర్ణ ధర్మ జ్ఞానాన్ని ప్రజలకు అందించారు. ఆ విషయాన్నే అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేశాడు:

**‘‘ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను మీ కొరకు ఇస్లాంను మీ ధర్మంగా అంగీకరించాను.’’** (అల్ మాయిదా:3).

ఇస్లాం ధర్మం పరిపూర్ణమైనది. దీనిలో ఎటువంటి హెచ్చుతగ్గులు చేయ కూడదు. మరియు ఇస్లామేతర ధర్మాలను అనుసరించకూడదు. అల్లాహ్ ఆజ్ఞల మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) జీవన విధానాన్ని మాత్రమే అనుసరించవలెను. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

﴿ وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ ٨٥ ﴾
آل عمران: ٨٥

https://teluguislam.net



**‘‘మరియు ఎవడైనా అల్లాహ్‌కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంభించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపోయేవారిలో చేరుతాడు.’’** (ఆల ఇమ్రాన్:85).

హజ్రత్ జాబిర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియ జేసారు:

**وَالَّذِی نَفْسُ مُحَمَّدٍ بِیَدِهِ لَوْ بَدَا لَکُمْ مُوسَی فَاتَّبَعْتُمُوهُ وَتَرَکْتُمُونِی لَضَلَلْتُمْ عَنْ سَوَاءِ السَّبِیلِ، وَلَوْ کَانَ حَیًّا وَأَدْرَكَ نُبُوَّتِی لاتَّبَعَنِی** (سنن دارمي:484/1)

**‘‘ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ శక్తివంతుని సాక్షి! మూసా** (అలైహిస్సలామ్) **మీ ముందు ప్రత్యక్షమయి నట్లయితే, మీరు నన్ను వదలి ఆయన్ని అనుసరిస్తే, మీరు నిస్సందేహంగా రుజుమార్గం నుండి తప్పి పోతారు. ఒక వేళ మూసా** (అలైహిస్సలామ్) **బ్రతికి ఉండి నా దైవదౌత్య కాలం ఆయనకు ప్రాప్తమయిఉన్నట్లయితే ఆయన నన్ను అనుసరించేవారు.’’** (దారిమి:1/484)

**(మరోక హదీసులో)** ‘‘ఆయన కూడా నన్ను అనుసరించడం తప్ప వేరే మార్గం లేక పోయేది’’ అని ఉంది. (ముస్నద్ అహ్మద్:14623).

హజ్రత్ ఈసా(అలైహిస్సలాం)వస్తే, ఆయన కూడా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) షరీయత్ ప్రకారము పరిపాలన చేస్తారు. ఆయన కూడా ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) విధేయతను పాటిస్తారు, క్రొత్త ధర్మాన్ని స్థాపించరు. ఎందుకంటే? ఇస్లాం ధర్మం మహా ప్రవక్త ముహమ్మద్(స) వారిపై పరిపూర్ణం గావించబడింది. ఇదే ప్రళయం వరకు ఉంటుంది.

ప్రవక్త ఈసా(అలైహిస్సలాం) ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) సంఘము (ఉమ్మత్)నకు చెందిన ఒక ఖలీఫా(రాజు)గా మాత్రమే వస్తారు.

https://teluguislam.net



ఎందుకంటే? ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్త, ఆయన తరువాత ఏ ప్రవక్త రాడు.

హజ్రత్ అబూ హురైరా (రదియల్లాహు అన్హు) కథనం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: **"అప్పుడు మీ పరిస్థితి ఎలా ఉంటుంది! మీ దగ్గరకు మర్యం కుమారుడు వచ్చినప్పుడు, ఆయన మీ కొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు."** (బుఖారీ: 3193, ముస్లిం:222).

ఇబ్ను అబూ జీబ్(రహ్మతుల్లాహి అలైహి) గారు: "మీ కొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు" అంటే అర్థం తెలుసా? అని వలీద్ బిన్ ముస్లిం (రహ్మతుల్లాహి అలైహి) గారిని ప్రశ్నించారు: ఆయన నాకు తెలియజేయండి అని అన్నారు. తరువాత ఇబ్ను అబూ జీబ్ (రహ్మతుల్లాహి అలైహి) ఇలా ఆయనకు వ్యాఖ్యానించారు: **"ఖుర్ఆన్ గ్రంథం ద్వారా మరియు ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **సున్నతులకు (ఆచారములకు, ఆదేశములకు) అనుగుణంగా పరిపాలన చేయడము"** అని అన్నారు.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్, షర్హున్ నవవీ: 2/193).

అందుకనే అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلْعِقَابِ ﴾**

**"దైవ ప్రవక్త మీకు దేనిని ఇస్తారో దాన్ని తీసుకోండి, మరియు ఆయన మిమ్మల్ని దేన్నుండి నిరోధిస్తారో దాని జోలికి పోకండి. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు"**(అల్ హష్ర్: 7).

మరోచోట అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى ٱللَّهُ وَرَسُولُهُۥٓ أَمْرًا أَن يَكُونَ لَهُمُ ٱلْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ وَمَن يَعْصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدْ ضَلَّ ضَلَٰلًا مُّبِينًا ﴿٣٦﴾ ﴾ الأحزاب: ٣٦**

https://teluguislam.net



**''అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త, ఏ వ్యవహారంలోనైనా ఒక తీర్పు ఇచ్చిన తరువాత దాని గురించి విశ్వాసులుగా ఉన్న ఏ స్త్రీ పురుషునికి ఆ తీర్పులో స్వయంగా వేరే నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు. ఎవరైనా అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయతను పాటిస్తే వారు స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడిపోతారు''** (అల్ అహ్‌జాబ్:36).

ఖుర్ఆన్ మరియు నిజమైన సున్నతుల (ప్రవక్త సాంప్రదాయం) ప్రకారం మన ఆరాధన విధానం ఉంటే, అదే రుజుమార్గం. వాటిని అనుసరించిన వారు రుజుమార్గాన్ని తప్పిపోయే అవకాశమే లేదు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేశాడు:

**﴿ وَأَنَّ هَٰذَا صِرَٰطِى مُسْتَقِيمًا فَٱتَّبِعُوهُ ۖ وَلَا تَتَّبِعُوا۟ ٱلسُّبُلَ فَتَفَرَّقَ بِكُمْ عَن سَبِيلِهِۦ ۚ ذَٰلِكُمْ وَصَّىٰكُم بِهِۦ لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿١٥٣﴾ ﴾ الأنعام: ١٥٣**

**''మరియు నిశ్చయంగా, ఇదే నా రుజుమార్గం, కనుక మీరు దీనినే అనుసరించండి. ఇతరత్రా మార్గాలను అనుసరించకండి. అవి మిమ్మల్ని అల్లాహ్ మార్గం నుండి వేరు పరుస్తాయి.''** (సూరతుల్ అన్ఆమ్:153)

**'రుజుమార్గం'** అన్నది ఒక్కటే. దాన్ని దైవ మార్గం అనండి, ఖుర్ఆన్ మార్గం అనండి, దైవప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) మార్గం అనండి – ఎలా అనుకున్నా అది మాత్రం ఒకే మార్గం, సరళ మార్గం, సాఫల్య మార్గం– అదే రుజుమార్గం. అనేకం కావు. కనుక ఒకే మార్గంపై నడవాలి. అనేక మార్గాలపై నడవకూడదు. ఇదే ముస్లిం సమాజ ఐక్యతకు, ఏకత్వానికి ఆయుఃపట్టు. ఈ దారిలో నుంచి పెడదారులు తీసినందువల్ల ముస్లిం సమాజం వర్గాలుగా ముఠాలుగా చీలి, చెల్లాచెదురయి పోయింది. మరి

https://teluguislam.net



చూడబోతే **"ఇతర మార్గాలపై పోకండి, అవి మిమ్మల్ని దైవమార్గం నుండి వేరుపరుస్తాయి"** అని ముస్లిం సమాజానికి ముందే తాకీదు చేయటం జరిగింది. వేరొకచోట అల్లాహ్ ఏమని ఆదేశించాడంటే; **"మీరు ధర్మాన్ని స్థాపించండి. అందులో చీలికను తేకండి."** (సూరె షూరా:13).

అంటే విభేదానికి, చీలికకు ధర్మంలో ఎంత మాత్రం అనుమతి లేదు.

ఈ విషయాన్నే మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చాలా స్పష్టంగా నేలపై తన చేత్తో ఒక గీతగీసి **"ఇది అల్లాహ్ రుజుమార్గం"** అని పలికారు. ఆ గీత ఇరుప్రక్కలా మరి కొన్ని గీతలు గీసి **"ఇవి (వంకర టింకర) దారులు. వీటిపై షైతాన్ పొంచి ఉన్నాడు. వాడు ఈ దారులపైకి మనుషుల్ని పిలుస్తూ ఉన్నాడు"** అని అప్రమత్తం చేశారు. తరువాత ఆయన(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇదే నా రుజుమార్గం..... అనే ఖుర్ఆన్ వచనాన్ని పారాయణం చేసారు. (ముస్నదె అహ్మద్-సంపుటి:1; పేజి435, 465) (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: పేజి;648).

ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసు వెలుగులో వచ్చిన ఆజ్ఞలన్నీ, విధానాలన్నీ సంపూర్ణమైన ఇస్లాం ధర్మానికి చెందినవి. **మిగతా విషయాలన్నీ ఇస్లాం ధర్మానికి సంబంధించినవి కావు. వాటినే ఇస్లామీయ పరిభాషలో 'బిద్అత్' అంటారు.** వాటి గురించి ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా హెచ్చరించారు:

**إِنَّ أَصْدَقَ الْحَدِيثِ كِتَابُ اللَّهِ وَأَحْسَنَ الْهَدْيِ هَدْيُ مُحَمَّدٍ وَشَرُّ الْأُمُورِ مُحْدَثَاتُهَا وَكُلُّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ وَكُلُّ ضَلَالَةٍ فِي النَّارِ** (صحيح إبن خزيمة:433/6)

**"వాక్యాలలో అన్నిటికంటే సత్యమైన వాక్యం అల్లాహ్ గ్రంథం(ఖుర్ఆన్). మరియు మార్గాలన్నిటిలోకి అతి ఉత్తమమైన మార్గం ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **మార్గం. మరియు ఆచారాలలో అతి చెడు ఆచారం**

https://teluguislam.net



**క్రొత్త ఆచారాలు మరియు ప్రతి క్రొత్త ఆచారం బిద్అత్, ప్రతి బిద్అత్ మార్గవిహీనమైనది. మరియు ప్రతి మార్గవిహీనత నరకానికి తీసుకు వెళ్ళుతోంది........** (ఇబ్ను ఖుజైమా: 6/433).

కొంత మంది ముస్లిం ప్రజలు తమ తాత ముత్తాతల విధానాలకు అనుగుణంగా ఆచరిస్తూ, వారు పాటించే అధర్మ కార్యాలను పుణ్యాలుగా నమ్ముతున్నారు. మరియు అలాంటి కార్యాలను నెరవేర్చడం తమ కుటుంబ సాంప్రదాయ చిహ్నాలుగా భావిస్తున్నారు.

మరియు కొంత మంది ప్రజలు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని అతిగా పొగుడ్తుంటారు. మితిమీరి వారి పేరున స్వకల్పిత కార్యకలాపాలు నిర్వహించి పుణ్యంగా భావిస్తారు. పైగా ఆయన గుణాలను దేవుని గుణాలతో సమానం చేసి కవితాగానాలు రచించి తమ సమావేశాలలో పాడుతుంటారు.

ఇంకా కొంత మంది ప్రజలు తమ **గురువులను మరియు ఇమాములను, లేక పీర్ సాహెబ్, ముర్షిద్ సాహెబ్ అంటూ వారిని మూర్ఖంగా నమ్ముతారు. వారు పాటించే అధర్మ కార్యాలను కూడా ధర్మంగానే భావించి, వాటిని తూచ తప్పకుండా అనుసరిస్తారు, వారి పేరున అనేకమైన అధర్మ కార్యకలాపాలు నిర్వహించి పుణ్యాలుగా భావిస్తారు.**

అలాంటి వారిని ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా హెచ్చరించారు: **''ఎవరైనా ఈ ధర్మంలో లేని క్రొత్త విషయాన్ని ప్రవేశపెడితే అది త్రోసిపుచ్చదగినది.''** (బుఖారీ:2499, ముస్లిం:3242)

మరొక హదీసులో ఇలా తెలియజేశారు: **''ఎవరైనా మేము ఆదేశించని పని ఏదైనా చేస్తే అది త్రోసిపుచ్చదగినది''** (ముస్లిం:2343)

https://teluguislam.net



# 1- అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్

**అహ్లుస్ సున్నత్ అర్థం:** ఇస్లామీయ విశ్వాసపరమైన విషయాలలో మరియు ధర్మ శాస్త్ర సంభంధిత విషయాలలో ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా లభించిన ప్రతి ఆదేశానికి, కార్యానికి అనుగుణంగా విధేయతను పాటించువారు. ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా నిషేధించిన లేక నివారించిన విషయాలను పూర్తిగా మానుకునేవారు.

**జమాఅత్ అర్థం:** ఒక విషయంపై స్పష్టమైన ధర్మ తీర్పును విభేదాలకు గురికాకుండా ఎకగ్రీవంగా అంగీకారం తెలిపేవారిని **'జమాఅత్'** అంటారు. మరియు సత్యవంతులైన రాజ్యపరిపాలకులకు ముక్తకంఠంగా ఆమోదం తెలిపి, వారిపై తిరుగుబాటు వ్యూహాలు చేయరు. మరియు మన ప్రాచిన పుణ్యాత్ములు **(సహాబాలు, తాబయిూన్లు)** ఏకగ్రీవంగా ఆమోదించిన ధర్మ విషయాలను అనుసరించువారిని **'జమాఅత్'** అంటారు. అలా ఆ రెండు వాక్యాలను కలిపి **''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్''** అని అంటారు.

ఈ విధంగా ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి ప్రవచనాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా అనుసరించెవారిని **''అహ్లులుల్ హదీస్''** మరియు **''అహ్లులుల్ అస్ర్''** **''అహ్లులుల్ ఇత్తెబా''** అని కూడా అంటారు. మరియు వారిని **''తాయిఫతుల్ మన్సూరా''** మరియు **''ఫిర్ఖతున్ నాజియా''** **(విజయాన్ని పొందే వర్గం)** అని పేర్కొంటారు. మరియు వారిని **'సలఫుస్ సాలిహీన్'** అని కూడా అంటారు.

https://teluguislam.net



ఎందుకంటే? ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**لَا يَزَالُ مِنْ أُمَّتِي أُمَّةٌ قَائِمَةٌ بِأَمْرِ اللَّهِ لَا يَضُرُّهُمْ مَنْ خَذَلَهُمْ وَلَا مَنْ خَالَفَهُمْ حَتَّى يَأْتِيَهُمْ أَمْرُ اللَّهِ وَهُمْ عَلَى ذَلِكَ.** (رواه البخاري:**3369**)

**‘‘నా సమాజం (ఉమ్మత్)లో ఒక వర్గం ఎల్లప్పుడూ అల్లాహ్ ఆదేశాలపై స్థిరంగా ఉంటుంది. ఎవరయినా ఆ వర్గానికి సహాయ సహకారాలు అందజేయకపోయినా మరియు వారిని వ్యతిరేకించినా, ఆ వర్గానికి ఎలాంటి హాని కలిగించలేరు. వారు దానిపై (ఖుర్ఆన్ మరియు ముహమ్మద్(స)సాంప్రదాయంపై ఎల్లపుడూ స్థిరంగా) ఉంటారు, చివరికి ప్రళయం వచ్చేస్తుంది.’’ (బుఖారీ: 3369)**

హజ్రత్ ముఆవియా(రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**عَنْ مُعَاوِيَةَ بْنِ قُرَّةَ عَنْ أَبِيْهِ قَالَ: – قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِذَا فَسَدَ أَهْلُ الشَّامِ، فَلاَ خَيْرَ فِيْكُمْ، لاَ تَزَالُ طَائِفَةٌ مِّنْ أُمَّتِيْ مَنْصُوْرِيْنَ، لاَ يَضُرُّهُمْ مَنْ خَذَلَهُمْ حَتَّى تَقُوْمَ السَّاعَةُ.**(ترمذي، ابن حبان، ابن ماجه وغيرهم، السلسلة الصحيحة: **403**).

**‘‘ఎప్పుడైతే సిరియా వాసులకు చెడు మూడుతుందో అప్పుడు మీలో మంచికి తావు ఉండదు. నా సమాజం (ఉమ్మత్)లో ఒక వర్గానికి ఎల్లప్పుడూ విజయం ప్రాప్తమై ఉంటుంది. ఎవరయినా ఆ వర్గానికి సహాయ సహకారాలు అందజేయకపోయినా, ఆ వర్గానికి ఎలాంటి హాని కలగించలేరు. చివరికి ప్రళయం వచ్చేస్తుంది.’’**

(తిర్మిజి, అహ్మద్, ఇబ్నుమాజ, సిల్‌సిలతు ఆహాదీస్ అస్సహీహ్403).

**హజ్రత్ ఇమామ్ బుఖారీ** (రహ్మతుల్లాహి అలైహి)గారి గురువు **హజ్రత్ అలీ అల్ మదీని** (రహ్మతుల్లాహి అలైహి)గారు పైన ఇవ్వబడిన హదీస్ ఆధారంగా 'విజయం ప్రాప్తమయ్యే' వర్గం **''అహ్లుల్ హదీస్''** అని భావించారు.

**మరియు హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హమ్బల్** (రహ్మతుల్లాహి అలైహి)గారు ఈ హదీసును ఇలా వ్యాఖ్యానించారు: ''ఎల్లప్పుడూ విజయం ప్రాప్తమై ఉంటుందనే వర్గం **అహ్లుల్ హదీస్''** అని తెలిపారు. (ఇబ్ను అబీషైబ).

**హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా** (రహ్మతుల్లాహి అలైహి) గారి శిష్యులు **ఖాజీ అబూ యూసుఫ్** (రహ్మతుల్లాహి అలైహి) ఒక రోజు ఆయన ఇంటి బయటకు వచ్చారు, ఇంతలో వారి ఇంటి వద్ద కొంత మంది **'అహ్లుల్ హదీస్'** వచ్చారు. వారిని చూసి ఆయన ఇలా ప్రవచించారు:

**''ఈ భూమండలంపై మీకంటే ఉత్తమమైన ఏ వర్గం లేదు. ఎందుకంటే? మీరు ప్రవక్త ముహమ్మద్**(సల్లల్లాహు అలైహి వ సల్లం) **హదీసులను అధ్యాయనం చేస్తుంటారు.''** (షర్ఫు అస్హాబుల్ హదీస్:49, బరాతే అహ్లేహదీస్::12)

**హజ్రత్ ఇమామ్ అబ్దుల్ ఖాదిర్ జీలాని**(రహ్మతుల్లాహి అలైహి) ఇలా తెలియజేశారు: **''అహ్లుస్ సున్నత్ అన్నది ఒకే ఒక వర్గం, ఆ వర్గమే అహ్లుల్ హదీస్''** (గున్నియతుత్ తాలిబీన్, సిరాతే ముస్తఖీమ్–ఉర్దు: 186).

**హజ్రత్ ఇమామ్ అబ్దుల్ ఖాదిర్ జీలాని**(రహ్మతుల్లాహి అలైహి) ఇలా తెలియజేశారు: **''బిద్అతీల పెద్ద చిహ్నాలలో ఒక చిహ్నం ఏమంటే? వారు 'అహ్లుల్ హదీసుల'ను వ్యతిరేకిస్తూ వారిని ద్వేషిస్తూ ఉంటారు''** మరియు రుజుమార్గం తప్పిన వర్గాలు **'అహ్లుల్ హదీసుల'**ను వివిధ పేర్లతో పిలిచే విషయాన్ని తెలియజేస్తూ, ఆ పేర్లలో నుండి కొన్ని పేర్లను కూడా తెలియజేసారు. (గున్నియతుత్ తాలిబీన్ 1/80-85 వరకు చూడండి).

https://teluguislam.net



**హజ్రత్ మౌలానా అబ్దుల్ హయ్యీ హనఫీ లఖ్నవీ**(రహ్మతుల్లాహి అలైహి) ఇలా తెలియజేశారు: ‘‘ఎవరయినా పూర్తి న్యాయపరంగా పరిశీలించి చూస్తే, మరియు **‘ఫిఖా’** పుస్తకాలను లోతుగా అధ్యాయనం చేసి చూస్తే, ధర్మ మూల సూత్రాలలో లేక ఇతర ధర్మ విషయాలలో, ధర్మ పండితులు విభేదాలకు గురికాబడినప్పుడు **‘ముహద్దిసీన్ల’ (అహ్లుల్ హదీసుల) వర్గానికి చెందిన ధర్మపండితుల తీర్పే అతి ఉత్తమమైనదిగా ఉంటుంది.** మరియు నేను ఎప్పుడయితే విభేదాలకు చెందిన తీర్పులను పూర్తిగా ఆలోచిస్తానో, అప్పుడు కూడా నాకు‘ముహద్దిసీన్ల’ తీర్పే న్యాయపరమైనదిగా తెలుస్తుంది. అల్లాహ్ వారందరికి ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక, వారే ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి అసలైన వారసులు, ఆయన తెచ్చిన ధర్మానికి నిజమైన సేవకులు. అల్లాహ్ మనల్ని కూడా ప్రళయ దినాన వారి వర్గంలోనే సమీకరించుగాక. మరియు వారు అనుసరించే, ప్రేమించే, మార్గంపైనే మాకు మరణాన్ని ప్రసాదించుగాక’’.

(ఇమాముల్ కలామ్:250పేజి, పాకిస్తాన్ ముద్రణ, బరాతే అహ్లెహదీస్:62-63)

మన సమాజంలో అనేక మంది ప్రజలు ఒక అపోహకి గురికాబడి ఉన్నారు. అది ఏమంటే? **‘అహ్లుల్ హదీస్’** కు చెందినవారు ప్రవక్తలను, సహాబాలను మరియు ఔలియాలను అగౌరవ పరుస్తుంటారు. లేక వారిని ఖాతరు చెయ్యరు అని అనుకుంటారు. మన సమాజంలో ఎవరైతే బిద్అత్ కార్యాకలాపాలలో మునిగి ఇస్లాం ధర్మాన్ని భ్రష్టు పట్టించి తప్పుడు ప్రచారాలను ముమ్మరం చేస్తున్నారో వారు **‘అహ్లుల్ హదీస్’**లను తప్పుగా అర్థం చేసుకున్నారు. వారి తప్పుడు ప్రచారానికి జవాబుగా ఇక్కడ ప్రవక్తల మరియు సహాబాల, ఔలియాల గౌరవ అభిమానాల గురించి ఖుర్ఆన్,

హదీసుల ఆధారంగా ప్రచురించబడిన విషయాలను యధాతథంగా మన విశ్వాసం ఉన్నదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడం జరుగుతున్నది.

## ప్రవక్తల మరియు సహాబాల విశిష్టత:

మానవ జాతిలో అత్యున్నత స్థానం పొందినవారు **ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వసల్లం). తరువాత ఇతర **ప్రవక్తలందరూ** అత్యున్నత స్థానం పొంది ఉన్నారు. ఆ తరువాత ఉన్నత స్థానం పొందినవారు **ప్రవక్తల సహచరులు.** తరువాత మొత్తం **'ఔలియా అల్లాహ్'** గొప్పస్థానాలను పొంది ఉన్నారు.

ప్రవక్తలందరూ పుణ్యాత్ములు, ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) సహాబాలందరూ పుణ్యాత్ములే. అందుకనే సహాబాలందరూ అల్లాహ్ పట్ల ప్రసన్నులయ్యారు, అల్లాహ్ కూడా వారి పట్ల ప్రసన్నుడయ్యాడు.

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''ముహాజిర్లలో, అన్సార్లలో ప్రప్రథమంగా ముందంజవేసిన వారితోనూ, తరువాత చిత్తశుద్ధితో వారిని అనుసరించిన వారితోనూ అల్లాహ్ ప్రసన్నుడ య్యాడు. వారు అల్లాహ్ పట్ల ప్రసన్ను లయ్యారు. క్రింద కాలువలు ప్రవహించే (స్వర్గ) వనాలను అల్లాహ్ వారి కోసం సిద్ధంచేసి ఉంచాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. గొప్ప సాఫల్యం అంటే ఇదే.''** (9,సూరతు తౌబా:100)

అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్ద అతి గొప్పస్థానం పొందినవారిలో **నలుగురు ఖలీఫాలు** అన్న విషయం మనందరికి తెలిసిందే. వారినే **'ఖులఫావుర్రాషిదూన్'** అని అంటారు.

1-హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్(రదియల్లాహు అన్హు)

2-హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు)

https://teluguislam.net



3-హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రదియల్లాహు అన్హు)

4-హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రదియల్లాహు అన్హు).

## అషరే ముబష్షరా:

బ్రతికుండగానే స్వర్గానికి పోయే శుభవార్తను పొందిన పది మంది గొప్ప పుణ్యాత్ములను **'అషరే ముబష్షరా'** అంటారు. వారిలో నలుగురు (ఖులఫావుర్రాషిదూన్) మరియు 5-హజ్రత్ జుబైర్ బిన్ అవ్వామ్ 6-హజ్రత్ సయీద్ బిన్ జైద్ 7-హజ్రత్ అబూఉబైదా బిన్ జర్రాహ్ 8-హజ్రత్ అబ్దుర్ రహ్మాన్ బిన్ ఔఫ్ 9-హజ్రత్ సఅద్ బిన్ మాలిక్ 10-హజ్రత్ సఅద్‌బిన్ అబీ వఖాస్ **(రజియల్లాహు అన్హుం వరజూ అన్హు)**

(ఇబ్ను మాజా, అబూ దావూద్).

## అహ్లెబైత్ -ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇంటివారు:

**అహ్లెబైత్ అంటే;** ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇంటివారు. (ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) **సతీమణులు,** ఆయన సంతానం (నలుగురు కుమార్తెలు), హజ్రత్ అలీ మరియు ఆయన సంతానం హసన్ మరియు హుసైన్ **(రజియల్లాహు అన్హుం).**

ఒక రోజు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉదాయాన్నే బయలు దేరారు, అప్పుడు ఆయన వద్ద ఒక నల్లటి దుప్పటి యున్నది. అంతలో ఆయన వద్దకు **హసన్** వచ్చారు, ఆయనను దుప్పటిలోపలికి తీసుకున్నారు.

తరువాత **హుసైన్** వచ్చారు, ఆయననూ లోపలికి తీసుకున్నారు.

తరువాత **ఫాతిమా** వచ్చారు, ఆమెను లోపలికి తీసుకున్నారు.

https://teluguislam.net



తరువాత **హజ్రత్ అలీ** వచ్చారు, ఆయనను కూడా ఆ దుప్పటిలోపలికి తీసుకున్నారు. ఆ తరువాత ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) : **''ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష.''** అని ఖుర్‌ఆన్ ఆయతును పఠించారు. (ముస్లిం)

## ముహాజిర్లు మరియు అన్సారులు:

అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు:

**''అందరికంటే ముందు విశ్వాస సందేశాన్ని స్వీకరించటానికి ముందంజవేసిన ముహాజిర్లు (వలస వచ్చినవారి) పట్లా, అన్సారుల (ఆశ్రయమిచ్చినవారి) పట్లా, తరువాత నిజాయితీతో వారి వెనుక వచ్చినవారిపట్లా, అల్లాహ్ తృప్తి చెందాడు. వారు కూడా అల్లాహ్ పట్ల తృప్తి చెందారు. అల్లాహ్ వారి కొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే ఉద్యానవనాలను సిద్ధపరచి ఉంచాడు. వారు వాటిలో సదా ఉంటారు. ఇదే మహత్తరమైన సాఫల్యం.''** (9,సూరతుత్ తౌబా: 100)

**ముహాజిర్లు:** ఇస్లాం ధర్మం కోసం దైవాజ్ఞపై దైవ ప్రవక్త ఆదేశంపై మక్కా తదితర ప్రాంతాల నుంచి మదీనాకు వలసపోయినవారు. దీనికోసం తమ ఇల్లూ వాకిలినీ, ఆస్తిపాస్తులను, ఆప్తులను సయితం వదులుకున్నవారు.

**అన్సారులు:** మదీనాలో నివసించే విశ్వాసులు. వీరు అడుగడుగునా దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) కు అండగా నిలిచిచారు. దైవమార్గంలో మదీనాకు హిజ్రత్ చేసి వచ్చిన ముహాజిర్లను అన్ని విధాలా ఆదుకున్నారు. వారిని తమ అన్నదమ్ముల్లా చూసుకున్నారు. వారికోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి సిద్ధమయ్యారు.

https://teluguislam.net



## వృక్షం క్రింద ప్రమాణం చేసినవారు:

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''విశ్వాసులు వృక్షం క్రింద నీతో విధేయతా ప్రమాణం చేస్తున్నప్పుడు, అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడయ్యాడు. వారి హృదయాల స్థితి ఆయనకు తెలుసు. కనుక ఆయన వారిపై సకీనత్‌ను (శాంతిని) అవతరింపజేసాడు.''** (48,సూరతుల్ ఫత్హ్:18)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్(రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: **''వృక్షం క్రింద (బైఅతుర్ రిజ్వాన్) ప్రమాణం చేసినవారిలో నుండి ఒక్కడు కూడా నరకానికి వెళ్ళడు.''** (సహీహ్ తిర్మిజీ :3033)

**'బైఅతుర్ రిజ్వాన్'** లో వెయ్యి నాలుగు వందల మంది వరకు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి అనుచరులు ఉన్నారు.

(తఫ్సీర్ ఇబ్ను కసీర్)

## బదర్ షహీదులు:

ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు బదర్ యుద్ధంలో పాల్గొన్న వారి గురించి అల్లాహ్ యొక్క శుభవార్తను ఇలా తెలియజేసారు: **''మీకు తోచింది చెయ్యండీ, నిశ్చయంగా మీ కొరకు స్వర్గం ప్రసాదించబడింది.''** మరొక ఉల్లేఖన ప్రకారం– **''మీకు తోచింది చెయ్యండి, నిశ్చయంగా నేను (అల్లాహ్) మిమ్మల్ని క్షమించాను.''** (బుఖారీ, ముస్లిం)

**ఈ యుద్ధంలో మూడు వందల పదమూడు మంది వీరులు పాల్గొన్నారు.**

https://teluguislam.net



## విశ్వాసనీయులైన మహిళలు:

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని విశ్వసించిన మహిళలందరు, అల్లాహ్ పట్ల భయభీతి కలిగిఉన్న ప్రతి స్త్రీ, పుణ్యాత్మురాలు అని భావించాలి. కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

**﴿ وَمَنْ عَمِلَ صَٰلِحًا مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِنٌ فَأُو۟لَٰٓئِكَ يَدْخُلُونَ ٱلْجَنَّةَ يُرْزَقُونَ فِيهَا بِغَيْرِ حِسَابٍ ﴿٤٠﴾ ﴾ غافر: ٤٠**

**''పుణ్యకార్యాలు చేసిన వ్యక్తి పురుషుడైనా స్త్రీ అయినా విశ్వాసి అయితే, అటువంటి వారందరూ స్వర్గంలో ప్రవేశిస్తారు. అక్కడ వారికి అపరిమితమైన ఉపాధి ప్రసాదించబడుతుంది''** (40,సూరతున్ గాఫిర్: 40)

## ప్రవక్త ప్రియ సహచరుల పట్ల 'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్' కలిగిఉన్న విశ్వాసం:

1- ప్రవక్తలందరూ అతి ఉన్నత స్థానానికి చెందినవారు. వారి తరువాత ఉన్నత స్థానానికి చెందినవారు ప్రవక్త ముహమ్మద్(స)ప్రియ సహచరులు.

2- ఇస్లాంలో వారందరూ ముందంజ వేసినవారు, సత్కార్యాలలో హృదయ పూర్వకంగా, సంతోషంగా పాల్గొన్నవారు.

3- వారిని కనికరించాలనీ, వారిని క్షమించాలని **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉంటారు.

4- **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** ప్రవక్త ప్రియ సహచరులందరినీ ప్రేమిస్తారు, ప్రతి ఒక్కరికి గౌరవ స్థానాన్ని ఉత్తమమైన రీతిలో, న్యాయపరంగా గౌరవిస్తారు. వారి గౌరవస్థానాలకంటే ఎక్కువగా మితిమీరి

https://teluguislam.net



ప్రవర్తించరు, వారి గౌరవ స్థానాలను తగ్గించి కూడా ప్రవర్తించరు. వారి పట్ల మధ్యస్థంగా వ్యవహరిస్తారు.

5- వారి మధ్య జరిగిన విభేదాలు వారి ఉత్తమ అలోచనలకు తగిన కృషి (అన్వేషణ) ఫలితమనీ భావిస్తారు, వారి కృషి వలన మేలు జరిగితే వారికి రెండింతల పుణ్యం. ఒకవేళ వారి కృషి కారణంగా పొరపాటు జరిగితే వారికి ఒక పుణ్యం లభిస్తుంది. వారి వల్లా జరిగిన పొరపాట్లు క్షమించబడినవి.

6- వారు పూర్తిగా తప్పులకు గురికానివారు కారు. (అంటే కొన్ని తప్పులు సహాబాల ద్వార జరగడం కూడా మానవ సహజమే)

7- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఎవరి గురించి అయితే స్వర్గ నివాసులుగా శుభవార్తను ఇచ్చారో, వారు ఆ శుభవార్తకు అర్హులేననీ నమ్ముతాము.

## సహాబాల తరువాత రెండు తరాలవారు పుణ్యాత్ములు:

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్(రదియల్లాహు అన్హు) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**طُوْبَى لِمَنْ رَآنِيْ وَ آمَنَ بِيْ وَ طُوْبَى لِمَنْ رَأَى مَنْ رَآنِيْ وَ لِمَنْ رَأَى مَنْ رَأَى مَنْ رَآنِيْ وَ آمَنَ بِيْ طُوْبَى لَهُمْ وَ حَسُنَ مَآبٍ.** (انظر حديث رقم : **3926** في صحيح الجامع)

**‘‘ఎవరైతే నన్ను చూసి విశ్వసించారో, వారు సౌభాగ్యవంతులు. మరియు ఎవరైతే నన్ను చూసిన వారిని చూసారో, వారు సౌభాగ్యవంతులు. ఇంకా నన్ను చూసినవారిని, వారిని చూసిన వారిని చూసి విశ్వసించారో, వారందరూ సౌభాగ్యవంతులు. (పరలోకంలో)వారి కొరకు మంచి నివాసం ఉంటుంది.’’** (తబ్రానీ, హాకిమ్, సహీహ్ అల్ జామీ అస్సగీర్: 3926)

https://teluguislam.net



ఇలా పుణ్యాత్ములను గురించి, వారి గౌరవోన్నతల గురించి ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులలో స్పష్టమైన సూచనలు ఉన్నాయి. కనుక మనమందరం వారందరిపట్ల ఎంతో అభిమానంతో, గౌరవంతో ఉంటాము. ఆ మహనీయుల గురించి ఎలాంటి వ్యక్తిత్వ లోపాలు ఎత్తి చూపుటకు మనకు ఎలాంటి హక్కులేదనీ విశ్వసిస్తాము.

సహాబాలను దూషించడం, నిందించడం మహా పాపంగా భావిస్తాం. కనుక ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా హెచ్చరించారు:

**مَنْ سَبَّ أَصْحَابِي فَعَلَيْهِ لَعْنَةُ اللَّهِ وَالْمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ.** (**السلسلة الصحيحة 2340**)

**‘‘ఎవరైతే నా సహబాలను దూషిస్తాడో అతనిపై అల్లాహ్ శాపం, దైవదూతల శాపం మరియు సర్వ ప్రజల శాపం కలుగుగాక.’’** (సిల్‌సిలతుస్ సహీహా:2340)

https://teluguislam.net



# 2- ఔలియా అల్లాహ్ ఎవరు?

**'ఔలియా'** అనే పదం **'వలీ'** అనే పదానికి బహువచనం.

అరబీ నిఘంటువులో **'వలీ'** అర్థం: **'సన్నిహితుడు'.**

ఇస్లామీయ పరి భాషలో **'ఔలియా అల్లాహ్'** అర్థం:

''చిత్తశుద్ధితో అల్లాహ్‌కు మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి విధేయత కనబరచి, చెడుల నుండి తమను కాపాడుకొని అల్లాహ్ సామీప్యం పొందెందుకు నిరంతరం పాటుపడినవారు.''

## ఔలియా అల్లాహ్ గుణాలు:

ఖుర్ఆన్ మరియు నిజమైన హదుసులకు అనుగుణంగా మరియు **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** విశ్వాసానికి కట్టుబడి, భయం, భక్తితో జీవించే ప్రతి ఒక్కరిని **'అల్లాహ్ ఔలియాలు'**గానే భావించాలి.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''వినండి! అల్లాహ్ స్నేహితులకు భయముగాని, దుఃఖంగానీ ఉండదు-వారు విశ్వసించినవారై (చెడుల విషయంలో) అల్లాహ్‌కు భయపడేవారై ఉంటారు''**

(సూరతు యూనుస్:62-63)

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''వల్లాహు వలియ్యుల్ ముత్తఖీన్''** (మరియు అల్లాహ్ దైవభీతి కలవారికి సన్నిహితుడు)

( సూరతుల్ జాసియా:19)

మరోక చోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''ఎవరయితే అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయత కనబరుస్తారో వారే అల్లాహ్ అనుగ్రహం పొందిన**

https://teluguislam.net



**ప్రవక్తలతోనూ, సత్యసంధులతోనూ, షహీదులతోనూ ఉంటారు. వీరు ఎంతో మంచి స్నేహితులు''** (సూరతున్ నిసా:69)

ఇంకా అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో అల్లాహ్‌కు భయపడుతూ ఆయన (శిక్షల) నుండి తమను కాపాడుకుంటారో వారే విజయం సాధించేవారు''**

(సూరతున్ నూర్:52)

**దుఃఖానికి మరియు భయానికి గురికాని 'ఔలియా అల్లాహ్' గుణాలు:**

అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''విశ్వసించి (సున్నత్ ప్రకారం) సత్కార్యాలు చేసేవారికి, నమాజులను నెలకోల్పేవారికి, జకాత్‌ను చెల్లించేవారికి తమ ప్రభువు వద్ద పుణ్యఫలం ఉంది. వారికెలాంటి భయంగానీ, చీకూచింతగానీ ఉండవు''** (సూరతుల్ బఖరా:277)

అలా ఖుర్‌ఆన్ గ్రంథంలో పుణ్యకార్యాలను చేసేవారికి భయం ఉండదు, సుఖాన్ని పొందుతారనే విషయాన్ని అల్లాహ్ తెలియ జేసినట్లు పలు ఆయతులు ఉన్నాయి. వాటిలో కొన్ని ఆయతులను మీరు చూడగలరు. 2/38,62,112,262,274. 3/170- 5/69- 6/48- 7/35- 10/62.

## ఔలియాల కరామతులు:

**కరామత్ అంటే: 'గొప్ప సన్మానం'** మరియు ఒక వ్యక్తికి అతని ఉత్తమ జీవితం వల్ల బహుమానంగా సన్మానించడాన్ని **'అల్‌కరామహ్'** అంటారు.

కనుక **హజ్రత్ ఇమామ్ అబ్దుల్ ఖాదిర్ జీలాని**(రహ్మతుల్లాహి అలైహి) ఇలా తెలియజేశారు: **''వలీ కావడానికి ఒక ముఖ్యమైన షరతు ఏమంటే? అతను తన అద్భుతాలను బహిర్గతం చేయకపోవడమే''**

(గున్నియతుత్ తాలిబీన్ 2/163).

**ఇస్లామీయ** పరి భాషలో **కరామత్ అంటే:** ఒక అద్భుతమైన కార్యం ఒక పుణ్యాత్ముడి ద్వారా జరిగితే దానిని **''కరామతుల్ ఔలియా''** అంటారు. పుణ్యాత్ముల జీవిత కాలంలో జరిగే అద్భుతాలు విశ్వసించదగినవి. కనుక వారితో మన కొసం అల్లాహ్‌ను ప్రార్థించాలని కోరడం ధర్మం. కాని ఔలియాల మరణానంతరం వారి సమాధుల వద్దకు పోయి మొరపెట్టు కోవడం, మొక్కుబడులు చెల్లించడం వంటి కార్యాలు ధర్మం కావు.

**'కరామతుల్ ఔలియా'** ఇస్లాం సహజ జీవన అనుగుణంగా ధర్మానికి పటిష్టవంతం చేయడానికి కొందరు పుణ్యాత్ముల ద్వారా అనుకోకుండా **'కరామత్లు'** జరిగిపోతాయి. మరియు అల్లాహ్ తలుచు కున్నపుడే 'కరామత్ల'ను పుణ్యాత్ములకు అనుగ్రహిస్తాడు. పుణ్యాత్ములు తలుచు కున్నప్పుడెల్లా **'కరామత్ల'**ను బహిర్గతం చేయడం అసాధ్యం.

పైన ఇవ్వబడిన **'ఔలియా అల్లాహ్'** గుణాలకు అనుగుణంగా పుణ్యమైన జీవితాలను గడిపే ప్రతి ఒక్కరిని **'ఔలియా అల్లాహ్'** అని విశ్వసిస్తాము. మరియు ఆ పుణ్యాత్ముల ద్వారా జరిగిన **'కరామత్ల'** (అద్భుతాలు)ను నమ్ముతాము. ఇంకా ప్రతి యుగంలో అలాంటి పుణ్యాత్ముల ద్వారా జరిగియున్న అద్భుతాలను కూడా విశ్వసిస్తాము. మరియు ప్రళయం వరకు రాబోయే పుణ్యాత్ముల నుండి జరిగే అద్భుతాలను కూడా నమ్మతాము. కాని గతంలో జరిగిన అద్భుతాలకు లేక ప్రస్తుతం జరిగే అద్భుతాలకు నిజమైన, విశ్వానీయమైన ఆధారాలు తప్పనిసరిగా ఉండాలి.

ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ద్వారా రూఢి కాబడిన అద్భుతాలను యధాతథంగా విశ్వసిస్తాము. ఉదాహరణకు: **హజ్రత్ ఖిజర్** (అలైహిస్సలాం), **మర్యం** (అలైహస్సలామ్), మరియు **'అస్హాబుల్**

https://teluguislam.net



**కహఫ్'** వారి అద్భుతాల ఆధారాలు ఖుర్ఆన్‌గ్రంథంలో ఉన్నాయి. మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు **బనీ ఇస్రాయీల్ జాతిలో మరియు ఇతర జాతులలో కొన్ని అద్భుతాలు జరిగినట్లు తెలియజేసిన పలు విషయాలు హదీసు గ్రంథాలలో స్పష్టంగా ఉన్నాయి.** వాటన్నిటిని కూడా మనం విశ్వసిస్తాము.

ఆ తరువాత సహాబాల ద్వారా మరియు తాబయీన్ల ద్వారా జరిగిన అద్భుతాలు ప్రామాణికమైన చరిత్ర ఉంటే వాటిని విశ్వసిస్తాము. మరియు ప్రళయం వరకూ పుణ్యాత్ముల ద్వారా వెలువడే అద్భుతాల పట్ల నిజమైన ఆధారం ఉంటే, వాటిని కూడా నమ్ముతాము. **ఎవరైతే పుణ్యాత్ముల ద్వారా నిరూపితమైన 'కరామత్ల'ను తిరస్కరిస్తారో వారు 'అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్' నుండి వైదొలిగినట్లేన్నది మా అభిప్రాయం.**

## ప్రవక్తలకు మరియు పుణ్యాత్ములకు మరణం లేదా?

కొంత మంది ప్రజలు ప్రవక్తలకు, పుణ్యాత్ములకు మరియు షహీదులకు మరణం లేదు వారు తమ సమాధులలో సజీవంగా ఉంటారనీ భావిస్తారు. మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) చనిపోలేదని నమ్మేవారు కూడా చాలా వరకు ఉన్నారు. కాని వారి గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ قَدْ خَلَتْ مِن قَبْلِهِ ٱلرُّسُلُ ۚ أَفَإِي۟ن مَّاتَ أَوْ قُتِلَ ٱنقَلَبْتُمْ عَلَىٰٓ أَعْقَـٰبِكُمْ ۚ وَمَن يَنقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ فَلَن يَضُرَّ ٱللَّهَ شَيْـًٔا ۗ وَسَيَجْزِى ٱللَّهُ ٱلشَّـٰكِرِينَ ١٤٤ ﴾ آل عمران: ١٤٤

''మరియు ముహమ్మద్ కేవలం ఒక సందేశహరుడు మాత్రమే! వాస్తవానికి అతనికి పూర్వం అనేక సందేశహరులు గడిచిపోయారు. ఏమీ? ఒక వేళ అతను మరణిస్తే, లేక హత్య చేయబడితే, మీరు వెనుకంజవేసి

https://teluguislam.net



**మరలిపోతారా? మరియు వెనుకంజవేసి మరలిపోయేవాడు అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేడు. మరియు కృతజ్ఞతాపరులైన వారికి అల్లాహ్ తగిన ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాడు''** (సూరతు ఆల ఇమ్రాన్: 144)

మరొక చోట అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُم مَّيِّتُونَ ۝٣٠ ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيَامَةِ عِندَ رَبِّكُمْ تَخْتَصِمُونَ ﴾ الزمر: ٣٠ - ٣١

**''(ఓ ముహమ్మద్!) నిశ్చయంగా, (ఒక రోజు) నీవు మరణిస్తావు మరియు నిశ్చయంగా, వారు కూడా మరణిస్తారు. – ఆ తరువాత నిశ్చయంగా పునరుత్థాన దినమున మీరంతా మీ ప్రభువు సమక్షంలో, మీ వివాదాలను విన్నవించుకుంటారు.''** (సూరతుజ్ జుమర్:30-31)

ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక దైవ ప్రవక్త మాత్రమే. అంటే దైవదౌత్యం మూలంగా ఆయనకు ఈ లోకంలో విశిష్ఠత ప్రాప్తించింది. అంతమాత్రాన ఆయన మానవ సహజమైన విషయాలకు అతీతులు కారు. దైవిక గుణాలు కలిగివున్న వ్యక్తి కూడా కారు. కనుక ఆయనకు మరణం కూడా ఏనాటికైనా అసంభవమైన విషయమేమీ కాదు.

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మరణించిన రోజు హజ్రత్ అబూబకర్ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: ''ఎవరైతే ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం)ను ఆరాధిస్తారో, వారు **ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గతించిపోయారని తెలుసుకోవాలి. కాని ఎవరైతే కేవలం అల్లాహ్‌ను ఆరాధిస్తారో, ఆయన నిత్యుడు, సజీవుడు అని తెలుసుకోవాలి''**(బుఖారీ)

**<u>గమనిక:</u>** ప్రవక్త ఈసా (అలైహిస్సలామ్) ప్రళయానికి దగ్గరలో ఆకాశం నుండి దిగివచ్చి ఈ భూలోకంలో కొన్ని సంవత్సరాలు ఉండి చనిపోతారు. పూర్తి వివరాలకై **''అదిగో ప్రళయం దగ్గరకు వచ్చేస్తోంది''** అన్న పుస్తకాన్ని చదవండి.

https://teluguislam.net



## పుణ్యాత్ములు మరియు షహీదులు:

కొంత మంది ప్రజలు పుణ్యాత్ములకు మరియు షహీదులకు మరణం లేదు వారు తమ సమాధులలో సజీవంగా ఉంటారనీ భావిస్తారు. మరియు అనేక మంది సామాధి చేయబడిన పుణ్యాత్ములు మన మాటలను మరియు మన దుఆలను వింటారు, మన కష్టాలను దూరం చేస్తారు, మనం వారిని వేడుకుంటే వారు అల్లాహ్ వద్ద మనకోసం వారు సిఫారసు చేస్తారనే విశ్వాసాలకు గురికాబడి, ఆ సమాధుల వద్దకు పోయి, అనేక విధాలుగా వారిని ఆరాధిస్తారు. తమ విశ్వాసాలకు ఆధారంగా ఖుర్ఆన్ నుండి కొన్ని ఆయతులను చూపుతారు:

﴿ وَلَا تَقُولُوا۟ لِمَن يُقْتَلُ فِى سَبِيلِ ٱللَّهِ أَمْوَٰتٌۢ ۚ بَلْ أَحْيَآءٌ وَلَٰكِن لَّا تَشْعُرُونَ ﴾ البقرة: ١٥٤

**''అల్లాహ్ మార్గంలో చంపబడినవారిని మృతులు అని అనకండి. వారు బ్రతికే ఉన్నారు. కాని ఆ విషయం మీకు అర్థం కాదు.''**

(సూరతుల్ బఖరా: 154)

మరొక చోట ఇలా ఉంది:

﴿ وَلَا تَحْسَبَنَّ ٱلَّذِينَ قُتِلُوا۟ فِى سَبِيلِ ٱللَّهِ أَمْوَٰتًۢا ۚ بَلْ أَحْيَآءٌ عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴾ آل عمران: ١٦٩

**''అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని సుతరామూ మృతులుగా తలపోయకండి. వారు జీవులు. వారికి తమ ప్రభువు వద్ద ఆహారం ఇవ్వబడుతుంది''** (ఆల ఇమ్రాన్:169)

అల్లాహ్ మార్గంలో అమరగతి నొందిన వారిని మృతులని అనకూడదు. ఎందుకంటే వారి గౌరవార్థం ఇలాంటి మాటలు అనరాదన్నమాట! ఈ సమాధి జీవితాన్ని **''బర్జఖ్ జీవితం''** అంటారు. దీన్ని మనం అర్థం

చేసుకోలేము. ఈ జీవితం వివిధ స్థాయిల్లో ప్రవక్తలకు, విశ్వాసులకు చివరికి అవిశ్వాసులకు కూడా ఇవ్వబడుదుంది. అమరగతుని ఆత్మ – కొన్ని ఉల్లేఖనాల ప్రకారం విశ్వాసి ఆత్మ కూడా – ఒక పక్షి రూపంలో ఉండి స్వర్గంలో తాను కోరినచోట విహరిస్తూ ఉంటుంది.

(ఇబ్నే కసీర్, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: 105)

మరి ఆ జీవితాన్ని స్థూలంగా ఎలా అర్థం చేసుకోవాలి అన్నది ప్రశ్న. సమాధులలోకి వారి ఆత్మలు తిరిగి పంపబడతాయనీ, దైవానుగ్రహాలను ఆస్వాదిస్తూ వారు అందులో హాయిగా ఉంటారని కొంత మంది విద్వాంసులు అభిప్రాయపడ్డారు. స్వర్గంలో పండ్లు ఫలాల సువాసనను పీల్చుతూ వారు సుఖంగా, సంతృప్తికరంగా ఉంటారని మరి కొందరు వ్యాఖ్యానించారు. అయితే హదీసు ద్వారా మూడో విషయం కూడా తెలియవస్తుంది. అదేమిటంటే వారి ఆత్మలు పచ్చని పక్షుల ఉదరాల్లోకి ప్రవేశపెట్ట బడతాయి. అవి స్వర్గంలో తింటూ త్రాగుతూ, అందలి అనుగ్రహాలను తనివితీరా ఆస్వాదిస్తూ ఉంటాయి.

(ఫత్హుల్ ఖదీర్ – సహీహ్ ముస్లిం, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: 314)

పైన ఇవ్వబడిన రెండు ఆయతులలో కూడా అల్లాహ్ తెలియజేసిన విషయం ఏమనగా? పుణ్యాత్ముల స్వర్గ జీవిత వాస్తవికత గురించి మరియు వారు పొందే అనుగ్రహాల వాస్తవికత గురించి మాత్రమే. కాని వారు మా మాటలు లేక మా మొరలు, మా దుఆలు  వింటారు, మా కొరకై అల్లాహ్ యందు దుఆలు లేక సిఫారసు చేస్తారనే విషయం ఎక్కడ ఉంది? పైగా వారి జీవితం పరలోక జీవితం. భూలోక జీవితానికి సంబంధించినది కానే కాదు. ఆ జీవితాన్నే **'బర్జఖ్ జీవితం'** అంటారు.

**బర్జఖ్ జీవితాన్ని** గురించి మనం ఖుర్ఆన్ మరియు హదీసు గ్రంథాలను చదివితే పుణ్యాత్ములు మరియు పాపాత్ములు అందరూ వారి కర్మల ప్రకారం పరలోక జీవితాన్ని పొందుతారు. కాని పుణ్యాత్ములు అల్లాహ్ అనుగ్రహాలు పొందుతుంటారు. మరియు పాపాత్ములు శిక్షలకు గురికాబడుతుంటారు. కనుక ఇద్దరి జీవితం **'బర్జఖ్'** జీవితమే తప్ప ఇహలోక జీవితానికి సంబంధం కానేకాదు. **కనుక ఈ భూలోక జీవితంతో సంబంధం తెగిపోయినవారిని మరణించారు అంటాము.**

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు: **''కుల్లుమ్ మన్ అలైహా ఫాన్ వ యబ్ఖా వజ్హు రబ్బిక జుల్ జలాలి వల్ ఇక్రామ్''** (భూమండలంపై ఉన్నవారంతా నశించి పోవలసినవారే-ఎప్పటికీ మిగిలి ఉండేది ఘనత, గౌరవం గల నీ ప్రభువు అస్తిత్వం మాత్రమే) (సూరతుర్ రహ్మాన్:26-27)

## ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పై 'దరూద్ దుఆ' చదవడం ప్రతి ముస్లింపై ఉన్న ప్రాధిమిక హక్కు:

అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా ఆదేశించాడు: **''నిశ్చయంగా అల్లాహ్ ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.''** (సూరతుల్ అహ్జాబ్:56)

అల్లాహ్ మరియు దైవదూతలు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉన్నత సోపానాల కోసం ప్రార్థిస్తున్నారు. కాబట్టి భూవాసులు కూడా ఆయన

https://teluguislam.net



కోసం ప్రార్థిస్తూ ఉండాలనీ, ఆయనకు 'సలాం' పంపిస్తూ ఉండాలని అల్లాహ్ ఆదేశించాడు.

ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు: **''జుమా రోజు నాకై అత్యధికముగా 'దరూద్ దుఆ' చదవండి. మీ దరూద్ నావద్దకు చేర్పబడుతుంది.''** (అబూదావూద్, ఇబ్నుమాజా)

సహీహ్ బుఖారీలో ఒక హదీసు ఇలా ఉంది: ''దైవప్రవక్తా! (సల్లల్లాహు అలైహి వ సల్లం) **'సలాం'** పంపే పద్ధతి మాకు తెలిసిందే (అంటే **అత్తహియ్యాత్** పఠించే సమయంలో **'అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు....'** అని చదువుతాము. కాని మేము **'దరూద్'** ఎలా పంపేది?'' అని ప్రియ సహచరులు (రదియల్లాహు అన్హుం) సందేహపడగా, ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) నమాజులో పఠించే **'దరూదే ఇబ్రాహీం'**ను నేర్పారు.''

మరియు హదీసు గ్రంథాలలో క్లుప్తమైన పదాలు కూడా ఉన్నాయి, అవి: **''సల్లల్లాహు అలా రసూలిల్లాహి వసల్లం''** మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) కోసం ప్రతి అజాన్ పలుకుల తరువాత **'దరూద్ దుఆ'** తో సహా **'వసీలా దుఆ'**ను చదవుతాము. **''ఎవరైతే ఆ దుఆను ప్రతి ఆజాన్ తరువాత చదువుతారో వారి కొరకు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రళయ దినాన సిఫారసు చేస్తారు.''** (బుఖారీ:579)

కాని **''అస్సలాతు వస్సలాము అలైక యా రసూలల్లాహ్''** అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) **స్వయంగా వింటున్నారు, ఆయన బ్రతికే ఉన్నారు, మన సభలలో, సమావేశాలలో ప్రత్యేక్షమవుతారు అనే నమ్మకంతో పంపే సలాము ధర్మ సమ్మతం కాదు.** (పూర్తి వివరాలకై తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: 1842-1843వ పేజిలను చదవండి).

https://teluguislam.net



## పుణ్యాత్ముల  మరణానంతరం వారి ఉన్నత స్థానాల కొరకు దుఆ చేయడం ధర్మం:

మనం సహాబాల పట్ల మరియు తాబయీన్ల పట్ల, పుణ్యాత్ముల పట్ల మరియు అల్లాహ్ ఆజ్ఞకు కట్టుబడి ఉన్న ముస్లిములందరి పట్ల వారి ఉన్నత సోపానాల కోసం ప్రార్థనలు చేస్తూ ఉండాలి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿وَالَّذِينَ جَاءُو مِنْ بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ سَبَقُونَا بِالْإِيمَانِ وَلَا تَجْعَلْ فِي قُلُوبِنَا غِلًّا لِلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ رَءُوفٌ رَحِيمٌ ۝١٠﴾ الحشر: ١٠

**వారు ఇలా వేడుకుంటారు: ''ఓ మా ప్రభూ! మమ్మల్ని మరియు మా కంటే ముందు విశ్వసించిన మా సోదరులను క్షమించు. మరియు మా హృదయాలలో విశ్వాసుల పట్ల ద్వేషాన్ని కలిగించకు. ఓ మా ప్రభూ! నిశ్చయంగా నీవు చాలా కనికరించేవాడవు, అపార కరుణాప్రదాతవు.''**

(సూరతుల్ హష్ర్:10).

పుణ్యాత్ముల కొరకు అల్లాహ్ ఉన్నత స్థానాలు ప్రసాదించాలని మనం ప్రార్థించాలి. కాని ప్రవక్తలను లేక పుణ్యాత్ములను మొరపెట్టుకోవడం, వారు **మన నష్టాలలో, కష్టాలలో ఆదుకుంటారనే షిర్క్ మరియు బిద్అత్ విశ్వాసాలు 'అహ్లుస్సున్నత్ వల్ జమాఅత్'కు వర్తించవు.**

https://teluguislam.net



# 3-షైత్వాన్ ఔలియాలు

సూఫీ వర్గాలకు చెందిన వారి కారణంగా చాలా మంది ప్రజలు ఇస్లాం స్వీకరించారు. వారు చాలా మంది ప్రజలకు ధర్మ మార్గాన్ని బోధించారు. వారు అల్లాహ్‌కు ఎంతో ప్రియులు అని అంటుంటారు. మరియు వారి పేరున అనేక కథనాలు కూడా రచించారు. మరియు వారు అనేక అద్భుతాలు కలిగి ఉన్న మహనీయులు అని అంటారు. వారి అద్భుతాలను మనం అనేక చోట్ల చూస్తునే ఉన్నామని కొంత మంది ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు.

కనుక మనం సూఫీలకు చెందిన ఔలియాల విశ్వాస సిద్ధాంతాలను తెలుసు కుందాము. **'షియా' వర్గీయులు మరియు సూఫీల వర్గీయులు పుణ్యాత్ముల పేరిట అధర్మ రీతిలో కొన్ని సిద్ధాంతాలు రచించుకున్నారు. ఆ సిద్ధాంతాలకు ఖుర్‌ఆన్ మరియు హదీసుల ద్వారా ఎలాంటి ప్రమాణికతలు లేవు.** ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్త, మరియు ఆయన తరువాత ఏ ప్రవక్త కూడా రాడు, ఆయన ప్రవక్తలందరిలోకెల్లా ఒక మహోన్నతమైె స్థానాన్ని పొంది ఉన్నారనే విషయం మనందరికి తెలిసిందే. మరియు మనందరి విశ్వాసం కూడా అదే.

కాని కొంత మంది తాము ఔలియాలంటూ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చిట్టచివరి ప్రవక్తా తరహాలో **చిట్టచివరి 'వలీ'** ఉన్నారంటూ కొంత మంది 'సూఫీలు' బుకాయిస్తున్నారు. మరియు **చిట్టచివరి 'వలీ'** తరువాత ఇతర ఏఒక్క 'వలీ' ప్రళయం వరకు రాడు, ఆ **చిట్టచివరి 'వలీ'** ఔలియా లందరిలోకెల్లా ఒక మహోన్నతమైన స్థానాన్ని పొంది ఉన్నారనే విషయాన్ని

https://teluguislam.net



తెలిపారు. అంతే కాకుండా **చిట్టచివరి 'వలీ'** గొప్పతనం ప్రవక్తలకంటే గొప్పది అని ప్రచురించారు.

కనుక 'సూఫీ' మార్గానికి చెందిన ఒక గురువు **''అల్‌హకీముత్ తిర్‌మీదీ'' (ఖత్మ్‌ల్ విలాయా)** అనే పుస్తకంలో ఇలా రచించాడు: **''ఒక వలి తన ఆంతర్య భావంతో నేరుగా అల్లాహ్‌తోనే కలుసుకుంటాడు. – కనుక ఔలియాలు ప్రవక్తల కంటే గొప్పవారు.''**

ఆ విధంగా అతను ఒక్కడే భావించలేదు. అనేక సూఫీలు కూడా అదే విశ్వాసానికి చెందినవారు ఉన్నారు. వారిలో అతి ముఖ్యమైనవారు **''ఇబ్ను అరబీ''** మరియు **''ముహమ్మద్ బిన్ ఉస్మాన్ అల్ మర్‌గనీ అస్సూదానీ''** (అతను సూడాన్ దేశంలో **''తరీఖా ఖతమియ్యా''** అని ఒక వర్గంగా తయారు చేసుకున్నాడు) మరియు **''అత్ తీజానీ''** అనే ఆ ముగ్గురు పదమూడవ(హిజ్రి) శాతాబ్దములో ఉండేవారు. వారిలో ప్రతి ఒక్కరు **''నేనే చిట్టచివరి వలీ''** అని చెప్పుకునేవారు.

**''ఇబ్ను అరబీ''** అనేవాడు ఇంకా ముందుకు సాగి, **తనను తాను చిట్టచివరి 'వలీ' అని దావా చేయటు కొరకు** – ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక హదీసులో  దైవదౌత్య పరిసమాప్తి సింద్ధాంతానికి గురించి తెలియజేసిన ఉదాహరణను: **(అంటే; ప్రవక్తలందరి ఉపమానం ఒక భవనం వంటిది. ఎలాగైతే ఒక ఇల్లును కట్టడానికి మొత్తం ఇటుక రాళ్ళు పేర్చిన తవువాత చివరి ఒక ఇటుకను మాత్రం పేర్చి ఆ భవనంను సమాప్తం చేస్తారో, అలా దైవ ప్రవక్తలందరిని పంపిన తరువాత అల్లాహ్ నన్ను పంపి ప్రవక్తల పరంపరను సమాప్తం చేసాడు)** **''ఇబ్ను అరబీ''** కూడా **''ఔలియాఅల్లాహ్''** సమాప్తి సిద్ధాంతానికి అలాంటి ఉపమానంతోనే పోల్చుకొని ఇలా అన్నాడు:

https://teluguislam.net



**‘‘ఔలియాల సమాప్తి పరంపరకు చెందిన చివరి ఇటుకను నేనే, అల్లాహ్ ఔలియాలందరిని పంపిన తరువాత చిట్ట చివరి వలీ పరంపరను నాతోనే సమాప్తం చేసాడు’’** అని పొల్చుకున్నాడు.

అలా అనేక సూఫీలు తాము ఔలియాలంటూ, తమ గొప్పతనాలను ప్రవక్తల గొప్పతనాలకంటే ఎక్కువ భావించాలని కొన్ని సిద్ధాంతాలను తెలియజేసారు.

1- ప్రవక్తలు బహిర్గతమైన(జాహిరి) ధర్మ శాస్త్రాన్ని (నమాజు, ఉపవాసాలు వంటి ఆరాధనలు) మాత్రమే బోధించారు.

కాని చిట్టచివరి ‘వలీ’ అంతర్గతమైన(బాతిని) శాస్త్రాన్ని (పవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తెలియజేయని విషయాలను) బోధించారు. అంటే; ఔలియాలు నేరుగా అల్లాహ్ నుండి మనోజ్ఞానం పొందుతున్నారు.

2- ప్రవక్తలు ఇతరుల సహాయం(జిబ్రయీల్)తో దైవవాణిని పొందుతారు. ఔలియాలు నేరుగా అల్లాహ్‌తోనే జ్ఞానాన్ని పొందుతారు. అందుకని ప్రవక్తలు బహిర్గగా (జాహిరి) ఉన్న విషయాలను సరిదిద్దుతారు. కాని ఔలియాలు ప్రజల ఆంతర్యాల(బాతిని)ను సరిదిద్దుతారు.

3- ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) తరువాత రెండు తరాలకు చెందిన ముస్లిం ప్రజలు తాబయీన్, తబెతాబయీన్ మాత్రమే పుణ్యాత్ములు. కాని **‘చివరి వలీ’** తారువాత అయిదు తరాల వరకు చెందిన ముస్లిం ప్రజలకు నరకాగ్ని శిక్షలు ఉండవు.

https://teluguislam.net



4– ప్రవక్తలకు దైవవాణి అల్లాహ్ ఇష్టానుసారం ఇవ్వబడుతుంది. కాని అంతిమ **'వలీ'** ఆంతర్య సాధన కారణంగా దైవవాణి కుమ్మరించిబడింది. అందుకని అంతిమ **'వలీ'** అంతిమ ప్రవక్త కంటే గొప్పవారు.

సూఫీల విశ్వాసం ప్రకారం **మానవులలో మొదటి స్థానానికి చెందిన మహానీయులు 'ఔలియాలు' తరువాత 'నబీ' ఆ తరువాత 'రసూల్'** అని అంటారు. (షర్హ్ అఖీదతుత్ తహావిహ్, బాబ్ అఖీదతు ఖత్మల్ ఔలియా:1/667).

అలా వారు తమను తాము ఔలియాలంటూ ప్రవక్తలకంటే గొప్పవారుగా తెలియజేసారు. తరువాత ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని అనుసరించకుండా తమ ఇష్టానుసారంగా ప్రవర్తించి, వారి ఆరాధన విధానం ఆంతర్య భావాలతో కూడి ఉన్నది. అందుకని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఆరాధన విధానాన్ని విస్మరించి సూఫీ ఔలియాలు పాటించే అధర్మ విధానాలు గొప్పవని అంటున్నారు.

**అలాంటి విధానాలు మరియు విశ్వాసాలు షైతాన్ మార్గానికి చెందినవి కాదంటారా? వాటిని అనుసరించేవారు షైతాన్ ఔలియాలంటారా? లేక అల్లాహ్ ఔలియాలంటారా?**

నిశ్చయంగా వారు షైతాన్ ఔలియాలు, వారు అమాయక ప్రజలను తాము ఔలియాలంటూ తమవైపు మరల్చుకొని కొంతమంది ప్రజలను **'ఖలీఫాలు'** గా మరియు **'మురీద్లు'గా** నియమించుకొని **'సూఫీల'** వర్గ విస్తారణ కొరకు ఏజంట్లుగా వారిని ఎన్నుకుంటారు. ఆ ఏజంట్ల ద్వారా అమాయక ప్రజలను ప్రభావితం చేసి తమ చుట్టూ తిప్పించుకుంటారు. అమాయక ప్రజలు నమ్మేటట్టుగా **'మహిమల'** పేరుతో కొన్ని జిమ్మిక్కులు చేసి ఔలియాల

https://teluguislam.net



**'కరామతులు'** అంటారు. అంతే కాకుండా అసహజమైన కొన్ని కార్యాలకు **(అంటే ఎలాంటి ఆధారంలేకుండా గాలిలో తేలినట్లు కనబడటం, ఒక ఊరులో ఉండి అనేక పట్టణాలను అదే సమయంలో తిరుగుతున్నట్లు మరియు అక్కడి సమస్యలను చక్కదిద్దున్నట్లు అని చెప్పుకోవటం)** తాము అర్హులని అంటారు.

మరియు ప్రజలు వారి సూచనలను పాటిస్తే, ఔలియాల సిఫారసు తప్పదని బుకాయిస్తుంటారు. ప్రళయ దినం ఔలియాల సిఫారసు లేనిదే అల్లాహ్ వద్ద కూడా క్షమాపణ ఉండదని అమాయక ప్రజలను నమ్మబలుకుతారు. వారు చనిపోతే వారి సమాధులను నిర్మిస్తారు. కాని ఔలియాలకు మరణం లేదనీ నమ్మిస్తారు. ఔలియాలు సమాధులలో సజీవంగా ఉన్నారు, మన కష్టాలను, నష్టాలను, సుఖ దుఃఖాలను, గమనిస్తూనే ఉన్నారు. మరియు వారి ద్వార అనేక కరామత్లు జరుగుతునే ఉంటాయి అని అంటారు. అంతే కాకుండా వారి సమాధులను జియారత్ చేస్తే, వారి ఆశీస్సులు పొందగలరు, సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది, అస్వస్థులు స్వస్థతను పొందుతారు, కష్టాలు మరియు దుఃఖాలు అట్టే దూరమై పోతాయనీ నమ్మిస్తారు. ఇలా అనేక సమస్యలకు సమాధానం వారి ద్వార లభిస్తుందని ప్రచారం చేస్తారు.

సమాధుల వద్ద ప్రజల నమ్మకాల ప్రకారం జరిగినా అశ్చర్య పడవలసిన విషయం ఏమి కాదు. ఎందుకంటే? అలాంటి వారి స్నేహితులు షైతానులు, ఆ షైతానులే వారి మంత్రాలకు సహాయ పడతాయి. వారి వద్ద ఉన్నవి కరామత్లు కావు, షైతానుల మంత్రాలు మరియు కనికట్టు అని మనం భావించాలి. ఎందుకంటే? షైతానులు వారి ద్వారా షిర్క్ మరియు అల్లాహ్ అవిధేయత కోరుతాయి, కనుక వారు వారి కోరికను షిర్క్ కార్యాల ద్వారా తీర్చుతారు. వారు షైతానులకు అనుగుణంగా అనుసరిస్తారు. తరువాత

https://teluguislam.net



వారికి షైతాన్ తాకిడి జరుగుతుంది, దానివల్ల భ్రమపరచబడిన వ్యక్తి వలే వారి జీవితాలు ఉంటాయి. అందు వలన ఆ షైతానులు వారికి అసాధ్యకరమ్మైన కొన్ని పనులలో సహాయపడతాయి. వాటిని చూసి ప్రజలు ఔలియాల కరామత్తు అని నమ్ముతారు. **అలా వారు షైతానులకు ఔలియాలు అవుతారు.** మరియు అమాయక ప్రజలు తమ తొందరపాటు అవసరాలకై వారి చుట్టు తిరుగుతూ ఉంటారు.

అలాంటి మంత్రాలు ఔలియాల, దర్గాల వద్దనే జరుగుతాయా? అలా ఏమి కాదు. **ఎక్కడయితే షిర్క్ మరియు మూఢ విశ్వాసాలకు ప్రజలు లోనవుతూ ఉంటారో, అక్కడంతా షైతానులు వారి మంత్రాలకు తోడ్పడు తుంటాయి. అందుకనే అనేక మంది సమాధుల వద్ద మరియు సాధువుల వద్ద, గుళ్ళ గోపురాల వద్ద, సన్యాసుల ఆశ్రమాల వద్ద 'అద్భుతాల' పేరుతో జరిపే మంత్రాలను మనం చూస్తునే ఉంటాము.** అవన్ని షైతానుల సహకారంతో చేసే కార్యాలే. కనుక షైతానులు పూర్తిగా అలాంటి వ్యక్తులకు తోడ్పడుతునే ఉంటాయి. అలాంటివారే **''షైతాన్ ఔలియాలు.''**

అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**﴿ أَلَمْ أَعْهَدْ إِلَيْكُمْ يَٰبَنِىٓ ءَادَمَ أَن لَّا تَعْبُدُوا۟ ٱلشَّيْطَٰنَ ۖ إِنَّهُۥ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿٦٠﴾ وَأَنِ ٱعْبُدُونِى ۚ هَٰذَا صِرَٰطٌ مُّسْتَقِيمٌ ﴿٦١﴾ ﴾ يس: ٦٠ - ٦١**

**''ఓ ఆదం సంతతిలారా! మీరు షైతాన్‌ను పూజించకండి, వాడు మీ బహిరంగ శత్రువు అని నేను మీ నుండి వాగ్దానం తీసుకోలేదా? – మీరు నన్నే ఆరాధించండి. ఇదే రుజు మార్గం అని కూడా. షైతాన్ మీలో ఎంతోమంది సృష్టిని పెడదారి పట్టించాడు. మరి మీకు ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకపోయిందా?** (సూరతు యాసీన్:60–61)

https://teluguislam.net



షైతాన్ మీకు బద్ధ విరోధి అనీ, అతని అడుగుజాడల్లో నడవటం వినాశానికి హేతువన్న సంగతిని ఎంత మొత్తుకున్నా మీరు వినలేదెందుకు? ఆ మాత్రం మీకు బుద్ధి లేకపోయిందా? నేనే మీ ప్రభువుననీ, ఉపాధిని ప్రసాదించేవాణ్ణి నేనేనని, రేయింబవళ్ళు మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేది నేనేనని, కనుక మీరు నాకే విధేయులై ఉండాలని కూడ నేను మీకు చెప్పాను కదా! మీరు షైతాన్ శత్రుత్వాన్ని నా ఆరాధనలోని సత్యతను గ్రహించకుండా మూర్ఖంగా ప్రవర్తించారు.

హజ్రత్ ఆయిషా(రజియల్లాహు అన్హా) కథనం; ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తమ మరణ సమయాన ఇలా ప్రవచించారు:

**''అల్లాహ్ యూదుల్ని, క్రైస్తవుల్ని శపించాడు. వారు తమ ప్రవక్తల సమాధుల్ని సజ్‌దా (ఆరాధ్య) నిలయాలుగా చేసుకున్నారు.''** (బుఖారీ)

పైన ఇవ్వబడిన హదీసును గమనించినట్లయితే ప్రవక్తల సమాధులను ఆరాధ్య నిలయాలుగా చేసుకోకూడదు. అలాంటప్పుడు పుణ్యాత్ముల సమాధులను ఆరాధన పరంగా గౌరవించడం, వారిని మొరపెట్టుకోవడం వంటి అధర్మ కార్యాలు ధర్మం ఎలా అవుతాయి? మరియు యూదులు, క్రైస్తవులు అల్లాహ్ ఆగ్రహానికి గురికాబడిన ముఖ్య కారణం సమాధులను ఆరాధ్య నిలయాలుగా చేసుకోవడమే అన్న విషయం హదీసుల ద్వార తెలుస్తున్నది.

**సత్య ధర్మాన్ని విశ్వసించే ఇస్లామీయ సోదరులారా! మీరే ఆలోచించండి! సూఫీల మరియు షైతాన్ ఔలియాల సిద్ధాంతాలు పూర్తిగా మార్గ భ్రష్టులకు అనుగుణమైనవి కావా? వారి మార్గం షైతాన్ మార్గం కాదా? వారు అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని ప్రేమిస్తారా? మనం వారిని పుణ్యాత్ములుగా భావించాలా? వారు అల్లాహ్‌కు సన్నిహితులా? వారు అసలు ముస్లిములా?**

https://teluguislam.net



# 4 - నాలుగు ఇమాములు

1-హజ్రత్ ఇమామ్ అబూహనీఫా, 2-హజ్రత్ ఇమామ్ షాఫయీ, 3-హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హమ్బల్, 4-హజ్రత్ ఇమామ్ మాలిక్ (రహ్మతుల్లాహి అలైహిం అజ్మయీన్).**'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** వర్గానికి చెందినవారు. మరియు వారందరు ఇస్లామీయ శాస్త్రీయ గురువులు. విశ్వాసపరమైన మౌలిక సిద్ధాంతాలలో వారందరి అభిప్రాయం ఒక్కటే. ఒకవేళ పాక్షిక (ధార్మిక చిన్నపాటి)అంశాలలో వారిమధ్య వివిధ అభిప్రాయలుంటే వాటిని ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల వెలుగులో పరిష్కరించుకోవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. పైగా వారి అభిప్రాయాలకు సరిపడే హదీసుల ఆధారాలు లేవంటే, మూర్ఖంగా అనుసరించకూడదనీ ఇమాములందరూ ముక్తకంఠంలో హెచ్చరించారు.

## హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా(రహ్మతుల్లాహి అలైహి) తీర్పు:

హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా(రహ్మతుల్లాహి అలైహి) గారు ఇలా ఆదేశించారు:

**(إذا صح الحديث فهو مذهبي)**[ ذكره ابن عابدين في الحاشية 63/10].

**''ఏ హదీసు సహీహ్ (ప్రామాణికమైనదై) ఉందో అదే నా (నా మార్గం పద్ధతి) మజ్హబు.''** (ఇబ్నే ఆబిదీన్10/63)

మరోకచోట ఇలా తెలియజేసారు:

**''నా మాట సహీహ్ హదీస్‌కు వ్యతిరేకంగా ఉంటే దానిని గోడకు విసరి కొట్టండి.''** (ఈఖాజుల్ హిమమ్:62)

హజ్రత్ అబ్దుల్ వహాబ్ షారానీ(రహ్మతుల్లాహి అలైహి) **'రద్దే తఖ్లీద్'** అనే పుస్తకంలో ఇమామ్ అబూహనీఫా(రహ్మతుల్లాహి అలైహి) ఆదేశించినట్లు ఇలా ప్రచురించారు:

**(حرام على من لم يعرف دليلي أن يفتي بكلامي)** [ذكره ابن عبد البر في الانتقاء ص 145، وابن القيم في الإعلام309/2]

''నేను ఇచ్చిన తీర్పుకు (హదీసు లేక ఖుర్ఆన్) ఆధారం తెలుసుకోకుండా ఏ వ్యక్తీ ఫత్వా (తీర్పు) జారి చేయకూడదు''.

**(وكان إذا أفتى يقول: هذا رأي النعمان بن ثابت يعني نفسه وهو أحسن ما قدرنا عليه فمن جاء بأحسن منه فهواولى بالصواب )** [اليواقيت والجواهر 96/2]

మరియు ఆయన ఏదైనా ఒక తీర్పు(ఫత్వా) ఇవ్వక ముందు ఇలా అంటుండేవారు: ''ఇది నౌమాన్ బిన్ సాబిత్ **(ఇమామ్ అబూ హనీఫా)**కు చెందిన ఒక అభిప్రాయం మాత్రమే, ఎవరైనా దీనికంటే మంచి అభిప్రాయం తెలిపితే అది ఇంకా మంచిది మరియు సరైనది'.

(అల్‌యవాఖీత్ వల్ జవాహిర్: 2/96, సిరాతు ముస్తఖీమ్:30)

**హజ్రత్ ఇమామ్ షౌకానీ**(రహ్మతుల్లాహి అలైహి) తన పుస్తకంలో ఇలా ప్రచురించారు:

ఇమామ్ అబూ హనీఫా(రహ్మతుల్లాహి అలైహి) గారిని: **'మీ మాట (తీర్పు) ఖుర్ఆన్(తీర్పు)కు వ్యతిరేకంగా ఉంటే ఏం చేయాలి?'** అని అడిగారు.

దానికి ఆయన: **'నా మాటను వదలీ ఖుర్ఆన్(తీర్పు)ను తీసుకోండి'** అని అన్నారు.

తరువాత: **'మీ మాట(తీర్పు) హదీస్ (తీర్పు)కు వ్యతిరేకంగా ఉంటే ఏం చేయాలి?'** అని అడిగారు.

దానికి ఆయన: **'నా మాటను వదలీ హదీస్ (తీర్పు)ను తీసుకోండి'** అని అన్నారు.

https://teluguislam.net



తరువాత: **'మీ మాట (తీర్పు) సహాబీ మాట(తీర్పు)కు వ్యతిరేకంగా ఉంటే ఏం చేయాలి?'** అని అడిగారు.

దానికి ఆయన: **'నా మాటను వదలీ సహాబీ మాట(తీర్పు)ను తీసుకోండి'** అని అన్నారు. (అల్ఖౌలుల్ ముఫీద్ లిష్షౌకానీ, సిరాతు ముస్తఖీమ్:30-31)

## హజ్రత్ ఇమామ్ షాఫయీ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు:

బైహఖీ మరియు హాకిమ్ అనే హదీసు గ్రంథాలలో హజ్రత్ ఇమామ్ షాఫయీ (రహ్మతుల్లాహి అలైహి) గారు ఆదేశించినట్లు ఇలా ప్రచురించారు:

**(إذا صح الحديث فهو مذهبي)**[ ذكره ابن عابدين في الحاشية 63/10].

**"ఏ హదీసు సహీహ్ (ప్రామాణికమైనదో) అయి ఉంటుందో అదే నా (నా మార్గం పద్ధతి) మజ్హబు."** (ఇబ్నే ఆబిదీన్10/63, సిరాతు ముస్తఖీమ్:32)

మరోకచోట ఇలా తెలియజేసారు:

**(أرأيتم كلامي يخالف الحديث فاعملوا بالحديث واضربوا كلامي الحائط )** [اليواقيت والجواهر 96/2]

**"నా మాట సహీహ్ హదీస్‌కు వ్యతిరేకంగా ఉంటే, మీరు ఆ హదీస్ ప్రాకారమే అనుసరించండి, నా మాటను గోడకు విసరి కొట్టండి."**

(అల్యవాఖీత్ వల్ జవాహిర్: 2/96, సిరాతు ముస్తఖీమ్:32)

## హజ్రత్ ఇమామ్ మాలిక్ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు:

హజ్రత్ అబ్దుల్ వహాబ్ షారానీ(రహ్మతుల్లాహి అలైహి) ఒక పుస్తకంలో ఇమామ్ మాలిక్(రహ్మతుల్లాహి అలైహి) ఆదేశించినట్లు ఇలా ప్రచురించారు:

**(ما من أحد إلا ماخوذ من كلامه ومردود عليه إلا رسول الله صلى الله عليه وسلم-)** [اليواقيت والجواهر 96/2]

**"ప్రవక్త ముహమ్మద్** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **మాట తప్ప, ఇతరుల ఎవరి మాటనైనా అంగీకరించే మరియు తిరస్కరించే అధికారం ఉంది."**

(అల్యవాఖీత్ వల్ జవాహిర్: 2/96, సిరాతు ముస్తఖీమ్:31)

మరొక చోట ఇలా తెలియజేసారు:

**(إنما أنا بشر أخطئ وأصيب فانظروا في رأيي فكل ما وافق الكتاب والسنة فخذوه وكل ما لم يوافق الكتاب والسنة فاتركوه)**[ ذكره ابن حزم في أصول الأحكام 149/6]

''నేను కూడా ఒక మనిషిని (ధర్మ విషయాలలో) నాతోను (ధర్మ తీర్పులో) పొరపాటు జరగవచ్చు, మరియు జరగకపోవచ్చు. కనుక మీరు నా (అభిప్రాయాన్ని) తీర్పును చూడండి, అది గనుక ఖుర్ఆన్, హదీస్ ప్రకారం ఉంటే, దానిని మీరు తీసుకోండి. మరియు ఏ తీర్పులైతే ఖుర్ఆన్, హదీస్‌లకు వ్యతిరేకంగా ఉంటాయో, వాటిని వదలేయండి.''

(ఉసూలుల్ అహ్కామ్: 6/149-అల్ ఇఖాజ్, సిరాతు ముస్తఖీమ్:31-32)

## హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హమ్బల్ (రహ్మతుల్లాహి అలైహి) తీర్పు:

హజ్రత్ ఇమామ్ అహ్మద్ బిన్ హమ్బల్ (రహ్మతుల్లాహి అలైహి) ఇలా హితబోధ చేసేవారు:

**(لا تقلدني ولا تقلد مالكا ولا الشافعي ولا الأوزاعي ولا الثوري وخذ من حيث أخذوا)**[ ذكره ابن القيم في الإعلام 302/2، والفلاني –في الإيقاظ- 113]

''మీరు నన్ను అనుసరించకండి, మరియు మాలిక్, షాఫయీ, అవ్‌జాయీ, సౌరీ గారిని (ధర్మ విషయాలలో) తఖలీద్ చేయకండి. వారు ఎక్కడి నుండయితే ధర్మ విషయాలను తీసుకునేవారో, అక్కడి (ఖుర్ఆన్ మరియు హదీసుల) నుండే మీరు కూడా తీసుకోండి.''

(అల్ యేలామ్:2/302, అల్ ఇఖాజ్: 113, సిరాతు ముస్తఖీమ్:33)

ఇలా ఇమాములందరు మరియు ప్రజలందరు ఇస్లాం ధర్మాన్ని ఖుర్ఆన్, హదీసులకు అనుగుణంగా అనుసరించేవారు. నాలుగువందల సంవత్సరాల వరుకు ఇమాముల పేర్లతో వర్గాలు ఏర్పడలేదు.

https://teluguislam.net



కనుక హజ్రత్ ఇమామ్ **షాహ్ వలీఅల్లాహ్**ముహద్దిస్ ఢిల్లీ (రహ్మతుల్లాహి అలైహి) గారు **'హుజ్జతుల్లాహిల్ బాలిగా'** గ్రంథంలో ఇలా ప్రచురించారు:

**اعلم أن الناس كانوا قبل المأية الرابعة غير مجتمعين على التقليد الخالص لمذهب واحد.**
**(حجة الله البالغة)**

**''ఇస్లామీయ నాలుగవ శతాబ్దము వరకు ప్రజలు ఒక ప్రత్యేకమైన ఇమామ్ గారికి కట్టుబడి అనుసరించలేదు.''**

**అంటే; ధర్మ జ్ఞానం కలిగిన ఇమామ్ గారు ఎవరైనప్పటికీ ఖుర్ఆన్ మరియు హదీస్ మేరకు ఎవరి తీర్పు అనుకూలమైనదిగా ఉంటుందో, వారి తీర్పునే ప్రజలందరూ అనుసరించేవారు. ఒక ప్రత్యేకమైన ఇమామ్ గారి మాట (తీర్పు)కు కట్టుబడి ఉండేవారు కాదు. మరియు నాలుగు శతాబ్దాల (ప్రాచీన పుణ్యాత్ముల) కాలం వరకు ఇమాముల పేర్లతో వర్గీకరణ కూడా జరగలేదు.**

కనుక హజ్రత్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ మక్కీ హనఫీ (రహ్మతుల్లాహి అలైహి) ఇలా ప్రవచించారు:

**''అల్లాహ్ తన దాసులలో ఎవరికీ హనిఫీ లేక మాలికీ లేక షాఫయీ లేక హమ్బలీ వర్గీయులుగా ఉండాలనీ ఆదేశించలేదు. కాని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు తెచ్చిన 'షరీఅత్'కు కట్టుబడి ఉండాలనీ విధిగావించాడు''** (అల్ ఖౌలుస్‌సదీద్ ఫీ బాజి మసాయిలిల్ ఇజ్‌తిహాద్ వత్‌తఖ్లీద్, బరాతేఅహ్‌లేహదీస్ ఉర్దు :46)

నాలుగు ఇమాముల అదేశాల మేరకు మరియు ఇతర ధర్మ పండితుల తీర్పు మేరకు ఏదోఒక్క ఇమామ్ గారి మార్గాన్ని ఎన్నుకొని వర్గాలుగా చీలిపోయి, ఆ వర్గాలకే కట్టుబడి ఉండటం ఇస్లాం ధర్మ విధానం కాదు అన్న

విషయం స్పష్టమైనది. ఖుర్‌ఆన్ మరియు ప్రమాణికమైన హదీసులకే కట్టుబడి అనుసరించవలసిందిగా ఇమాములందరూ తాకీదు చేసారు.

కనుక ఎవరైతే ఖుర్‌ఆన్ మరియు ప్రామాణిక హదీసులకు కట్టుబడి, ముహాజిర్ల, అన్సారుల మరియు తాబయీన్ల, తబే తాబయీన్ల, ఇంకా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సాంప్రదాయాన్ని ఖచ్చితంగా అనుసరించి ప్రాచీన పుణ్యాత్ముల **(సలఫుస్ సాలిహీన్)** అడుగుజాడల్లో నడుచుకుంటారో వారే రుజు మార్గాన్ని పొందినవారు మరియు ఆ మార్గాన్నే **'అహ్‌లుస్‌సున్నత్ వల్ జమాఅత్'** మార్గం అని అంటారు.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَن يُشَاقِقِ ٱلرَّسُولَ مِنۢ بَعۡدِ مَا تَبَيَّنَ لَهُ ٱلۡهُدَىٰ وَيَتَّبِعۡ غَيۡرَ سَبِيلِ ٱلۡمُؤۡمِنِينَ نُوَلِّهِۦ مَا تَوَلَّىٰ وَنُصۡلِهِۦ جَهَنَّمَۖ وَسَآءَتۡ مَصِيرًا ﴿١١٥﴾ ﴾ النساء: ١١٥.

**"మరియు తనకు సన్మార్గం స్పష్టంగా తెలిసిన పిదప కూడా, ఎవడు ప్రవక్తకు వ్యతిరేకంగా పోయి విశ్వాసుల మార్గం గాక వేరే మార్గాన్ని అనుసరిస్తాడో! అతడు అవలంభించిన త్రోవ వైపునకే, అతనిని మరల్చుతాము మరియు వానిని నరకంలో కాల్చుతాము మరియు అది ఎంత చెడ్డ గమ్యస్థానం."** (సూరతున్ నిసా:115)

# 5-తఖ్లీద్( అనుసరణ ) వాస్తవికత

ముస్లిం ప్రజలందరు చదువుకున్నవారు లేరు, కనుక ఏదోఒక ఇమామ్ గారిని **'తఖ్లీద్'** పాటించడం అనేది ధర్మంలోని అనివార్యమైన విషయంగా కొంత మంది ప్రజలు అభిప్రాయపడుతారు. మరియు ఖుర్ఆన్, హదీసులను ప్రతి ఒక్కరు చదవుకున్నవారు కాదు? అలాంటప్పుడు **'తఖ్లీద్'** తప్పనిసరి కదా? అని కొందరు ప్రశ్నిస్తారు. దానికి జవాబుగా ధర్మ గరువులు **'తఖ్లీద్'** అనే విషయానికి నాలుగు విధాలుగా విభజించారు.

**1-వాజిబు:** ప్రజలు ఒక ప్రముఖ ధర్మగురువును ఖుర్ఆన్, హదీసుల ప్రకారం తీర్పునిచ్చేవారిని ఎన్నుకోవాలి. తరువాత ప్రతి విషయంలో ధర్మ తీర్పును వారితో కోరవచ్చును. ఖుర్ఆన్, హదీసులకు అనుగుణంగా తీర్పు ఉంటే సరే. ఒక వేళ వారి తీర్పు ఖుర్ఆన్, హదీసులకు అనుగుణంగా లేదని తెలిస్తే, ఇతర ధర్మ గురువులను సంప్రదించాలి, తరువాత ఆ గురువులు ఖుర్ఆన్, హదీసులకు అనుగుణంగా తీర్పునిస్తే దానిపై అమలు చెయ్యాలి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**''ఫస్అలూ అహ్లజ్ జిక్రి ఇన్కున్తుమ్ లా తాలమూన్''**

(ఒక వేళ మీకు తెలియకపోతే (గ్రంథ)జ్ఞానం కలవారిని అడిగి తెలుసుకోండి).

(సూరతున్ నహ్లా:43)

**2-ముబాహ్:** ఒకే ఇమామ్ గారి **'తఖ్లీద్'** చెయ్యాలి. కాని అది ఇస్లాం ధర్మ ఆదేశంగా భావించకూడదు. మరియు తను అనుసరించే ఇమామ్ గారి తీర్పుకంటే, మరోక ఇమామ్ తీర్పు ఖుర్ఆన్, హదీసుల తీర్పుకు అనుగుణంగా ఉన్నందున ఇతర ఇమామ్ గారి తీర్పు ప్రకారం అమలు

https://teluguislam.net



చేయడం ధర్మంగానే భావించాలి. మరియు ఎవరైనా తన ఇమామ్ తీర్పును వదలీ, వేరే ఇమామ్ గారి తీర్పుకు అనుగుణంగా అమలు చేస్తే వారిని తప్పుగా భావించకూడదు.

**3-హరామ్ మరియు బిద్అత్:** ఒక ప్రత్యేకమైన ఇమామ్ గారిని మాత్రమే **'తఖ్లీద్'** చేయడం తప్పనిసరి అని భావించడం నిషిద్ధం.

**4'తఖ్లీదే షిర్క్:** ఒక వ్యక్తి ఒక ఇమామ్ గారి తీర్పును తీసుకున్న తరువాత ఆ తీర్పు ఖుర్ఆన్ మరియు హదీసుకు విరుద్ధం అని తెలిసి కూడా ఇమామ్ గారి తీర్పుకు కట్టుబడి అనుసరించడం. లేక ఖుర్ఆన్ మరియు హదీసు అర్థాలనే మార్చుకొని, తమ ఇమామ్ తీర్పునే సమర్ధించుకోవటం అనేది **'తఖ్లీదే షిర్క్'** అవుతుంది.

(సీరాతే ముస్తఖీమ్:36, హజ్రత్ మౌలానా అబ్దుర్ రహ్మాన్ ఖాస్మీ )

**'తఖ్లీదే షిర్క్'** విధానానికి బరేలీయులు, దేవ్బందీయులు మరియు 'తబ్లీగ్ జమాఅత్'కు చెందిన ప్రజలు కట్టుబడి ఉంటారు. వారి గురువుల మాట అంటే సత్యాసత్యాలను తెలుసుకోకుండా మూర్ఖంగా నమ్ముతారు. అలాంటి ధోరణి సరికాదని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**''వారికి వారి ప్రభువు వాక్యాల ఆధారంగా బోధపరచినపుడు, వారు గుడ్డివారుగా, చెవిటివారుగా వాటిమీద పడిపోరు.''**

అంటే; దైవోపదేశం పట్ల వారు నిర్లక్ష్యాన్ని, ఉదాసీతను కనబరచరు. పైగా వారు తమ ప్రభువు వాక్యాలను శ్రద్ధగా వింటారు. వాటిపై యోచన చేస్తారు. వాటి ప్రకారం ఆచరిస్తారు.

(సూరతుల్ ఫుర్ఖాన్:73, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు:1573)

https://teluguislam.net



# 6 – వహాబీల వాస్తవికత

ముఖ్యంగా భారత దేశంలో **'తబ్‌లీగ్ జమాఅత్'** ఆరంభ కాలంలో తీవ్రంగా ప్రజల వ్యతిరేకతకు గురికాబడింది. మసీదులలోనికి రానివ్వకుండా అడ్డుకోవడం జరిగింది. మరియు వారిని ప్రజలు **'వహాబీలు'**గా పేర్కొనేవారు. ఈ నాటికి బరేలీయులు **దేవ్‌బందీయుల**ను మరియు **'తబ్‌లీగ్ జమాఅత్'**ను **'వహాబీలు'**గానే పేర్కొంటారు. మరియు వారి వెనుక నిలబడి నమాజు చెయ్యరు. **ఒక వేళ ఎవరైన నమాజు చేసినా తిరిగి ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాలనీ బరేలీ గురువులు ఫత్వాలు జారి చేసారు.**

అలాగే బరేలీయులు **'అహ్'లుల్ హదీసుల'**ను కూడా **'వహాబీలు'**గానే పేర్కొంటారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే? **దేవ్‌బందీయులు** మరియు **'తబ్‌లీగ్ జమాఅత్'** కలిసి **'అహ్'లుల్ హదీసుల'**ను మాత్రమే **'వహాబీలు'**గా పేర్కొంటారు.

## 'వహాబీ' అనే పేరు ఎలా వచ్చింది?

**'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్**(రహ్మతుల్లాహి అలైహి)' గారి జీవిత చరిత్రను క్లుప్తంగా తెలుసుకుంటే మనకు సులభంగా **'వహాబీ'** వాస్తవం తెలుస్తుంది. **'సవూదియ అరేబియా'**లో ఉన్న **'రియాజ్'** అనే మహా నగరం నుండి **'యమామ'** అనే పట్టణం దగ్గర **'ఉయయ్‌నా'** అనే ఊరులో 1115 **హిజ్రి** శకంలో **'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారు జన్మించారు.

https://teluguislam.net



**‘మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)’ తన జీవితపు తొలి దశకంలోనే ఖుర్‌ఆన్ గ్రంథాన్ని కంఠస్తం చేసుకున్నారు. తరువాత ఇస్లామీయ శాస్త్ర అంశాలను తన తండ్రి **‘అబ్దుల్ వహాబ్ సులైమాన్ అత్‌తమీమి**(రహ్మతుల్లాహి అలైహి) గారి వద్దనే నేర్చుకున్నారు. ఆయన తండ్రి మహా ధర్మ గురువు, **ముఫ్తీ** మరియు **‘ఉయయ్‌నా’** పట్టణానికి ఇస్లామీయ న్యాయాధిపతి (ఖాజీ)గా వ్యవహరించేవారు.

## హజ్జ్ యాత్ర మరియు ధర్మజ్ఞాన అధ్యాయనం:

**మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి) గారు 15 లేక 16వ సంవత్సరంలో హజ్జ్ దీక్షను నెరవేర్చుటకు **‘మక్కతుల్ ముకర్రమా’** చేరుకున్నారు. తరువాత అక్కడే కొన్ని సంవత్సరాలు ఉండి పెద్దపెద్ద ముస్లిం విద్వాంసుల వద్ద ఇస్లామీయ విద్యాబోధనలు నేర్చుకున్నారు. తరువాత ‘మదీనా తయ్యిబా’ కు చేరుకొని ముఖ్యంగా **‘అష్షైఖ్ అబ్దుల్లాహ్ బిన్ ఇబ్రాహీం బిన్ సైఫ్** (రహ్మతుల్లాహి అలైహి) మరియు **ముహమ్మద్ హయాత్ సిన్ధీ** (రహ్మతుల్లాహి అలైహి) (అప్పట్లో ‘మదీనా తయ్యిబా’లో నివసించేవారు) గురువుల సహవాసంలో ఉండి ధర్మాన్ని, భక్తిని, ఖుర్‌ఆన్, హదీసుల విధ్యను పొందారు. తరువాత ఇరాఖ్ దేశానికి పోయి **‘బసరా’**లో **‘అష్షైఖ్ ముహమ్మద్ అల్ మజ్మూయీ** (రహ్మతుల్లాహి అలైహి)’ వద్ద ఖుర్‌ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల వెలుగులో ధర్మాన్ని అభ్యసించారు. ఇంకా అక్కడ అనేక ధర్మ గురువుల వద్ద నుండి ఇస్లామీయ విధ్యను గ్రహించారు.

https://teluguislam.net



## ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారి కాలంలో ముస్లిముల ధర్మ స్థితి:

ఆ కాలంలో ఇస్లాం పేరుతో అనేక వర్గాలు విస్తరించియున్నవి. ప్రజలు ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల అనుసరణకు దూరమైపోయి, తమ తమ వర్గాలకు అనుగుణంగా అనుసరించేవారు. **షియా వర్గీయులు** తప్పుడు విషయాలను ధర్మపరంగా ప్రపంచమంతా ప్రచారం చేసారు. ఔలియాల పేర్లతో దర్గాలను నిర్మించి వాటిని ఆరాధించేవారు. అనేక మంది ప్రజలు తౌహీద్ మరియు సున్నత్ ఆచారాలకు దూరమైపోయి బహుదైవారాధకులుగా మారిపోయారు.

నాలుగు ఇమాముల పేర్లు చెప్పుకొని ఖుర్ఆన్ మరియు నిజమైన హదీసులకు వ్యతిరేకంగా అనుసరించేవారు. **'పీర్'** మరియు **'ముర్షద్'**ల వలలో చిక్కుకొని వారి వెంట ప్రజలు సన్యాసులుగా తిరిగేవారు. మరియు మూఢ నమ్మకాలకు గురికాబడి, నిజమైన **'అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్'** వారి విశ్వాసాలకు, అనుసరణకు దూరమైపోయారు.

ఆయన కాలంలో అనేక ధర్మ గురువులు కూడా **'అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్'** వర్గానికి కట్టుబడి ఉండేవారు, కాని వివిధ దేశాలలో తమకు అందుబాటులో ఉన్న ప్రజలకు వారు బోధించుకునేవారు. కాని ఒక విప్లవాత్మకంగా **షిర్క్** మరియు **బిద్అత్**ను నిరోధించకలేక పోయేవారు.

## దావత్ వతబ్‌లీగ్ (ధర్మ బోధన) మరియు కష్టాలు:

నిజమైన **'అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్'** విశ్వాసాలకు అనుగుణంగా ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల వెలుగులో ప్రజా విశ్వాసాన్ని

https://teluguislam.net



ప్రక్షాళన చేయాలనే సంకల్పంతో **'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి) గారు బలమైన ప్రచారాన్ని మొదలపెట్టారు. ఆ కోణంలోనే అనేక మంది **'బిద్అతీ గురువుల'**తో ఆయన సంభాషణలు జరిపేవారు.  ఆ కాలంలో అనేక రకాలుగా విస్తరించిన **'షిర్క్** మరియు **బిద్అత్'** కార్యాలను ఎత్తి చూపి వాటిని నిరోధించే ప్రయత్నం ముమ్మరం చేసారు.

కాని అక్కడి ప్రజలు అనేక రకాలుగా వారి ప్రచారాన్ని అడ్డుకోవడం ప్రారంభించారు. ఆయనకు వ్యతిరేకంగా వివిధ కష్టాలను, ఆటంకాలను కలుగజేసారు. దాని కారణంగా ఎక్కువ రోజులు అక్కడ నివసించలేక పోయారు. చివరికి **మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)గారు **సిరియా దేశానికి** వలస పోవాలని నిర్ణయించుకున్నారు. కాని ఆ సమయంలో ఆయన వద్ద ఆర్థిక స్థోమత లేని కారణంగా **'జుబైర్'** పట్టణం గుండా **'సవూదియా అరేబియా'** లో ఉన్న **'అహ్సా'** పట్టణానికి చేరుకున్నారు.

తరువాత 1140హిజ్రి శకంలో **'హురైమిలా'** పట్టణానికి వచ్చారు. ఆ పట్టణంలో **'అబీద్'**(దాసులు) అనబడే ఆదివాసులు ఉండేవారు, వారు మూర్ఖులు, గజదొంగలు, మరియు అమాయక ప్రజలను హతమార్చే దుర్మార్గులు. **మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మాతు ల్లాహి అలైహి) గారు వారి ప్రవర్తనను చూసి సహించలేక, ఆ పట్టణములో జరిగే ఆరాచకలను సహించలేక, వాటిని నిరోధించే సర్వ ప్రయత్నాలు చేసారు. చివరకు ఆ ప్రాంతం నాయకుడి దృష్టికి తీసుకుపోయేవారు. మరియు అక్కడి మంత్రులను కలిసి జరిగే అన్యాయాలను ఎత్తి చూపేవారు. ఎలాగైనా

https://teluguislam.net



వారి అరాచకాలను, దౌరజన్యాలను అడ్డుకోవలసిందిగా మొరపెట్టు కునేవారు. అంతే కాకుండా వారిని బంధించి కఠినంగా శిక్షించాలని కోరేవారు.

ఆ విషయాన్ని గమనించిన **'అబీద్'** అనే ఆదివాసులు **మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి) గారికి పూర్తిగా వ్యతిరేకులయ్యారు. చివరికి ఆయనను హతమార్చడానికి కుట్ర పూనుకున్నారు. కాని అల్లాహ్ కరుణతో **'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారు ఆ కుట్రను తెలుసుకున్న వెంటనే ఆ పట్టణాన్ని వదలి సొంత ఊరు **'ఉయయ్‌నా'**కు తిరిగి వచ్చేసారు.

అప్పట్లో **'సవూదియా అరేబియా'** చిన్నచిన్న రాజ్యాలుగా విభజించబడి యున్న రాజ్యాలు. కనుక **'ఉయయ్‌నా'** పట్టణానికి రాజు **'ఉస్మాన్ బిన్ హమద్ బిన్ మామర్'** అనేవారు ఉండేవారు. **మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి) గారి కృషిని స్వాగతించారు. మరియు ఆయన చేపట్టిన **'దావత్ వ తబ్లీగ్'** పుణ్యకార్యానికి పూర్తిగా స్వేచ్ఛను ఇచ్చారు. దాని కారణంగా ఆయన తమ ప్రసంగాలతో **తౌహీద్ మరియు షిర్క్, బిద్‌అత్** గురించి ప్రజలను జ్ఞానవంతులు చేసేవారు. ప్రవక్తలు వచ్చిన అసలైన లక్ష్యాన్ని తెలియజేసేవారు. **కాని దురదృష్టకరమ్మైన విషయం ఏమంటే? అక్కడి ప్రజలు 'జైద్‌బిన్ అల్ ఖత్తాబ్**(రదియల్లాహు అన్హు) **' గోరిపై గుంబద్లు నిర్మించి, అనేక రకాల షిర్క్ మరియ బిద్‌అత్ కర్యాకలాపాలు జరిపేవారు.**

**షిర్క్ అన్నది ఒక క్షమించబడని నేరం.** దాని నుండి ముస్లిం ప్రజలను రక్షించాలనీ **'ఉయయ్‌నా'** రాజు **'ఉస్మాన్ బిన్ హమద్ బిన్ మామర్'**

https://teluguislam.net



గారితో అభిప్రాయం వ్యక్తం చేసారు. మరియు గుంబద్‌ను తొలగించి, సమాధిని నేలమట్టం చేయడం ప్రవక్త(సల్లల్లాహు అలైహి వ సల్లం) సాంప్రదాయం అని, హజ్రత్ అలి(రదియల్లాహు అన్హు) గారిని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అప్పగించిన విషయాన్ని గుర్తు చేయించారు:

**''ప్రతి (ఆరాధ్య)విగ్రహాన్ని పగలగొట్టు మరియు ప్రతి ఎత్తుగా ఉన్న సమాధిని నేలమట్టం చెయ్యి''** (ముస్లిం:1609).

చివరికి ఆ రాజు గారు ఆరువందల సైన్యంతో మరియు **'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'** (రహ్మతుల్లాహి అలైహి) గారు కలిసి సమాధిని నేలమట్టం చేసే పుణ్యకార్యాన్ని ప్రారంభించారు. ఎందుకంటే? ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియజేసారు:

''ఎవరైతే ఇస్లాం యొక్క ఒక మంచి ఆచారాన్ని (సున్నతును) జారిజేసి దానిని నెరవేరుస్తారో వారికి పుణ్యం లభిస్తుంది. దాని చూసి ఇతరులు అనుసరించిన పుణ్యానికి సమానమైన పుణ్యం కూడా వారికి లభిస్తుంది. అయినా ఇతరుల పుణ్యం నుండి రవ్వంత కూడా తగ్గించడం జరగదు.

ఎవరైతే ఒక చెడ్డ ఆచారాన్ని (ధర్మంలో లేని ఆచారాలను) జారిజేసి దానిని నెరవేరుస్తారో వారు దాని పాపాన్ని మోస్తారు. దానిని చూసి ఇతరులు అనుసరించినవారు పొందే పాపానికి సమానమైన పాపం కూడా వారికి లభిస్తుంది. అయినా ఇతరులు చేసిన పాపాన్ని రవ్వంత కూడా తగ్గించడం జరగదు.'' (సహీహ్ ఇబ్ను మాజా: 168)

ఆ తరువాత ప్రజలలో విస్తరించి ఉన్న తప్పుడు ఆచారాలు, షిర్క్ మరియు బిదఅత్ కార్యాలు, ఒక ముస్లిం విశ్వాసానికి మరియు పరలోక విజయానికి

https://teluguislam.net



నష్టం కలిగించే వాస్తవికతను తెలియజేసారు. తౌహీద్ మరియు నిజమైన సున్నతులను ప్రచారం చేసారు. వాటి విశిష్ఠత గురించి వాటి లాభాల గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. **'మక్కా** మరియు **మదీనా'** ధర్మ గురువులకు, **యమన్** మరియు **ఇరాఖ్** గురువులను నిజమైన తౌహీద్ మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) సాంప్రదాయానికి అనుగుణంగా జీవితాలను సరిదిద్దుకోవాలిని ప్రోత్సాహించి లేఖలు వ్రాసారు. మరియు ఇమాముల వర్గాలకు అతీతంగా ఉండి, ఖుర్అన్ మరియు ప్రామాణికమైన అదీసులకు అనుగుణంగా బోధించవలెనని కోరేవారు. అలాగే అనేక ముస్లిం దేశాల పరిపాలకులకు కూడా **షిర్క్** మరియు **బిద్అత్** కార్యాలను వదలి, నిజ ధర్మాన్ని బోధించవలసినదిగా లేఖలు వ్రాసేవారు.

దాని వలన అనేక మంది ప్రజలు ఆయనకు వ్యతిరేకులయ్యారు. ప్రజల వ్యతిరేకతను చూసి కొంత మంది పరిపాలకులు కూడా భయంకరమైన వ్యతిరేకతను ఆయన పట్ల కనబరిచారు. **చివరికి 'అహ్సా' పరిపాలకుడు 'సులైమాన్ బిన్ అరైఅర్ అల్ ఖాలిదీ' పై అక్కడి ప్రజలు ఒత్తిడి తెచ్చి 'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'** (రహ్మతుల్లాహి అలైహి)**గారిని వెంటనే చంపవలసిందిగా ఆ రాజును కోరారు. ఆ తరువాత అతను 'ఉయయ్నా' రాజుతో సంప్రదింపులు జరిపి 'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్' గారిని చంపవలసిందిగా కోరాడు. కాని 'ఉయయ్నా' రాజు ధర్మ బోధ పవిత్రతను గమనించి ఆయనను చంపకుండా తన రాజ్యాన్ని వదలి పోవాలని కోరారు.ఆ తరువాత 'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్' 'దర్యియహ్' పట్టణానికి వలస పోయారు.**

https://teluguislam.net



## 'దర్‌యిుయహ్' రాజు గారి ఆహ్వానం మరియు జిహాద్:

**'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'** (రహ్మతుల్లాహి అలైహి)గారు **'దర్‌యిుయహ్'** పట్టణానికి చేరుకున్న తరువాత **'అష్షేఖ్ ముహమ్మద్ బిన్ సువైలిమ్ అల్ అరైని'** ఇంట్లో ఉండేవారు. కొన్ని రోజుల తరువాత ఆయన అక్కడ ఉన్న విషయం రాణి గారికి తెలిసింది. ఆమె దైవభక్తి కలిగిన ఒక పుణ్యవతి. కనుక ఆమె తన భర్త **'ముహమ్మద్ బిన్ మస్‌వూద్** (రహ్మతుల్లాహి అలైహి)' (ఆ దేశ రాజు) గారికి ఆయన గొప్పతనాన్ని తెలియజేసింది. ఆ తరువాత ఆ రాజు మరియు కొంత మంది ఉత్తమ ధర్మ గురువులు కలిసి **'ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్**(రహ్మతుల్లాహి అలైహి)గారు ఉన్న ఇంటికి పోయి, ఆయనకు పూర్తిగా శాంతి భద్రతలు కలిపిస్తామని తమ ఇంటికి అహ్వానించారు. మరియు రాజ్యంలో నిర్భయంగా **'దావత్ వ తబ్‌లీగ్'** చేయాలంటు కోరినారు. ఆయన కూడా వారి ఆహ్వానాన్ని స్వీకరిస్తూ ఇలా హితబోధ చేసారు: **''ఇది అల్లాహ్ కొరకై చేసే పుణ్యకార్యం మీరు అల్లాహ్ కొరకై ధర్మం విషయంలో సహాయపడితే అల్లాహ్ మీకు సహాయం చేస్తాడు''** తరువాత ఆ రాజు: **''నేను కూడా మీతోపాటు ధర్మ ప్రచార సేవలో మరియు జీహాద్‌లో పాల్గొంటానని''** వాగ్దానం చేసారు. తరువాత ఆయనతో:**''ఎట్టి స్థితిలోను మీరు ఈ దేశాన్ని వదలి పోకూడదు, మంచి జరిగిన లేక చెడు జరిగిన మనతోనే ఉండాలని''** ఒడంబడిక చేసుకున్నారు.

తరువాత **'దర్‌యిుయహ్'** పట్టణంలో ఇస్లామీయ మహాసభలు ముమ్మరంగా ప్రారంభించారు. అరబ్ ముస్లింములు అక్కడికి తండోపతం డాలుగా వచ్చి ధర్మజ్ఞానాన్ని మరియు నిజమైన తౌహీద్, సున్నతులను నేర్చుకునేవారు.

మరియు **'దావత్ వ తబ్లీగ్'** ప్రధాన్యతను, దాని విధానాన్ని తెలుసుకునేవారు. మరియు షిర్క్, బిద్‌అత్ కార్యాలను నిర్మూలించే విధానాలను తెలుసుకొని తిరిగి తమ తమ పట్టణాలకు పోయేవారు. అలా **ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి) గారు అనేక తౌహీద్, సున్నతుల మరియు షిర్క్, బిద్‌అతుల కార్యాల పట్ల వివరంగా తెలియజేస్తూ ధార్మిక గ్రంథాలను రచించారు.

**'రియాద్'** పట్టణం చుట్టుప్రక్కల **'ఉయయ్‌నా, అర్‌ఖా'** మరియు **'మన్‌ఫూహ్'** పట్టణాలు ఉన్నాయి. అక్కడ టర్కీ రాజుల ద్వారా నిర్మించబడిన సమాధుల గోపురాలను, ఎత్తుగా నిర్మించబడిన సమాధులను మరియు ధర్మ విరుద్ధంగా పూజింపబడే ఆరాధ్య నిలయాలను పూర్తిగా తొలగించారు. మరియు ప్రజల హృదాయాలలో కూరుకుపోయిన మూఢ విశ్వాసాలను, సమాజంలో ధర్మం పేరుతో వ్యాపించిన బిద్‌అత్ కార్యాలను నిర్మూలించే పనిని చేపట్టారు. మరియు అనేక చెడు కార్యాలను తమ ఉపన్యాసాలతో, రచనలతో మరియు జిహాద్ ద్వారా అధర్మాన్ని నశింప జేసారు. అలాగే భారతదేశం, ఇండోనేషియ, అఫ్ఘానిస్తాన్, ఆఫ్రికా, మొరాకో, మస్ర్, సిరియాలలో ఉన్న ధర్మ గురువులతో ఉత్తరాల ద్వారా ఖుర్‌ఆన్ మరియు హదీసుల యొక్క ఆధారాలను ఎత్తిచూపుతూ నిజమైన ధర్మాన్ని బలపరిచేవారు. షిర్క్ మరియు బిద్‌అత్ కార్యాల నష్టాల గురించి బోధించేవారు.

ఆ విధంగా ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) కాలం నాటి స్వచ్ఛమైన తౌహీద్ ఆచారాన్ని మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) నిజమైన సాంప్రదాయాన్ని పునస్థాపన చేసారు. అలా **'ముహమ్మద్ బిన్**

https://teluguislam.net



**సవూద్** (రహ్మతుల్లాహి అలైహి)' గారు 1158 హ్జ్రి శకంలో మనసా, వాచ, కర్మణ, త్రికరణ శుద్ధితో మద్దతు తెలిపారు. ఆయన ముందు వచ్చే ప్రతి విధమైన కష్టాలను, ఆటంకాలను ఎదుర్కోవాలని జిహాద్‌ను ముమ్మరం చేసారు. ఎందుకంటే? **కొన్ని సార్లు మూర్ఖుల వద్ద జ్ఞానం పనిచేయకపోతే, వివేకులు ఖడ్గాల దార్వా పనిచెప్పి మంచిని, మరియు శాంతిని నెలకోల్పుతారు.** ఆ విధంగా ఆయన చేపట్టిన మహోన్నతమైన కార్యం వల్ల ఈ నాడు మొత్తం **''గల్ఫ్ దేశాల''**లో పూర్తిగా శాంతి, సుఖాలతో జీవించడమే కాకుండా, వారి సమాజంలో విస్తరించిన **షిర్క్** మరియు **బిద్అత్** కార్యాలు కూడా పూర్తిగా తొలిగిపోయినట్లుగానే భావించాలి.

## 'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్' (రహ్మతుల్లాహి అలైహి) మరణం:

1158 హి్జ్రి శకం నుంచి ముహమ్మద్ బిన్ సవూద్ కుటుంబం పూర్తిగా **'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్**(రహ్మతుల్లాహి అలైహి)' మద్దతును తెలుపుకుంటునే వచ్చింది. చివరికి ఆయన 1206 హి్జ్రిశకంలో మరణించారు. ఆ తరువాత ఆయన గారి సంతానం కూడా నిరంతరా యంగా ధర్మ ప్రచారాన్ని చేపట్టింది.

## 'సవూదియా అరేబియా' పరిపాలన:

**'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్**(రహ్మతుల్లాహి అలైహి)' ధర్మ ప్రచారం కారణంగా **'సవూదియ అరేబియా'**లో ఇస్లామీయ సత్యధర్మ స్థాపన జరిగింది. మరియు **'సవూద్ బిన్ అబ్దుల్ అజీజ్ బిన్ ముహమ్మద్** (రహ్మతుల్లాహి అలైహి)' గారి జీహాద్ కారణంగా, చిన్నచిన్న దేశాల పరిపాలనను అంతం చేయడం జరిగింది. మరియు **మక్కా, మదీనా, తాయిఫ్** వంటి

https://teluguislam.net



ముఖ్యమైన దివ్యపట్టణాలను స్వాధినం చేసుకొని **'సవూదియా ఆరేబియా'**ను ఒక మహా బలమైన దేశంగా తీర్చి దిద్దారు. ఇప్పుడు మన ముందున్న **'సవూదియా అరేబియా' ఒక స్వచ్ఛమైన ఇస్లామీయ ధర్మ పరిపాలన దేశంగా మరియు ప్రపంచ ముస్లిములందరు తమ ఇస్లాం ధర్మం పట్ల గర్వపడేలా, అల్లాహ్ కృప తరువాత 'అష్షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ అత్తమీమి అన్నజ్దీ' మరియు 'సవూద్ బిన్ అబ్దుల్ అజీజ్ బిన్ ముహమ్మద్ (రహ్మతుల్లాహి అలైహి) గారి మహోన్నతమైన కృషి ప్రతిఫలితమేననీ మనం భావించక తప్పదు.** (సీరతు షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహ్హాబ్, రచన: షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్(ర.హ)

ఓ అల్లాహ్! వారి సేవలను స్వీకరించి, వారికి తన వద్ద ఉన్నత స్థానాలు ప్రసాదించు. సవూదియా ఆరేబియాపై శత్రువుల ఛాయ పడకుండా కాపాడు, నీవు ఇష్టపడే దాసులను మాత్రమే ఆ దేశానికి నాయకులుగా నియమించు, ఆమీన్.

https://teluguislam.net



# 7- 'వహాబీ' అనే బిరుదు ఎందుకు వచ్చింది?

అధర్మ రీతిలో సమాధులను పటిష్టవంతం చేసి, ఆరాధించే మార్గభ్రష్టులకు సమాధులను నేలమట్టం చేయడం జీర్ణం కాలేదు. మరియు పటిష్టవంతంగా ఉన్న సమాధులను, వాటిపై ఉన్న గోపురాలను నేలమట్టం చేయడం వంటి కార్యాలను వారు అగౌరవ పరుస్తున్నట్లుగా భావించారు. మరియు ఔలియాల 'మహిమల'ను తిరస్కరించేవారని భావించారు. మరియు పుణ్యాత్ములను కించపరిచిన్నట్లుగా అనుకునేవారు. ఎవరైతే నాలుగు వర్గాలను, వారి విధేయతను గుడ్డిగా అనుసరించడమే ధర్మంగా భావించే వారో, వారు కూడా ఇమాములను ధిక్కరించి అగౌరవ పరిచినట్లుగా భావించారు. మరియు షియా వర్గీయులు మహా శత్రువులుగా మారిపోయారు. ఎందుకంటే? వారే అతి ఎక్కువగా సమాధులను నిర్మించి ఆరాధించేవారు. మరియు వారి అడుగుజాడల్లో నడుచుకునే కొంతమంది సూఫీలు మరియు వారి వర్గీయులు ఔలియాల పేరున సమాధులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానంతో అనేక షిర్క్, బిద్అత్ కార్యాకలాపాలు నిర్వహించుకునేవారు. కనుక **'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారికి విరుద్ధంగా 'కుఫ్ర్' ఫత్వాలు జారి చేసారు. సమాధుల వద్ద కూర్చుని సొమ్మును కూడ బెట్టుకునేవారు ఆ ఫత్వాలను ప్రపంచమంతా ప్రచారం చేసారు. ఇలా వివిధ కారణాల వలన అనేక మంది ప్రజలు భయంకరమైన వ్యతిరేకతను ఆయన పట్ల కనబరిచారు. మరియు చుట్టు ప్రక్కల దేశాలలో ఉన్న మార్గభ్రష్టులు కూడా లేనిపోని పుకార్లు

https://teluguislam.net



లేవనెత్తారు. చివరికి ఆయన **'అహ్లుస్సున్నత్ వల్ జమాఅత్'**కు వ్యతిరేకులు అని తప్పుడు ప్రచారం చేసారు.

దేవ్‌బందీయులకు చెందిన ఒక గురువు **మౌలానా హుసైన్ అహ్మద్ మదనీ** (రహ్మతుల్లాహి అలైహి) గారు మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారిపై మొదట్లో తప్పుడు కథనాలు కల్పించి, ఒక అధర్మ వ్యక్తిగా భావించారు, ఆయనకు వ్యతిరేకంగా **(అష్షిహాబ్ అస్సాఖిబ్)** పేరుతో ఒక పుస్తకాన్ని కూడా రచించారు. తరువాత అదే వ్యక్తి 1955వ సంవత్సరంలో **''జమీయతుల్ ఉలమాయే హింద్''** తరఫున ఆధిపత్యం వహిస్తూ **'సవూద్ బిన్ అబ్దుల్ అజీజ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారు భారత దేశానికి వచ్చినప్పుడు **'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారి గురించి మరియు ఆయన చేపట్టిన ధర్మ సంస్కార విధానాలు ఎంతో అద్భుతమైనవని ప్రశంశలు కురిపించి, మొమెంటో సమర్పించారు.

**''మౌలానా రషీద్ అహ్మద్ గంగోహి''** గారితో ''మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'' గారి గురించి ప్రశ్నించినపుడు ఇలా సమాధానమిచ్చారు: **''మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'' గారిని అనుసరించేవారు వహాబీలు. మరియు వారి విశ్వాసాలు ధర్మ పరంగా ఉత్తమమైనవి.''**

**మరియు మౌలానా మన్‌జూర్ నౌమానీ** (రహ్మతుల్లాహి అలైహి) గారు అరబీ, ఉర్దూ భాషలలో ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారితో దేవ్‌బందీయులకు మరియు వారికి ఉన్న ధార్మిక సంబంధం మరియు ఆత్మీయత సంబంధం గురించి రచనలు చేసారు. (తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి: 36-37. ముద్రణ- దారుల్ కితాబ్ న్యూ ఢిల్లి).

https://teluguislam.net



మరియు **మౌలానా అబుల్ హసన్ అలీ నద్వీ**(రహ్మతుల్లాహి అలైహి) గారు **''సీరతు అబ్దుల్ వహాబ్''** పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. మరియు ఆ పుస్తకాన్ని **''దారుల్ ఉలూమ్ నద్వతుల్ ఉలామా'** సిలేబస్ పుస్తకాలలో ఒక ముఖ్య పుస్తకంగా ఉంది.

తబ్లీగ్ జమాఅత్‌కు చెందిన మహా గురువు చనిపోయిన తరువాత మౌలానా మన్‌జూర్ నౌమానీ(రహ్మతుల్లాహి అలైహి) గారు హజ్రత్ మౌలానా జక్రియా (రహ్మతుల్లాహి అలైహి) గారికి ''మర్కజ్ నిజాముద్దీన్''లో బస చేయవలసిందిగా కోరారు. **మేము కఠినమ్మైన వహాబీలు మనకు ''హజ్రత్ జీ''గారి సమాధి వలన ఎలాంటి ఆకర్షణ లేదు'' అని చెప్పగా, హజ్రత్ జక్రియా (రహ్మతుల్లాహి అలైహి) గారు: ''నేను మీ కంటే పెద్ద వహాబీనే, ఆయన సమాధి ఇక్కడ ఉన్నందునా, మనం ఇక్కడికి రావలసిన అక్కర లేదు''** అని అన్నారు. (తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి:34-35. ముద్రణ - దారుల్ కితాబ్ న్యూ ఢిల్లి).

కనుక ఒక హనఫీ దేవ్‌బందీ గురువు: **''మౌలానా ఖలీల్ అహ్మద్ సహరన్ పూరి''** గారు **''వహాబీ''** అనే పేరు సమాజంలో విస్తరించిన విషయాన్ని ఇలా తెలియజేసారు: **నిజానికి భారత దేశంలో నాలుగు ఇమాములను విధిగా 'తఖ్లీద్' పాటించనివారిని 'వహాబీలు' అని పేర్కొనేవారు.**

తరువాత అదే పదాన్ని ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) నిజమ్మైన సాంప్రదాయాలకు అనుగుణంగా అనుసరించేవారిని, సమాధుల వద్ద సజ్దాలు, ప్రదక్షణలు చేయకూడదని వారించేవారిని మరియు బిద్అత్ కార్యాలను, సమాజంలో విస్తారణ చెందిన అధర్మ ఆచారాలను తప్పుగా భావించేవారిని **''వహాబీలు''** గా పేర్కొంటున్నారు. అంతే కాకుండా ఎవరైతే

https://teluguislam.net



**భారత దేశంలో ''వడ్డీ''ని** నిషేధిస్తారో వారిని కూడా **''వహాబీలు''గా** పేర్కొంటున్నారు. అలా ఆ పదాన్ని మనకు విరుద్ధంగా ఒక **''బూతు''** పదంలా **''వహాబీలు''** అని అంటున్నారు.

కనుక భారతదేశంలో **ఎవరైనా ఒక వ్యక్తిని ''వహాబీ'' అని అంటే! అతను మార్గం తప్పిన వ్యక్తి అని అర్థం కాదు. కాని అతను ''సున్నీ హనఫీ'' మరియు సున్నతులకు అనుగుణంగా అనుసరించేవాడిగా, 'బిద్అత్'లకు దూరంగా ఉండేవాడిగా మరియు భయభక్తితో జీవించేవాడిగా భావించాలి.**

(అల్ ముహన్నద్ అలల్ ముఫన్నద్: 1-2వ ప్రశ్నలకు జవాబు)

ప్రస్తుత కాలంలో కూడా ఎవరైనా షిర్క్ మరియు బిద్అత్ కార్యాలకు వ్యతిరేకంగా ప్రసంగాలు చేసినా, లేక పుస్తకాలు రచించినా, వారిని **''వహాబీలు''** గా పేర్కొంటున్నారు. ఇంకా ఎవరైనా దర్గాలపై 'సజ్దాలు' చేయడం, ఫాతిహాలు చేయడం, కష్టాలలో ఔలియాలను మొరపెట్టు కోవడం వంటి ఆచారాలను 'షిర్క్' మరియు 'బిద్అత్' అని వాదిస్తే వారిని కూడా **''వహాబీలు''** అని అంటారు.

https://teluguislam.net



# 8- ఇస్లాంలో నూతన వర్గాలు

ప్రపంచంలో ఉన్న అనేక మంది ప్రజలు ఇస్లాం ధర్మాన్ని తమ గురువుల పేర్లతో మరియు వారు నివసించిన పట్టణాల పేర్లతో అనేక వర్గాలను విభజించుకున్నారు. వాటిలో: **'ఖాదియానియా, అహ్మదియా, ఖవారిజ్, మోతజిలా, నసీరియా, బహాఇయా, ముర్జిఇయా, అష్అరియా, మాతురీదీయా, దేవ్బందీయా, బరేలియా, సూఫియా'** ఇలా అనేక వర్గాలు ఇస్లాం పేరుపైన విస్తరించి ఉన్నాయని చెప్పుకోవచ్చు.

కనుక ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియజేసారు:

**قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ: افْتَرَقَتْ الْيَهُودُ عَلَى إِحْدَى وَسَبْعِينَ فِرْقَةً، فَوَاحِدَةٌ فِي الْجَنَّةِ وَسَبْعُونَ فِي النَّارِ، وَافْتَرَقَتْ النَّصَارَى عَلَى ثِنْتَيْنِ وَسَبْعِينَ فِرْقَةً فَإِحْدَى وَسَبْعُونَ فِي النَّارِ وَوَاحِدَةٌ فِي الْجَنَّةِ وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَتَفْتَرِقَنَّ أُمَّتِي عَلَى ثَلَاثٍ وَسَبْعِينَ فِرْقَةً وَاحِدَةٌ فِي الْجَنَّةِ وَثِنْتَانِ وَسَبْعُونَ فِي النَّارِ قِيلَ يَا رَسُولَ اللَّهِ مَنْ هُمْ قَالَ الْجَمَاعَةُ- وفي رواية :" ماأنا عليه وأصحابي"** (إبن ماجة: **3992**- السلسلة الصحيحة:**1492 –** ترمذي:**2641**)

**యూదులు** డెబ్బైఒక్క వర్గాలుగా చీలిపోయారు. వారిలో ఒక్క వర్గం స్వర్గానికి పోతుంది. మిగతా డెబ్బై వర్గాలు నరకానికి ఆహుతి చేయబడతాయి.

మరియు **క్రైస్తవులు** డెబ్బైరెండు వర్గాలుగా చీలిపోయారు. వారిలో ఒక్క వర్గం స్వర్గానికి పోతుంది. మిగతా డెబ్బైఒక్క వర్గాలు నరకానికి ఆహుతి చేయబడతాయి.

నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ శక్తివంతుని సాక్షి! ''నిస్సందేహంగా నా (ముహమ్మద్(స) ఉమ్మత్ కూడా డెబ్బైమూడు వర్గాలుగా చీలిపోతారు.

https://teluguislam.net



వారిలో ఒక్కవర్గం మాత్రమే స్వర్గానికి పోతుంది. మిగతా డెబ్భైరెండు వర్గాలు నరకానికి ఆహుతి చేయబడతాయి'' అని అన్నారు.

తరువాత కొంత మంది సహాబాలు: 'ఓ ప్రవక్తా! ఆ ఒక్క వర్గం వారు ఎవరు?'' అని ప్రశ్నించారు.

దానికి ప్రవక్త ముహమ్మద్(స): ''వారు **'జమాఅహ్'** అని అన్నారు. మరియు కొన్ని హదీసులలో **''ఎవరయితే నా మార్గాన్ని మరియు నా సహాబాల మార్గాన్ని యదాతథంగా అనుసరిస్తారో వారే (స్వర్గంలో ప్రవేశిస్తారు)''** అని తెలియజేశారు. (ఇబ్ను మాజా: 3992, సిల్సిలతుస్ సహీహ: 1492, తిర్మిజీ:2641)

## దేవ్‌బందీయులు మరియు బరేలీయులు

భారత దేశంలో **'అహ్లుస్సున్నత్ వల్ జమాఅత్'** పేరుతో రెండు మహా వర్గాలు ఉన్నాయి. వారిలో ప్రతి వర్గం తమను తాము నిజమైన **'అహ్లుస్సున్నత్ వల్ జమాఅత్'** అని పేర్కొంటారు. మరియు ఇరువురు ఇమామ్ **అబూహనీఫా** (రహ్మతుల్లాహి అలైహి) మార్గాన్ని అనుసరించే వర్గీయులుగా చెప్పుకుంటారు. **వారిలో**

### ఒక వర్గం: దేవ్‌బందీయులు. రెండవ వర్గం: బరేలీయులు.

ఆ ఇరు వర్గాలు కలిసి **'సూఫీలు'** అనుసరించే మార్గాలను ఏకగ్రీవంగా అనుసరిస్తారు. కాని **సూఫీల** మార్గాన్ని **దేవ్‌బందీయులు** కొంచెం హద్దులో ఉండి అనుసరిస్తారు. మరియు **బరేలీయులు** పూర్తిగా హద్దుమీరి అనుసరిస్తారు.

https://teluguislam.net



ఇక్కడ మనం **''దేవ్‌బందీయుల మరియు బరేలీయుల''** గురించి చర్చిద్దాము. ఆయా వర్గాలకు చెందిన ప్రజలు తమ మత గురువుల విధానాలకు అనుగుణంగా మరియు ప్రాంతీయ పరమైన విభజనకు గురికాబడి రెండు వర్గాలుగా ఏర్పడినారు. మరియు ఆయా వర్గాల విభేదాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో ఉంటుంది వ్యవహారం.

ఆ రెండు వర్గాలకు చెందిన అత్యధికమైన ప్రజలు తాము **ఇమామ్ అబూ హనీఫా**(రహ్మతుల్లాహి అలైహి) గారి **'ముఖల్లిదీన్'** అని గర్వంగా చెప్పుకుంటారు. మరియు వారిలో కొంత మంది **'దేవ్‌బందీ షాఫయీలు'** మరియు **'బరేలీ షాఫయీలు'** కూడా ఉన్నారు.

**దేవ్‌బందీయులు** మరియు **బరేలీయులు** విశ్వాసాల పరంగా, ప్రాంతాల పరంగా పరస్పర విరుద్ధమైన విశ్వాసాలకు, ఆచారాలకు గురికాబడి ఉన్నారు.

**'దేవ్‌బందీ హనఫీలు'** తమ ఆచారాలను, విధానాలను ప్రపంచంలో వ్యాప్తి చెందుటకు ముస్లిం సమాజానికి చెందిన అమాయకులను, బలహీనులను **'తబ్లీగ్ జమాఅత్'** రూపంలో ప్రచారం చేపట్టారు. తమ కష్టార్జితమైన ధనాన్ని మరియు తమ అమూల్యమైన సమయాన్ని గొప్ప త్యాగంగా భావించి **'ఫీసబీలిల్లాహ్'** అని, ఊరు వాడా, దేశ విదేశాల ప్రయాణాలు చేసి **'దేవ్‌బందీ హనఫీ'** వర్గాన్ని వ్యాపింప చేస్తున్నారు.

**'దేవ్‌బందీ హనఫీ'** వర్గం భారత దేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు శ్రీలంకాలో చాలా వరకు విస్తారణ చెందుతున్నది.

**'బరేలీ హనఫీలు'** తమ ఆచారాలను, విధానాలను ప్రపంచమంతటలో వ్యాప్తి చెందుటకు ఇస్లామీయ విశ్వాస బలహీనులను, మూఢ నమ్మకాలకు గురికాబడిన అమాయక ప్రజలను, ఇస్లామీయ ధర్మ అవగాహన లేని అజ్ఞానులను ఆసరాగా చేసుకొని పుణ్యాత్ముల పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండటమే అసలైన ధర్మం అని నమ్మబలుకుతున్నారు. ఇంకా అల్లాహ్ వద్ద మన విన్నపాలు తొందరగా స్వీకరించబడాలంటే పుణ్యాత్ముల సిఫారసు అనివార్యమైనదని నమ్మించారు. అందుకని ప్రతి ఏట **'అవ్లియాల'** పేర్లతో వారి కరామత్ల(అద్భుతాల) కట్టుకథలు, వారి జీవిత గొప్పతనాలను ఎలుగెత్తి చెప్పుకునే మహా సభలు నిర్వహిస్తారు. మరియు వారి పేరున **'ఉరుస్'** మహా సమ్మేళనలు నిర్వహించి వారిని అల్లాహ్ స్థాయికి పెంచి, నూతన ఆరాధన విధానాలను ప్రజల్లో వ్యాపింప జేస్తారు.

మరియు పాకిస్తాన్‌లో **'తబ్లీగ్ జమాఅత్'** తరహాలో **'మదనీ ఖాఫిలా'** అంటూ ఊరు వాడా, దేశ విదేశాల ప్రయాణాలు చేసి తమ **'బరేలీ హనఫీ'** వర్గాన్ని వ్యాపింప జేస్తున్నారు. దాని కారణంగానే **'బరేలీ హనఫీ'** వర్గీయులు భారత దేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు శ్రీలంకా, లండన్ మరియు ఇతర దేశాలలో చాలా వరకు వ్యాపించి ఉన్నారు.

ఆ రెండు వర్గాల ద్వారా **శ్రీలంకా షాఫయీలు** మరియు **కేరళ షాఫయీలు** మరియు **ఇండోనేషియా షాఫయీలు** కూడా ప్రభావితులయ్యారు.

మరియు ఈ ఇరు వర్గాలు **మార్గభ్రష్టులైన 'తరీఖా నఖ్ష్ బందీయా, తరీఖా చిష్తియా, తరీఖా ఖాద్రీయా, తరీఖా సుహర్‌వర్దీయా' అనే సూఫీల మార్గాలను విధిగా అనుసరిస్తున్నారు. ఒక మాటలో చెప్పాలంటే ఆ రెండు వర్గాలు ఒకే నాణ్యానికి చెందిన రెండు ముఖాలు.**

https://teluguislam.net



ఆ వర్గాలు ప్రతి ధర్మపరమైన విషయంలో ఆయా ఇమామ్ గారి ఆదేశాల మేరకు కట్టుబడి ఉండాలని వారి గట్టి సిద్ధాంతం. మరియు ఒక ముస్లిము ఆ నాలుగు ఇమాములలో నుండి ఏదోఒక్క ఇమామ్‌ను మాత్రమే అనుసరించాలని గట్టిగా వాదిస్తారు. **ఒకవేళ ఆ నలుగురిలో నుండి ఏ ఒక్కరిని అనుసరించకుండా ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల అదేశాలకు అనుగుణంగా కట్టుబడి అనుసరిస్తే, ఆ ఇరు వర్గాల అభిప్రాయం మేరకు వారు మార్గభ్రష్టులు.** అంతేకాదు వారిపట్ల విపరీతమైన వ్యతిరేకత చూపుతారు. చివరకి ఆ రెండు వర్గాలు కలిసి కొన్ని ప్రదేశాలలో ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులకు అనుగుణంగా అనుసరించే **'అహ్లుల్ హదీస్'** వర్గానికి చెందిన మసీదులను కూలద్రోసి, కాల్చివేసిన సంఘటనలను మనం చూస్తునే ఉన్నాము.

https://teluguislam.net



# దేవ్‌బందీయులు మరియు బరేలీయులు

## ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి) వర్గీయులా?:

**దేవ్‌బందీయులు:** యూపి రాష్ట్రంలో ఉన్న ఒక చిన్న పల్లేటూరు **'దేవ్‌బంద్'.** వంద సంవత్సరాల క్రితం ఖాసిం నానోత్వీ అనే ఒక హనఫీ వర్గానికి చెందిన గురువుగారు ఒక గుడిసెలో బాలబడిని ఆరంభించారు. నేడు అది **'హనఫీ'** వర్గానికి చెందిన ఒక విశ్వ విద్యాలయంగా రూపుదిద్దుకున్నది.

ఆ విద్యాలయం హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా(రహ్మతుల్లాహి అలైహి) మౌలిక సిద్ధాంతాల, విశ్వాసాల **(ఏతెఖాద్ మరియు ఉసూల్)**కు కట్టుబడి లేదు. ఎందుకంటే వారు ఇస్లామీయ ద్వితీయ స్థాయి **(ఫురూయి మసాయిల్)**కి చెందిన విషయాలలో మాత్రమే **ఇమామ్ అబూ హనీఫా**(రహ్మతుల్లాహి అలైహి) గారిని అనుసరిస్తారు. మరియు ఇస్లామీయ విశ్వాస మౌలిక సిద్ధాంతాలలో ఇతర ఇమాముల **(అష్అరీ, మాతురూది)** విశ్వాసాలకు కట్టుబడి నడుచుకుంటారు. కనుక వారు **'దేవ్‌బందీ హనఫీ'** వర్గీయులుగా ఆసియా దేశాలలో వ్యాపించి ఉన్నారు.

దేవ్‌బంద్ విద్యాలయానికి చెందిన **ఒక ముఫ్తి హజ్రత్ ఖలీల్ అహ్మద్ సహరన్‌పూరీ** గారిని దేవ్‌బందీయుల సిద్ధాంతాలను గురించి ప్రశ్నించగా ఆయన ఇలా సమాధానం ఇచ్చారు:

''మేము ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి) వర్గానికి చెందిన **'ఫురూయి మసాయిల్'** (ఇస్లామీయ ద్వితీయ స్థాయికి చెందిన విషయాల) మేరకు కట్టుబడి ఉన్నాము.''

https://teluguislam.net



ఇంకా **'ఏతిఖాద్ మరియు ఉసూల్'** (ఇస్లామీయ విశ్వాసం మరియు మౌలిక సిద్ధాంతాల) విషయంలో హజ్రత్ **అబుల్ హసన్ అష్అరీ** (రహ్మతుల్లాహి అలైహి) మరియు హజ్రత్ **అబూ మన్సూర్ అల్ మాతురీదీ** (రహ్మతుల్లాహి అలైహి) మేరకు కట్టుబడి ఉంటాము.

మరియు మేము సూఫీల : **'తరీఖా నఖ్ష్ బందీయా, తరీఖా చిష్తీయా, తరీఖా ఖాద్రీయా, తరీఖా సుహర్వర్దీయా'** శాఖలకు అనుగుణంగా నడుచుకుంటాము. (అల్ ముహన్నద్ అలల్ ముఫన్నద్–మొదటి ప్రశ్నకు జవాబు)

**వారు చెప్పినట్టుగా దేవ్‌బందీయులు పూర్తిగా హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి)గారి వర్గానికి చెందినవారు కారు.** ఎందుకంటే? ఏ వర్గానికైనా మౌలిక సిద్ధాంతాలు అసలైనవి. దేవ్‌బందీయులు **అబూ హనీఫా** (రహ్మతుల్లాహి అలైహి) గారి ఆ మౌలిక సిద్ధాంతాలను విస్మరించి, **'అష్అరీ' మరియు 'మాతురూది' మౌలిక సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నారు. అందు చేత వారు అబూహనీఫా (రహ్మతుల్లాహి అలైహి) గారి వర్గీయులు ఎలా అవుతారు?**

అలాగే **'సూఫీలు' అనుసరించే విధానాలకు కట్టుబడి ఉండేవారు, అబూహనీఫా (రహ్మతుల్లాహి అలైహి) గారి వర్గీయులు ఎలా అవుతారు? అబూహనీఫా**(రహ్మతుల్లాహి అలైహి) సూఫీల మార్గాన్ని ఎన్నడూ అనుసరించలేదు. మరియు ఆయన కాలంలో **'సూఫీల'** వర్గాలు అసలు లేనేలేవు.

కనుక అవంతా **నూతన(బిద్అత్) వర్గాలే తప్ప 'అహ్లుస్సున్నత్ వల్ జమాఅత్'** వర్గానికి చెందినవి కావు.

మరియు కొంత మంది **'దేవ్‌బందీ షాఫయీలు'** అని దేవ్‌బందీయుల బాటను అనుసరించేవారు ఉన్నారు. అంటే వారు **ఇమామ్ షాఫయీ**

(రహ్మతుల్లాహి అలైహి) గారి **'ఫిఖా'** మేరకు కట్టుబడి నడుచుకుంటారు. మరియు ఇతర విషయాలలో దేవ్‌బందీయుల విశ్వాసాలను, ఆచారాలను అనుసరిస్తారు. ఇంకా వారు **'తబ్లీగ్ జమాఅత్'** మరియు **'సూఫీల'** మార్గాలను కూడా అనుసరిస్తారు. అలాంటివారు **'కేరళ'** రాష్ట్రంలో మరియు ఇతర దేశాలలో (శ్రీలంకా, ఇండోనేషియా, మలేషియా వంటి) కూడా ఉన్నారు.

అదే తరహాలో **'బరేలీయులు'** కూడా ఉన్నారు. కాని **'సూఫీల'** వర్గాలను దేవ్‌బందీయులకంటే ఎక్కువగా **'బరేలీయులు'** ప్రాముఖ్యతను ఇస్తారు. మరియు వారి  గురువుల పట్ల, అవ్‌లియాల పట్ల దేవ్‌బందీయుల కంటే ఎక్కువ స్థాయికి పెంచి పొగుడ్తుంటారు. చివరికి తమ గురువులను దేవుని స్థాయికి పెంచి, వారి ద్వారా అనేక అద్భుతాలు జరిగినట్లు కుట్టుకథలు రచించారు. వారి పేర్లతో సమాధులను నిర్మించుకున్నారు. ఆ సమాధులపై సజ్దాలు చేస్తారు. వారికి మొరపెట్టుకుంటారు, వారికి తోచిన రీతిలో ఆరాధన విధానాలు కల్పించుకొని వాటికి అనుగుణంగా నడుచుకుంటారు.

## దేవ్‌బందీయుల మరియు బరేలీయుల విశ్వాసాలు

### ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి)గారి విశ్వాసాలకు విరుద్ధం:

**1-దేవ్‌బందీయులు, బరేలీయులు:** దుఆలో ప్రవక్తల లేక పుణ్యాత్ముల తరఫున (ఫలాంకే తుఫైల్‌సే) దుఆ చేయడం ఉత్తమంగా భావిస్తారు.

**ఇమామ్ అబూహనీఫా**(రహ్మతుల్లాహి అలైహి): దుఆలో ప్రవక్తల లేక పుణ్యాత్ముల తరఫున (ఫలాంకే తుఫైల్‌సే) దుఆ చేయడం **'మక్రూ'** అని తెలియజేసారు.

**2-దేవ్‌బందీయులు, బరేలీయులు:** అల్లాహ్ వ్యక్తిత్వానికి చెందిన గుణాలను యధాతథమైన భావాన్ని వదలి ఇతర అర్థాలను కల్పిస్తారు.

https://teluguislam.net



అంటే; ఖుర్‌ఆన్ మరియు హదీసులలో అల్లాహ్ వ్యక్తిత్వానికి చెందిన కళ్ళు లేక చేతులు లేక కాళ్ళను యదాతథంగా ప్రస్తావించకుండా, ఆయన చేతులను లేక కాళ్ళను అల్లాహ్‌కు చెందిన శక్తిగా పోల్చి అర్థాన్ని మార్చుకుంటారు.

**ఇమామ్ అబూహనీఫా** (రహ్మతుల్లాహి అలైహి): అల్లాహ్ తన వ్యక్తిత్వ గుణాలను ఎలా పేర్కొన్నాడో అలాగే ఆ గుణాలను మనం పేర్కొనాలి. ఆ గుణాలను ఊహలకు, ఆలోచనలకు అతీతంగా భావించి, ఇతర అర్థాలతో పోల్చకూడదని స్పష్టం చేసారు.

**3-దేవ్‌బందీయులు, బరేలీయులు:** అల్లాహ్ తన అర్ష్ (సిహాసనం)పై కాక ప్రతి చోట ఉన్నట్లు విశ్వసిస్తారు.

**ఇమామ్ అబూహనీఫా** (రహ్మతుల్లాహి అలైహి): అల్లాహ్ సప్తకాశాలపై **ఉన్న సింహాసనంపై ఆసీనుడై ఉన్నాడు,** అని తెలియజేశారు. మరియు ఆ అల్లాహ్ సర్వలోకాల జ్ఞాని, అందరిని పరిరక్షిస్తున్నాడు చూస్తున్నాడు. అని స్పష్టం చేసారు.

(పూర్తి వివరాలకై 'ఏతెఖాదు అయిమ్మతుల్ అర్‌బఅ' పుస్తకాన్ని చూడండి).

అలా **దేవ్‌బందీయులు మరియు బరేలీయులు హజ్రత్ ఇమామ్ అబూ హనీఫా (రహ్మతుల్లాహి అలైహి) విశ్వాసాలకు మరియు విధానాలకు పూర్తిగా వ్యతిరేకులు అని అనేక ఉదాహరణాలు ఉన్నాయి.**

కనుక వారు **ఇమామ్ అబూ హనీఫా** (రహ్మతుల్లాహి అలైహి) పేరు చెప్పుకొని అమాయక ప్రజలను విశ్వాసపరంగా మోసం చేస్తున్నారు.

**దేవ్‌బందీయుల గురువులు మరియు బరేలీయుల గురువులు ఇమామ్ అబూహనీఫా (రహ్మతుల్లాహి అలైహి)గారి విశ్వాసాలకు కట్టుబడి లేరు.** మరియు వారిని అనుసరించడమూ లేదు. అందువలన ఈ రెండు వర్గాలు **''అహ్‌లుస్‌సున్నత్ వల్ జమాఅత్''** వర్గానికి పూర్తిగా కుట్టబడి లేవు.

https://teluguislam.net



# 9– సూఫీలు మార్గభ్రష్టులు

**సూఫి** అనే పదానికి అరబీ భాషలో ఒక ప్రత్యేకమైన అర్థం లేదు. ముంజిద్ అనే అరబీ నిఘంటువులో **'అస్సూఫియ్య'** అనే పదానికి అర్థంగా ఇలా ఉన్నది: **''మనోవాంఛలను తగ్గించుకొని దేవునిలో కలిసిపోవటం''**

సూఫీలు నాలుగు వర్గాలుగా విభజించబడినారు: **'తరీఖా నఖ్ష్ బందీయా, తరీఖా చిష్తీయా, తరీఖా ఖాద్రీయా, తరీఖా సుహర్‌వర్దీయా.**

సూఫీ అనే పదం ఇంగ్లీషులో మిస్టిసిశమ్ అని లేక **ఇస్లామీక్ మిస్టిసిశమ్** అని తరచుగా అనువదించబడుతుంది. **ఇస్లామీక్ మిస్టిసిశమ్** అనే భావం గ్రీకు **మిస్టిసిశమ్** పైనే ఆధారపడి ఉన్నది. అంటే **మానవాత్మ దివ్యమైనదని మరియు కొన్ని అధ్యాత్మిక పద్ధతుల ద్వారా దేవుడిలో కలిసిపోతుందనేది వారి నమ్మకం.** వివిధ సూఫీ వర్గాల దైవారాధన వ్యవస్థలు **'తరీఖా'** (మార్గము)లని పిలువబడుతున్నాయి. ప్రతి దైవారాధన వ్యవస్థ దాని అసలు స్థాపకుడి పేరు మీదుగా పిలువబడుతూ, తనకు తోచిన రీతిలో ప్రత్యేక ఆరాధన పద్ధతులను ప్రకటిస్తున్నది. అంతే కాకుండా తన అనుచరులను ఆ పద్ధతులనే తప్పక ఆచరించమని ఆజ్ఞాపిస్తున్నది. **ఒక ప్రత్యేకమైన పద్ధతిలో ప్రార్థించి మానసికంగా మరియు శారీరకంగా సాధన చేసినట్లయితే దేవుడిలో కలిసి పోతారని దాదాపుగా అన్ని సూఫీ వర్గాలు తమ అనుచరులకు బోధిస్తున్నాయి.** ఇలా కలిసిపోవటాన్నే అరబీలో **'ఫనా'** అని పేరు పెట్టారు. – దాని అర్థం; కలిసిపోవడం, ఇంకిపోవడం.

(ఇహ్‌యావు ఉలూముద్దీన్/1-2/212)

https://teluguislam.net



మరొక పేరు **'ఉసూల్'** అంటే 'గమ్యస్థానానికి చేరుట,' దేవునిలో ఐక్యమై **పోవడమనే ఆలోచనను ముస్లిం పండితులు తిరస్కరించారు.** కాని సామాన్య ప్రజలు స్వీకరించారు. 10వ శతాబ్దంలో ఒక సూఫీ భక్తుడు అల్ హల్లాజ్ (858-922), బహిరంగంగా **''అనల్ హఖ్ఖ్''** (తనే దేవుడని) ప్రకటించుకొని, అనేక కవితలు మరియు **'కితాబుత్తవాసీన్'** అనే పుస్తకం వ్రాసాడు. అతడు అందులో ఇలా ప్రకటించినాడు:

**''మీరు దేవుడిని గుర్తింలేక పోయినట్లయితే కనీసం ఆయన చిహ్నాలనైనా గుర్తించండి. నేనే చిట్టచివరి సంపూర్ణమైన సత్యం. ఎందుకంటే? సత్యం ద్వారా నేను అమరమైన సత్యవంతుడిని దుష్టశక్తులైన ఇబ్లీసు (షైతాను) మరియు ఫిరౌనులే నా స్నేహితులు మరియు గురువులు. నరకాగ్ని ద్వారా ఇబ్లీసు భయపెట్టబడినాడు, అయినా అతడు తనకు మరియు దేవునికి మధ్య దేనినీ గుర్తంచలేదు. నేను చంపబడినా, సిలువ ఎక్కించబడినా, నా కాళ్ళు చేతులు నరకినా కూడా నా అభిప్రాయాన్ని ఉపసంహరించుకోను.''**

(ఐడియా ఆఫ్ పర్సనాల్టి: పేజి-32).

**ఇబ్నె అరబీ (1240సం) 'దేవునిలో కలిసి పోవడం'** అనే నమ్మకాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయి, కేవలం దేవుడు మాత్రమే ఉన్నాడని ప్రకటించెను. తన రచనలలో ఒకచోట ఇలా వ్రాసినాడు:

**''మొత్తం సృష్టిలో తను మాత్రం గుర్తించలేని అభౌతిక మూల పదార్థంగా ఉండి, కేవలం వాటిని బహిరంగంగా కన్పించేటట్లుగా నిర్మిస్తున్న అతడే గౌరవనీయుడు.''**(అల్ ఫుతూహాత్ అల్ మక్కియ్యా: 2/పేజి:604)

https://teluguislam.net



మరొక చోట ఇలా ప్రకటించినాడు: ''ఏవైతే కనబడుతున్నాయో వాటన్నింటి అభౌతిక మూలపదార్థం అతడే. మరియు ఏవైతే కనపడనివి ఉన్నాయో వాటన్నింటిలోనూ కనబడగలిగేది అతడే. ఎవరైతే అతడిని చూడగలరో వారెవరో కాదు, స్వయంగా అతడే. మరియు అతడు దాక్కొన్న వారి వ్యక్తి త్వంలో స్వయంగా ఉంటాడు. కాబట్టి, ఎవరూ అతనికి కనపడకుండా దాక్కోలేరు. (ఫుసూల్ అల్ హికమ్:1-1/పేజి:77)

అతడి సిద్ధాంతం పేరు **'వహదతుల్ వజూద్'** అంటే **ఉనికిలో ఏకత్వం.** సూఫీ వర్గాలలో ఇది బాగా ప్రసిద్ధి చెందినది.

(దేవుడు మానవుడిగా మారినాడా? 28-31, డా: అ.బి ఫిలిప్స్)

క్రైస్తవులు, బౌద్ధులు మరియు బహుదైవారాధకులందరూ ఏదోఒక విధంగా పైన పేర్కొనబడిన సిద్ధాంతాలకు అనుగుణంగా దేవుడిని నమ్ముతారు. కనుక **''ఇందుగలడు అందులేడను సందేహము వలదు ఎందెందు వెదగిచూచిన అందందే గలడు''** అన్న విధానాన్ని ఆచరిస్తారు. ఆ కారణంగా తోచిన వారందరిని దేవుళ్ళుగా భావించి తమకు తోచిన రీతిలో ఆరాధన చేస్తున్నారు.

క్రైస్తవులు దేవునికి బదులు **'మర్యమ్'** గారి కుమారడైన **శ్రీ యేసువారిని** దేవునిగా ఆరాధిస్తున్నారు. బౌద్ధులు దేవునికి బదులు **శ్రీగౌతమ బుద్ధుడిని** ఆరాధిస్తున్నారు. మరియు సమస్త బహుదైవారాధకులు **భక్తులే భగవంతులనీ** మరియు **'ముక్కోటి దేవుళ్ళ'నీ** అనేక మంది సాధూ సన్యాసులను, ప్రకృతికి చెందిన అనేక వస్తువులను ఆరాధిస్తున్నారు.

https://teluguislam.net



సూఫీలు తమ మత గురవులను దేవుని స్థాయికి పెంచి వారి సమాధులను దర్గాలుగా చేసుకొని, ఆరాధ్య నిలయాలుగా చేసుకున్నారు. భారత దేశంలో అలా ఆరాధింపబడేవారిలో **''ముయీనుద్దీన్ చిష్తి అజ్మీరి, హాజి అలీ ముంబై, కస్మూర్ దర్గా, అమీన్ పీర్ కడప, అహ్మద్ రజా ఖాన్ బరేలీ''** అనే అనేక పేర్లతో అనేక పట్టణాలలో ఆరాధింపబడే దర్గాలు ఉన్నాయి.

**సూఫీలు; ఇబ్ను అరబీ, హల్లాజ్ మరియు జారూది** వంటి సూఫీల గురువులు సమస్త ధర్మాలను, సత్యధర్మాలుగానే, వారు అనుసరించే వివిధ మార్గాలను నిజ మార్గాలుగానే భావిస్తారు. కనుక జారూదీ అనే **సూఫీ** ఇలా తెలియజేసాడు: **''నన్ను ముస్లిం, లేక క్రిష్టియన్, లేక యహూది, లేక హిందువు అని ఎలా పిలిచినా ఒక్కటే''**

(దావతుద్ తఖ్రీబ్ బైనల్ అద్యాన్:2/935-937)

భారత దేశంలో అలాంటి విశ్వాసం గల అనేక మంది ప్రజలను మనం చూస్తునే ఉన్నాము. వారిలో **'శ్రీ షిర్డీ సాయిబాబా' 'పుట్టపర్తి సాయిబాబా'** అనే వారు కూడా ఉన్నారు. వారు అన్ని ధర్మాలను సమానంగా భావించేవారనీ మన భారతీయులు నమ్ముతారు. అలాగే కొన్ని చోట్ల **'శ్రీ షిర్డీ సాయిబాబా'** మందిరాన్ని కనీసం మూడు ధర్మాల చిహ్నాల **(మసీదు చిహ్నం పొడుగైన మినారా, మందిరం చిహ్నం గోపురం, క్రైస్తువుల చిహ్నం క్రాసు)**తో నిర్మించడం జరుగుతున్నది.

అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: **''ఎవరయినా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయినవారిలో చేరిపోతారు.''** (సూరతు ఆల ఇమ్రాన్:85)

https://teluguislam.net



సూఫీల వర్గాలకు ధర్మ పట్టింపులు ఉండవు. ఆటపాటలను ఆరాధనలుగా భావిస్తారు. మత్తుపానియాలు సేవిస్తారు. పిచ్చోళ్ళుగా తిరుగుతూ ఫకీర్లుగా మారుతారు. బట్టలు ధరించకుండా ఉండే సూఫీలను **'నంగే షాహ్‌వలీ''**, పట్టా సంచీను ధరించి తిరిగితే **''పాట్టపీర్ బాబా'' లత్మామార్ బాబా** (కర్రతో కొట్టే బాబా) **లాత్ మార్ బాబా** (కాళ్ళతో తన్నే బాబా) అని అనేక పిచ్చి పిచ్చి పేర్లతో రోజుకొకరు వెలుగులోకి వస్తునే ఉన్నారు. మరియు వారిని గౌరవ సన్మానాలు చేసే ప్రజలు మన సమాజంలో ఉన్నంత కాలం వారి మార్గభ్రష్టత వలలో మన సమాజం చిక్కుకునే ఉంటుంది.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَيَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِۦ سُلْطَٰنًا وَمَا لَيْسَ لَهُم بِهِۦ عِلْمٌ ۗ وَمَا لِلظَّٰلِمِينَ مِن نَّصِيرٍ ﴾ الحج: ٧١

**''వారు అల్లాహ్‌ను వదలి ఆయన ఏ ప్రమాణాన్నీ అవతరింప జెయ్యనటువంటి వాటిని పూజిస్తున్నారు. పోనీ వారికేమైనా తత్సంబంధిత జ్ఞానం ఏదైనా ఉందా అంటే అదీ లేదు. దుర్మార్గులను ఆదుకునే వాడెవడూ లేడు''** (సూరతుల్ హజ్:71)

అల్లాహ్ మహోన్నతుడు, ఆయన పరిశుద్ధుడు, పవిత్రుడు, అద్వితీయుడు, ఆయన మానవుడిలో కలిసిపోవడం లేక మానవుడే మాధవుడుగా మారడం అనే నమ్మకాలు ఇస్లాం దైవధర్మానికి చెందినవి కావు. కనుక అలాంటి విశ్వాసాలు అల్లాహ్ విశిష్టితను, ఆయన మహోన్నతను కించపరచడంతో సమానం. ఆయన అస్థిత్వాన్ని మరియు గుణాలను సర్వసృష్టిలో ఎవరితోను పోల్చకూడదు. చివరికి ప్రవక్తలు సహితం మానవులేననీ అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

https://teluguislam.net



﴿ قُلْ إِنَّمَآ أَنَا۠ بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰٓ إِلَيَّ أَنَّمَآ إِلَـٰهُكُمْ إِلَـٰهٌ وَٰحِدٌ ۖ فَمَن كَانَ يَرْجُوا۟ لِقَآءَ رَبِّهِۦ فَلْيَعْمَلْ عَمَلًا صَـٰلِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِۦٓ أَحَدًۢا ﴿١١٠﴾ ﴾ الكهف: ١١٠

(ఓ ప్రవక్తా!) ఇంకా ఇలా అను: **“నిశ్చయంగా నేను కూడా మీలాంటి ఒక మానవుడనే! నాపై దివ్యజ్ఞానం(వ’హీ) అవతరింపజేయబడింది. నిశ్చయంగా, మీ ఆరాధ్య దేవుడు ఆ ఏకైక దైవం (అల్లాహ్) మాత్రమే! కావున తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి మరియు ఆరాధనలో తన ప్రభువుతో పాటు మరెవ్వరినీ భాగస్వాము (షరీక్)లుగా కల్పించుకోరాదు”** (సూరతుల్ కహఫ్:110)

బరేలీయులు సూఫీల వర్గాలతో పూర్తిగా ఏకమైపోయారు. వారి విశ్వాసాలకు మరియు ఆచారాలకు, నియమాలకు పూర్తిగా కట్టుబడి ఉన్నారు.

దేవ్‌బందీయులు సూఫీల వర్గాలను అనేక విధాలుగా విశ్వసించి అనుసరించే వారు ఉన్నారు. అంటే కొంత మంది దేవ్‌బందీయులు సూఫీల నూతన ‘జిక్ర్’ (గోదుముల, బాదాముల వంటి గింజలపై అల్లాహ్ నామాన్ని జపిస్తారు. మరియు కొంత మంది ప్రజలు ఒక ప్రత్యేకమైన గదిలో**(దానిని ఖాన్‌ఖాహ్ అని అంటారు)** గుమిగూడి ఒకే స్వరంలో **‘లా ఇలాహ ఇల్లల్లాహ్’** అనే వాక్యాలను బిగ్గరగా జపిస్తుంటారు. కొందరు తమ గురువులను అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) స్థాయికి పెంచి పొగుడ్తుంటారు. చివరికి ఒక వ్యక్తి **‘లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్ రసూలుల్లాహ్’**కు బదులు **‘లా ఇలాహ ఇల్లల్లాహ్ (అష్రఫ్ అలీ) రసూలుల్లాహ్’** అని పఠించే విషయాన్ని **‘అష్రఫ్ అలి థాన్వీ’** గారికి తెలియజేస్తే, దానిని వారు సమర్థించినట్లు కూడా ఉంది.

(రిసాలయే ఇమ్దాదియా పేజి: 34, ముద్రణ 1325 హిజ్రి శకం. తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి:25-26. ముద్రణ-దారుల్ కితాబ్ న్యూ ఢిల్లి)

https://teluguislam.net



అలాంటిదే మరొక విషయం: **మౌలానా రషీద్ అహ్మద్ గంగోహి** (రహ్మతుల్లాహి అలైహి) గారితో ఒక వ్యక్తి **''రహ్మతుల్ లిల్‌ఆలమీన్''** అనే గుణం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారికి సొంతమా? లేక ఇతరులకు కూడా వర్తిస్తుందా? అని అడిగితే దానికి జవాబుగా ఆయన: **''ఇతరులకు కూడా వర్తిస్తుంది''** అని అన్నారు.(ఫతావా రషీదియా సంపుటం2, పేజి:9, తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి:28. ముద్రణ-దారుల్ కితాబ్ న్యూ ఢిల్లి).

అంతే కాకుండా **'అష్‌రఫ అలీ థాన్వీ'** గారిని మరియు **'హాజి ఇమ్దాదుల్లాహ్ ముహాజిర్ మక్కి'** గారిని తమ సభలలో **'రహ్మతుల్ లిల్‌ఆలమీన్'** అని ప్రస్తావించినట్లు తెలుస్తుంది. (అష్‌రఫుస్ సవానిహ్:2/153, తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి:29)

ఇలా దేవ్‌బందీయుల పుస్తకాలను చదువుకుంటూ పోతే సూఫీలకు చెందిన అవిశ్వాసాలు, షిర్క్ మరియు అనేక బిద్‌అత్ కార్యాలను సమర్థించే రచనలు చాలా వరకు ఉన్నాయి. వాటిలో కొన్ని పుస్తకాల పేర్లు ఇలా ఉన్నాయి:

**'అల్ అర్‌వాహుస్ సలాస'-'అల్ కరామాత్ అల్ ఇమ్దాదియ్య'- 'నఖ్షుల్ హయాత్'-'హయాతుల్ వలీ'-''ఇమ్‌దాదుల్ ముష్తాఖ్'-'తజ్కిరతుల్ ఖలీల్'- 'తజ్కిరతుర్ రషీద్'-'సవానెహ్ అల్ ఖాసిమియ్యా'-'అష్‌రఫుస్ సవానెహ్' మరియు 'ఆబె హయాత్'** వంటి పుస్తకాలు.

**మౌలానా అర్షద్ అల్ ఖాద్రీ** అనే బరేలీయుల వర్గానికి చెందిన ఒక గురువు పైన పేర్కొనబడిన పుస్తకాల వెలుగులో **''అజ్ జల్‌జలా''** అనే పుస్తకాన్ని రచించాడు. దానిలో అతను దేవ్‌బందీయుల గురువులను అతిగా పొగడటం, వారి కరామత్లను, వారి సమాధుల ప్రత్యేకతలను, మరియు వారి గురించి రచించబడిన కట్టు కథనాలను, సూఫీలకు చెందిన

https://teluguislam.net



విశ్వాసాలను ధర్మంగా సమర్థించి, ప్రోత్సాహించి నమోదు చేయబడి ఉన్న విషయాలను ఆధారాలతో సహా ఆ పుస్తకంలో నమోదు చేసాడు. తరువాత అతను ఇలా ప్రశ్నించాడు:

**‘‘అలాంటి విషయాలు మన బరేలీయుల గురువులు రచిస్తే మీరు షిర్క్ మరియు బిదఅత్ మరియు తప్పుడు కథనాలు అని నిందిస్తారు. అవే గనుక మీరు మీ పుస్తకాలలో అలాంటివే కథనాలు రచిస్తే, అలాంటివే సూఫీలకు చెందిన విశ్వాసాలు కలిగి ఉంటే మీరు ధర్మం అని అంటారా?**

**అందుకని మేము మరియు మీరు ఒకే వర్గీయులం అని ఒప్పుకోండి. లేక మీరు రచించిన ఈ కథనాలు ముమ్మాటికి తప్పే, వీటిని మనం ఈ రోజు నుండి వెనుక్కి తీసుకుంటున్నాము. మరియు క్షమాపణ కోరుతున్నామని జవాబు చెప్పండి.’’ అని సూటిగా సవాలు చేసారు.**

అతను **‘అజ్ జల్‌జలా’** పేరుతో రచించిన పుస్తకం నూటికి నూరు శాతం నిజమేనని దేవ్‌బందీయులు కూడా అంగీకరించారు. అంతే కాకుండా **‘‘షేక్ ఆమిర్ అల్ ఉస్మాని’’** దేవ్‌బంద్ నుండి వెలువడే **‘‘తజల్లి’’** పత్రిక అధికారి, ఆ పత్రికలో **‘అజ్ జల్‌జలా’ పుస్తకంలో ఉన్న ప్రతి విషయం దేవ్‌బందీయుల పుస్తకాలలో ఉన్న వాస్తవాలేననీ ధృవీకరించారు.**

అంతే కాకుండా ఇలాంటి తప్పులకు దేవ్‌బందీయులు ఎందుకు గురికాబడి ఉన్నారన్న ఒక మహా విషయాన్ని కూడా తెలిజేసారు. అదేమంటే?

**‘‘మూర్ఖంగా తమ గురువుల తప్పులను సమర్థించడం’’**

https://teluguislam.net



# 10–తబ్‌లీగ్ జమాఅత్

దాదాపు అరవై సంవత్సరాల క్రితం ఉత్తర్ ప్రదేశ్, ఫైరోజ్‌పూర్, నమక్, మేవాత్ అనే పట్టణంలో కొందరు ధర్మ గురువులు ఇంటింటా పోయి నమాజుకు కొరకు పిలుపునిచ్చేవారు. ఆ విషయాన్ని **'హజ్రత్ మౌలానా ముహమ్మద్ ఇల్యాస్** (రహ్మతుల్లాహి అలైహి)గారికి తెలియజేయడం జరిగింది. ఆ విధానం ఆయనకు చాలా నచ్చినది. తరువాత అదే విధానాన్ని ఇతర పట్టణాల్లో కూడా విస్తారణ చేయుటకొరకు అన్ని విధాల ఆయన కృషి చేసారు. ఇప్పుడు ఆ విధానాన్ని **'తబ్‌లీగ్ జమాఅత్'** అంటున్నారు.

**'తబ్‌లీగ్ జమాఅత్'** కారణంగా జరిగిన కొన్ని గొప్ప కార్యాలను మనం ప్రశంసించక తప్పదు. వారు చిన్న చిన్న పల్లెలలో మరియు పెద్ద పట్టణాలలో దేశ విదేశాలలో ఉన్న ముస్లిములు ధర్మం తెలియక మార్గభ్రష్టులుగా మారిపోయినవారిని, రాత్రింబవళ్ళు త్రాగి తందనాలు ఆడేవారిని, వ్యభిచారంలో మునిగిపోయినవారిని, గుణహీనులుగా తిరుగుతున్న పోగురుబోతులను, అల్లాహ్‌ను మరచి దర్గాలకు పోయి పూర్తిగా షిర్క్ కార్యాకలాపాల్లో మునిగి ముష్రిక్‌లుగా మారిపోయినవారిని, మసీదు లోపలికి తీసుకొనివచ్చి నిలబడి నమాజు చేసుకునే స్థాయికి రప్పించే ఘనత **'తబ్‌లీగ్ జమాఅత్'** సోదరులకు చెందుతుంది. మరియు అనేక మంది ముస్లిం సోదరులు తమ సోమరితనం వల్ల నమాజును పాటించకుండా వదలి తిరుగుతున్నవారిని, నమాజులను విధిగా పాటించే స్థాయికి తీసుకరావడంలో కూడా, గత యాభై, అరవై, సంవత్సరాల నుండి మన **'తబ్లీగ్'** సోదరులు మహోన్నతమైన కృషి చేస్తున్నారు.

https://teluguislam.net



ఎందుకంటే? ముస్లిం ప్రజలు కనీసం నమాజును స్థాపిస్తే తరువాత క్రమక్రమంగా ధర్మాన్ని నేర్చుకుంటారనే వారి అభిలాష. ఆ అభిలాష మేరకు చిత్తశుద్ధితో తమ జీవితాలను, ధనాన్ని, పౌరుషాన్ని తాకట్టు పెట్టి, తమ సొంత ధనాన్ని ఖర్చు చేసి, ఎంతో అణుకువతో ఒక్కొక్క వ్యక్తి వద్దకు ఒకటికి పది సార్లు పోయి, ప్రజలను బ్రతిమాలి, ఒక్కసారైనా మసీదుకు వచ్చేలా రాత్రింబవళ్ళు శ్రమించారు మరియు శ్రమిస్తున్నారు కూడా.

**'తబ్‌లీగ్ జమాఅత్'** అమాయక ప్రజల జమాఅత్. ధర్మం తెలియని సామాన్య ప్రజలు **'కలిమాయే షహాదత్' 'నమాజ్ , రోజా, జకాత్, మరియు హజ్ ప్రాముఖ్యత** గురించి తెలుసుకోవాలనే ఆకాంక్షతో కొన్ని రోజులపాటు మసీదులలో గడుపుతారు. తరువాత ఆ ఆరాధనల గురించి మిడిమిడిగా తెలుసుకొని, కొన్ని దుఆలను నేర్చుకొని తమ నివాసాలకు తిరిగి వస్తారు. ఇలా **'తబ్‌లీగ్'** లో వస్తూ పోతా కొన్ని సున్నతు ఆచారాలను కూడా తెలుసుకొని వాటిని అనుసరిస్తారు. చివరికి వారు **'తబ్‌లీగ్ జమాఅత్'**ను గొప్ప జమాఅత్‌గా భావించి ఇదే నిజమైన ధర్మసేవ చేసే జమాఅత్ అని గుడ్డిగా నమ్ముతారు.

**'తబ్‌లీగ్ జమాఅత్'** ధర్మ జ్ఞానం కొరకై హజ్రత్ మౌలానా **అష్‌రఫ్ అలీ థాన్వీ** (రహ్మతుల్లాహి అలైహి) గారు మరియు **మౌలానా జక్రియా** (రహ్మతుల్లాహి అలైహి) గారు రచించిన పుస్తకాలను అధ్యాయనం చేస్తారు. **వారు దేవ్‌బందీ వర్గానికి చెందిన మాతురూది, హనఫీ, సూఫీ గురువులు.**

**'తబ్‌లీగ్ జమాఅత్'**కు చెందినవారు ఖుర్ఆన్ గ్రంథాన్ని శుభాలను ఆశిస్తూ పారాయణం చేస్తారు. దాని అర్థాన్ని తెలుసుకొనే ప్రయత్నం చేయరు. ధర్మజ్ఞానానికై **'ఫజాయిలే ఆమాల్ ' 'బిహిష్తి జేవర్'** మరియు **'ముస్తఖబ్**

https://teluguislam.net



**అహాదీస్'** వంటి పుస్తకాలను మాత్రమే చదువుతుంటారు. మరియు వారు దేవ్‌బందీ గురువులను అనుసరించి **హజ్రత్ 'ఇమామ్ అబూ హనీఫా'** (రహ్మతుల్లాహి అలైహి) గారి మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి విధేయులుగా భావిస్తారు.

**'తబ్లీగ్ జమాఅత్'** దేవ్‌బందీ మత గురువులను మూర్ఖంగా నమ్ముతారు. తరువాత వారే నిజమైన ధర్మ బోధకులు, వారు అనుసరించే మార్గమే నిజమైన మార్గం అని దృఢంగా నమ్ముతారు. మరియు ఖుర్ఆన్, హదీసులకు అనుగుణంగా అనుసరించే **'అహ్లుల్ హదీసుల'**ను మార్గభ్రష్టులుగా నమ్ముతారు.

అందుకని ఎవరైనా మసీదులలో ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) విధానానికి అనుగుణంగా నమాజు చేస్తే, వారిని వహాబీలుగా పేర్కొని అడ్డుకోవడం, వారిని కొట్టడం, మసీదుల నుండి బయటకు గెంటడం వంటి హీనమైన చేష్టలకు పాల్పడుతుంటారు.

**మరియు అనేక సందర్భాలలో బరేలీయులు, దేవ్‌బందీయులు మరియు తబ్లీగ్ జమాఅత్ కలిసి 'అహ్లుల్ హదీసుల'ను మార్గభ్రష్టులుగా భావించి వారిపై దౌర్జన్యాలకు దిగుతారు.**

**'తబ్‌లీగ్ జమాఅత్'**లో అనేక మంది ప్రజలు అమాయకులు, వారి గురువులు **''అహ్లుల్ హదీసుల''**పై తప్పుడు నిందలు వేసి, తప్పుడు ప్రసంగాలు చేసి అమాక ప్రజలను రెచ్చగొడతారు. తరువాత వీలైనంత వరకు వారిని నష్టపరచాలని సర్వ శక్తులను ధారపోసి అనేక రకాలుగా బాధించే ప్రయత్నాలు చేస్తుంటారు.

https://teluguislam.net



**'తబ్‌లీగ్ జమాఅత్'** దౌర్జన్యాన్ని తట్టుకోలేక **'అహ్‌లుల్ హదీసులు'** ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) విధానానికి అనుగుణంగా నమాజు చేయుట కొరకు కొన్నిచోట్ల మసీదులను సొంతంగా నిర్మించు కుంటే, వాటిని కూలద్రోసి, అగ్నికి ఆహుతి చేసిన సంఘటనలు మనం చూస్తునే ఉన్నాము. అది వారి అజ్ఞానానికి, మూర్ఖత్వానికి ప్రతి రూపం అని చెప్పుకోవచ్చు.✿

---

✿**'బరేలీయులు'** కూడా **'తబ్లీగ్ జమాఅత్'** తరహాలోనే ధర్మజ్ఞానం కొరకై 'ముహమ్మద్ **ఇల్యాస్ అత్తార్ ఖాద్రీ'** మరియు **'అహ్మద్ రజా ఖాన్ బరేలీ'** గారు రచించిన పుస్తకాలను చదువుతుంటారు. **''తబ్లీగే నిసాబ్''** తరహాలో **''నిసాబే మదని ఖాఫిలా''** మరియు **''ఫైజానే సున్నత్''** పేరుతో పుస్తకాలను రచించుకున్నారు. ఆ పుస్తకాలలో కూడా అనేక కట్టుకథలు ఉన్నాయి. **''ఫైజానే సున్నత్''** లో ఆరంభంలోనే అబద్ధమైన కలలు కన్న కథలను రచించారు. దానిలో ఒకటి ఇలా ఉంది: **ఒక(బుజుర్గ్) వ్యక్తి** తను ఒక కలగన్నట్టు ఇలా తెలియజేసాడు: ''ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు తన చేతిలో ఒక పుస్తకాన్ని తీసుకొని నా వద్దకు వస్తున్నారు. **నా కుడివైపు హజ్రత్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ** మరియు నా ఎడమ వైపు **అహ్మద్ రజా ఖాన్** గారు ఉన్నారు. **అహ్మద్ రజా ఖాన్** గారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారితో మీ చేతిలో ఉన్న పుస్తకం ఏది? అని అడిగారు. తరువాత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పుస్తకాన్ని ఆయనకు చూపిస్తూ ఇలా అన్నారు: **''ఇది 'ఫైజానే సున్నత్,** అని **'ముహమ్మద్ ఇల్యాస్ ఖాద్రీ అత్తార్' తరపు నుండి నా ఉమ్మత్‌కు ఒక బహుమానం''** అన్నారు. (ఫైజానే సున్నత్ పేజి: 3)
**'మదనీ ఖాఫిలా'** జమాఅత్ వారు **'బరేలీయుల'** మత గురువులను మూర్ఖంగా నమ్ముతారు. తరువాత వారే నిజమైన ధర్మ బోధకులు, వారు అనుసరించే మార్గమే నిజమైన మార్గం అని దృఢంగా నమ్ముతారు. **'తబ్లీగ్ జమాఅత్'ను 'దేవ్‌బందీయుల'ను** మరియు **'అహ్‌లుల్ హదీసుల'**ను మార్గభ్రష్టులుగా నమ్ముతారు. మరియు వారందరిని **''వహాబీ''**లనీ పేర్కొని, వీలైనంత వరకు అందరిని నష్టపరచాలని ప్రయత్నాలు చేస్తుంటారు.

https://teluguislam.net



కాని వారిలో కొందరు సత్యాసత్యాలను తెలుసుకున్న తరువాత తమ విశ్వాసాన్ని, విధానాన్ని 'అహ్లులుల్ హదీసుల' విధానం ప్రకారం మార్చుకున్నవారు కూడా చాలా మంది ఉన్నారు. అల్లాహ్ వారందరిని పుణ్యాత్ముల ఉన్నత స్థానాన్ని ప్రసాదించుగాక, ఆమీన్.

## తబ్‌లీగ్ జమాఅత్ మరియు దేవ్‌బందీయులు

## 'అహ్లులుల్ హదీసు'ల వ్యతిరేకతకు కారణాలు

ధర్మం తెలియని అమాయక ప్రజలు **'తబ్‌లీగ్ జమాఅత్'**లో చేరిన తరువాత వారుకూడా **'దేవ్‌బందీ హనఫీ'** వర్గీయులుగానే భావించు కుంటారు. కనుక వారు కూడా దేవ్‌బందీ గురువులు కలిగి ఉన్న విశ్వాసాల, విధానాల, ప్రవర్తనల మేరకు ఉంటారు. ప్రపంచమంతట దేవ్‌బందీయుల వ్యాప్తికి ముఖ్య కారణం **'తబ్‌లీగ్ జమాఅత్'**కు చెందిన కార్యకర్తలే అని చెప్పుకోవచ్చు. అందుచేత **'తబ్‌లీగ్ జమాఅత్'**కు చెందినవారు దేవ్‌బందీ గురువుల విధేయతకు కట్టుబడి ఉంటారు.

దేవ్‌బందీ గురువులు **'తఖ్‌లీదే షఖ్‌సీ'** విధానాన్ని గుడ్డిగా నమ్ముతారు. మరియు **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** విధానం ప్రకారం ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసులకు అనుగుణంగా అనుసరించే **'అహ్లులుల్ హదీస్'** వర్గాన్ని మార్గభ్రష్టులుగా పరిగణిస్తారు. మరియు **'తబ్‌లీగ్ జమాఅత్'** వర్గానికి చెందిన ప్రజలు తమ దేవ్‌బందీ గురువుల విశ్వాసాలకు, విధానాలకు, ప్రవర్తనలకు కట్టుబడి అనుసరించడం వల్ల వారు కూడా అదేబాటలో **'అహ్లులుల్ హదీస్'**లను వ్యతిరేకిస్తారు. ఆ వ్యతిరేకతకు కొన్ని ముఖ్య కారణాలు ఇలా తెలుపుతారు:

https://teluguislam.net



1–నాలుగు ఇమాముల నుండి ఏ ఒక్క ఇమామ్ గారిని **‘తఖ్‌లీద్’** చెయ్యరు. దాని కారణంగా మార్గభ్రష్టులని భావిస్తారు.

కాని ఒక్క ఇమామ్ గారి **‘తఖ్‌లిద్’** చెయ్యడం ధర్మ విధానం కాదని స్వయంగా ఇమాములు హెచ్చరించిన విషయాన్ని పలు ఆధారాలతో మీరు తెలుసుకున్నారు. కనుక ఇమాముల **‘తఖ్‌లీద్’** చెయ్యని పక్షంలో వ్యతిరేకించటం ధర్మం కాదు.

2– నమాజులో చేతులను రొమ్ముపై కట్టడం, సూరతుల్ ఫాతిహా నమాజులో చదవడం, తరువాత ఆమీన్ అని బిగ్గరగా చెప్పటం, రఫుల్ యదైన్ చెయ్యటం, పంక్తులను సరిదిద్ది భుజానికి భుజం, కాలికి కాలి దగ్గరకు చేర్చి నమాజులో నిలబడటం వలన వ్యతిరేకించటం జరుగుతుంది.

కాని వారి విశ్వాసం ప్రకారం అవన్ని **ఇతర ఇమాముల ‘ఫిఖా’** ప్రకారం **‘సున్నత్’ అని ‘దేవ్‌బందీ’ గురువులే వాదిస్తారు. అవే సున్నతులను ప్రవక్త ముహమ్మద్**(సల్లల్లాహు అలైహి వ సల్లం) **సాంప్రదాయం వాటికి హదీసుల ద్వారా నిజమైన ఆధారాలున్నాయని ‘అహ్‌లుల్ హదీసులు’ అనుసరిస్తే, అది ధర్మం కాదని దేవ్‌బందీయులు మూర్ఖంగా ప్రవర్తిస్తారు.**

మీరు న్యాయపరంగా హదీసు గ్రంథాలను చదివితే అలా చేయడం సున్నత్ సాంప్రదాయమే అన్న విషయం మీకు కూడా బాగా తెలుస్తుంది. మరియు మీ గురువులకు కూడా ఆ ఆచారాలు సున్నత్ అన్న విషయం స్పష్టంగా తెలుసు. అయినా దేవ్‌బందీయులు వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

3–**‘తబ్లీగ్ జమాఅత్’** అనుసరించే కొన్ని ఆరాధనలను విధానాలను **‘బిద్అత్’** అని తీర్మానించటం వలన. మరియు **‘ఫజాయిలే ఆమాల్’**లో ఉన్న కొన్ని నిరాధారమైన హదీసులను, కొన్ని కట్టు కథలను తప్పుగా భావించడం వలన **‘అహ్లులుల్ హదీసుల’**ను వ్యతిరేకించటం జరుగుతున్నది.

నా ప్రియమైన **‘తబ్లీగ్ జమాఅత్’**కు చెందిన సోదరులారా! మీరు ఒట్టి అమాయకులు. ఎందుకంటే? మీరు ధర్మాన్ని పాటిస్తున్నారు కాని సరైన ధర్మ అవగాహన లేదు. అల్లాహ్ ప్రేమను పొందాలని కొన్ని షిర్క్ కార్యాలకు గురి కాబడుతున్నారు. ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) సున్నతులను అనుసరించాలని కొన్ని **‘బిద్అత్’** కార్యాలను పాటిస్తున్నారు.

**ఇమామ్ అబూహనీఫా (రహ్మతుల్లాహి అలైహి) అనుసరణ పేరుతో ‘దేవ్‌బందీ హనఫీలు’గా మరియు దేవ్‌బందీ సూఫీలుగా తయారవుతున్నారు. ధర్మాన్ని మిడిమిడిగా నేర్చుకున్న గురువుల నుండి మీరు కూడా కొద్దిగా ధర్మాన్ని నేర్చుకొని అదే అసలైన ధర్మంగా భావిస్తున్నారు.**

**నా ప్రియమైన సోదరులారా!** మీలో చాలా మంది లోక జ్ఞానం కలిగినవారు, చదువుకున్నవారు ఉన్నారు. మీరు ఖుర్ఆన్ యొక్క తఫ్సీర్లను చదవండి, ప్రామాణికమైన హదీసులను చదవండి. **బుఖారీ, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయిూ, ఇబ్నుమాజా, రియాజుస్ సాలిహీన్** వంటి హదీసు గ్రంథాలను బుద్ధిజ్ఞానంతో అధ్యాయనం చెయ్యండి. ఆ గ్రంథాలు మీకు తెలిసిన భాషలలో కూడా లభిస్తున్నాయి. ప్రామాణికమైన మరియు నిరాధారమైన హదీసులను న్యాయపరంగా పరిశీలించండి. అప్పుడే మీకు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి నిజమైన మార్గం తెలుస్తుంది.

https://teluguislam.net



**నూతన ఆరాధనలను, అధర్మమైన ఆచారాలను విడనాడితే షిర్క్ మరియు బిద్అత్ కార్యాల నుండి దూరమవుతారు.**

మీ చేతులలో ఉన్న **'ఫజాయిలే ఆమాల్'** మరియు **'మల్ఫుజాతే ఇల్యాస్' వంటి అనేక పుస్తకాలలో ఆధారమైన, నిరాధారమైన ధర్మ విషయాలు ఉన్నాయి.** అలాగే ఆ పుస్తకాలలో అనేక కట్టు కథలు కూడా ఉన్నాయి. వాటిలో ప్రచురించిన కొన్ని కథనాలు మీ మౌలిక విశ్వాసాలకే కీడుగా మారుతున్నాయి. **'ఫజాయిలే ఆమాల్'** పుస్తకం నుండి రెండు కట్టుకథలను మీ ముందు ఉంచుతున్నాను. దీనిని చదివి బాగా ఆలోచించండి:

**షేఖ్ అబూ యజీద్ ఖుర్తుబీ కథనం:** ఎవరైన డెబ్బై వేల మార్లు **''లాఇలాహ ఇల్లల్లాహ్''** అని చదివితే అతనికి నరకాగ్ని నుండి రక్షణ కలుగుతుందని విన్నాను. కనుక నేను ఒక **'నిసాబు'** (డెబ్బై వేల సార్లు **'లాఇలాహ ఇల్లల్లాహ్'** పఠించడాన్ని ఒక **'నిసాబు'** అంటారు.) నా భార్య కొరకు కూడా చదివాను. ఇలా అనేక **'నిసాబు'**లు నా కొరకు చదివి ఉంచుకున్నాను. ఆ కాలంలో మా వద్ద ఒక యువకుడు ఉండేవాడు. అతనికి స్వర్గ నరకాలలో జరిగే వాస్తవాలు **'కష్ఫ్' (అగోచర జ్ఞానం)** ద్వారా తెలుస్తాయనీ ప్రజలందరూ చెప్పుకునేవారు. కాని నేను ఆ విషయంలో శంకించేవాణ్ణి, ఒక రోజు ఆ యువకుడు మాతో కలిసి విందు భోజనంలో పాల్గొన్నాడు, ఉన్నట్టుండి ఒక్కసారిగా అతను ఒక పెద్ద కేక వేసాడు, అతని శ్వాస పెరిగిపోయింది. తరువాత అతను **'మా అమ్మ నరకంలో రగులుతున్నది, అది నేను చూడగలుగుతున్నాను'** అని అన్నాడు. **ఖుర్తుబీ అంటున్నారు:** 'నేను అతని భీకరమైన స్థితిని చూసాను. ఆ తరువాత నేను చదివి ఉంచుకున్న **'నిసాబు'**లలో నుండి ఒక **'నిసాబు'** అతని తల్లి పేరున సమర్పించాలనుకున్నాను. దాని కారణంగా అతని మాట

https://teluguislam.net



సత్యమా అసత్యమా అని కూడా స్పష్టమవుతుంది. అలా నేను ఎవరికీ తెలియకుండా నా మనసులోనే అతని తల్లి కొరకై ఒక **'నిసాబు'** సమర్పించాను. మరియు నేను చదివిన విషయం అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదు. అంతలో ఆ యువకుడు: **'చాచా! నా తల్లి నరకాగ్ని నుండి రక్షించబడింది'** అని అన్నాడు. ఆ తరువాత ఖుర్తుబీ అంటున్నారు: 'నాకు ఈ సంఘటన ద్వారా రెండు విషయాలు తెలిసినవి. ఒకటేమో ఆ డెబ్బైవేల **'నిసాబు'** యొక్క మహిమ గురించి దేన్నైతే నేను విని యుంటిని. మరియు ఆ యువకుని నిజస్వరూపం కూడా తెలిసింది.

(ఫజాయిలే జిక్ర్ పేజి: 98–99, ముద్రణ: కుతుబ్ ఖాన ఫైజి లహూర్)

''ఒక ఊరులో అవిశ్వాసి అయిన ఒక రాజు ఉండేవాడు. ఆ రాజు ముస్లిములను అనేక యాతనలకు గురిజేసేవాడు. అతను ఒక యుద్ధంలో ముస్లిములకు బంధీగా పట్టుబడ్డాడు. బంధించిన ముస్లిములు ఆ రాజును ఒక పెద్ద పాత్రలో వేసి అగ్నిపొయ్యిపై పెట్టారు. అంతలో అతను విగ్రహాలను మొరపెట్టుకున్నాడు, కాని ఆ విగ్రహాలు అతనికి ఎలాంటి సహాయం చేయలేదు. తరువాత అతను ఇస్లాం స్వీకరించి **''లాఇలాహ ఇల్లల్లాహ్''** అని జపించగా వెంటనే అల్లాహ్ అతనికి సహాయం చేసాడు. అంతలో వర్షం కూడా కురిసి అగ్ని ఆరిపోయింది. ఆ తరువాత పెద్ద గాలులు వీచాయి, ఆ గాలి వలన ఆ పాత్ర మరియు అతను చాలా దూరంగా ఉన్న ఒక అవిశ్వాసుల పట్టణంలో పడిపోయారు. అక్కడ ఉన్న ప్రజలు అతని చుట్టు గుమిగూడి, అతను చెప్పిన విషయాన్ని విన్న తరువాత ఆ పట్టణంలో ఉన్నవారంతా ముస్లిములుగా మారిపోయారు.

( ఫజాయిలే జిక్ర్ పేజి105 ముద్రణ: కుతుబ్‌ఖాన ఫైజి లహూర్)

https://teluguislam.net



పైన రచించిన కథలను మనం ఎంత వరకు నమ్మాలి. మరియు అలాంటి కథలను ధర్మంగా ప్రచారం చేయవచ్చునా? అలా జిక్ర్ చేసే విధానం ఎవరు నేర్పారు? స్వర్గనరకాలలో జరిగే వాస్తవాలు మరియు వారి రక్షణ కూడా క్షణాల్లో జరగడం అనేది విశ్వాసనీయ విషయమేనా? మీరే ఆలో చించండి. ఇలాంటి అనేక కట్టు కథలు ఆ పుస్తకంలో చాలా ఉన్నాయి. ఇంకా తెలుసుకోవాలనుకుంటే ఆ పుస్తకాన్ని (బహువివేకంతో) చదవండి. వాటిలో ఉన్న తప్పుడు విషయాలు అర్థం అవుతాయి. లేదా **''తబ్లీగి జమాఅత్ అవర్ ఉస్కా నిసాబ్, ఖుర్ఆన్ వ హదీస్‌కి రౌష్నిమే''** అనే ఉర్దు పుస్తకాన్ని చదవండి.

**ముస్లింగా ఉన్న ఏ వ్యక్తి కూడా ధర్మ ప్రచారానికి లేక ధర్మ సేవ చేయుటకు వ్యతిరేకం కాదు. కాని ధర్మ ప్రచారం పేరున షిర్క్ మరియు బిద్అత్ కార్యాలను వ్యాప్తి చేయడం మరియు నిరాధారమైన హదీసులను, నిరాధారమైన పుణ్యాత్ముల గాథలను ప్రచారం చెయ్యటం ధర్మ సమ్మతం కాదు.**

**దివ్యఖుర్ఆన్ మరియు ప్రయాణికమైన హదీసులు తప్ప, ఇతరుల మాటలు మరియు ఆకర్షణీయమైన విధానాలు అనేకం ఉన్నప్పటికీ వాటిని మనం ధర్మంగా ప్రచారం చెయ్యడం ముస్లిముల విధి విధానం కాదు.**

మనం నిజ ధర్మాన్ని తెలుసుకోవాలంటే, అల్లాహ్ మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి నిజమైన ప్రేమ గనుక మన హృదయాలలో నిండి ఉంటే, **ఖుర్ఆన్ తఫ్సీర్'**లను మరియు **ప్రమాణికమైన హదీసుల**ను తప్పక చదువుటకు ప్రయత్నాలు చెయ్యాలి.

https://teluguislam.net



ప్రస్తుత కాలంలో **'ఖుర్ఆన్ తఫ్సీర్'** ప్రామాణికతను సులభంగా గుర్తు పట్టాలంటే, ఒక సులభమైన సలహా మీకు ఇస్తున్నాను. అది ఏమంటే? సవూదియా అరేబియాలో **'మలిక్ ఫహద్'** ప్రింటింగ్ ప్రెస్ ద్వారా అనేక భాషలలో **'ఖుర్ఆన్ తఫ్సీర్'**లు ముద్రించబడ్డాయి. వాటిని చదవడం మరింత మేలైనది.

ఎందుకంటే? ఆ **'ఖుర్ఆన్ తఫ్సీర్ల'**ను అనేక మహా ధర్మ పండితుల ఆధ్వర్యంలో తర్జుమా, తఫ్సీర్ ప్రామాణికతను గుర్తించిన తరువాత ముద్రించి, ప్రపంచ ప్రజలందరికి పంపిణి చేయడం జరుగుతున్నది.

అలాగే **తౌహీద్** మరియు **షిర్క్** గురించి స్పష్టంగా తెలిపే పుస్తకాలను కూడా చదవండి. మనందరికి అందుబాటులో ఉన్న ముఖ్యమైన పుస్తకాలలో: **'తఖ్వియతుల్ ఈమాన్'** లేక **'కితాబుత్ తౌహీద్'** అని మనం చెప్పుకోచ్చు. మరియు హదీసు పుస్తకాలలో **'రియాజుస్ సాలిహీన్', అల్లూలు వల్ మర్జాన్' (ప్రవక్త ముహమ్మద్ (స) మహితోక్తులు), 'అర్బవూన్ నవావి' మరియు 'బులూగుల్ మరామ్' (హదీసు మకరందం), మరణానంతర జీవితము** వంటి పుస్తకాలు చదవండి. ఇంకా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రామాణికమైన జీవిత చరిత్రను, సహాబాల, తాబయీన్ల చరిత్రలలను చదవండి. ఇబ్ను కసీర్(రహ్మతుల్లాహి అలైహి) గారి **'ఖససుల్ అంబియా'** (ప్రవక్తల గాథలు) చదవండి.

మస్నూన్ దుఆ పుస్తకాలలో **'హిస్నుల్ ముస్లిం'** అనే దుఆల పుస్తకాన్ని చదవండి దానిని కూడా ప్రమాణికమైన హదీసుల ఆధారంగా కూర్పు చేయడం జరిగింది. మరియు ఆనేక భాషలలో కూడా ఆ పుస్తకాన్ని అనువాదం చేయడం జరిగింది.

https://teluguislam.net



మనం అలాంటి పుస్తకాలను చదివితే పక్షపాతం లేకుండా నిజమైన ఇస్లాం ధర్మాన్ని తెలుసుకునే అవకాశం ఉంది. మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తెచ్చిన ధర్మానికి అనుగుణంగా అనుసరించుటకు ఒక నిజమైన మార్గం లభిస్తుంది.

ఆ మార్గమే **'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'** మార్గం. మరియు **'అహ్లుల్ హదీసుల'** మార్గం అని తెలుసుకోండి.

https://teluguislam.net



# 11- అతిశయిల్లటం (హద్దు మీరటం)

**الغلو: هو مجاوزة الحد في الثناء مدحاً أو قدحاً.**

అరబీలో **'అల్ గులూ'** అంటే హద్దు మీరటం. ఒకరిని **అతిగా పొగడటం** లేక **అతిగా కించపరచటం.**

పుణ్యాత్ములను అతిగా పొగడటం విచారకరమైన విషయం. యూదుల మరియు క్రైస్తవుల వలే కొంత మంది ముస్లిం ప్రజలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పేరుతో, సహాబాల మరియు పుణ్యాత్ముల పేర్లతో హద్దులు మీరి పొగుడుత్తున్నారు. దాని కారణంగా షిర్కుకు మరియు బిద్అత్‌కు చెందిన అనేక దుష్టపోకడలు ముస్లిం సమాజంలో వ్యాప్తి చెందుతున్నాయి. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

**﴿ قُلْ يَٰٓأَهْلَ ٱلْكِتَٰبِ لَا تَغْلُوا۟ فِى دِينِكُمْ غَيْرَ ٱلْحَقِّ وَلَا تَتَّبِعُوٓا۟ أَهْوَآءَ قَوْمٍ قَدْ ضَلُّوا۟ مِن قَبْلُ وَأَضَلُّوا۟ كَثِيرًا وَضَلُّوا۟ عَن سَوَآءِ ٱلسَّبِيلِ ﴿٧٧﴾ ﴾ المائدة: ٧٧**

''ఇలా అను: **'ఓ గ్రంథ ప్రజలారా! మీ ధర్మం విషయంలో మీరు అధర్మంగా హద్దులు మీరి ప్రవర్తించకండి. మరియు ఇంతకు పూర్వం మార్గభ్రష్టులైన వారి కోరికలను అనుసరించకండి. వారు ఇతరులనేక మందిని కూడా మార్గభ్రష్టులుగా చేసారు. మరియు వారు కూడా ఋజు మార్గం నుండి తప్పిపోయారు.''** (సూరతుల్ మాయిదా:77)

మరియు ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) అతివాదం గురించి ఇలా హెచ్చరించారు:

**إِيَّاكُمْ وَالْغُلُوَّ فِي الدِّينِ فَإِنَّهُ أَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ الْغُلُوُّ فِي الدِّينِ (صحيح ، ابن ماجة 3029 )**

https://teluguislam.net



**''జాగ్రత్తా! మీరు ధర్మం విషయంలో అతిశయిల్ల (హద్దుమీరి ప్రవర్తించ) కండి. నిశ్చయంగా మీకంటే ముందు జాతులు ధర్మం విషయంలో అతిశయిల్లటం వల్లనే నాశనమయ్యారు.''** (అహ్మద్, ఇబ్నుమాజ: 3029).

అంటే సత్యాన్ని నమ్మి నడుచుకునే విషయంలో హద్దుమీరి ప్రవర్తించరాదని భావం. దేన్ని ఏ మేరకు ఆచరించమని ఇవ్వబడిందో ఆ మేరకే ఆచరించాలి. ధర్మంలో ఏ వస్తువుకు ఏ స్థాయి ఉందో దాన్ని ఆ స్థానంలోనే ఉంచాలి. భక్తి విశ్వాసాలలో అవధులు మీరి దైవదౌత్యాన్ని, దైవప్రవక్తను దైవత్వపు స్థానంలో ప్రతిష్టించటం ఎంత మాత్రం తగదు. కాని గ్రంథవహులైన వీరు **(క్రైస్తవులు)** దైవప్రవక్త ఈసా (అలైహిస్సలామ్) ను ఏకంగా దైవత్వపు స్థానంలో కూర్చోబెట్టి ధర్మన్ని అతిక్రమించారు. హద్దుమీరి ప్రవర్తించారు. ఈ **'అతివాదం'** అన్ని కాలాలూ, అన్ని యుగాల్లోనూ షిర్కుకు, అసత్యమార్గానికి దారి తెరిచింది. సాధారణంగా మనిషి తాను నమ్మేవారిని గాఢంగా ప్రేమిస్తాడు. ఈ ప్రేమ ఒక్కోసారి శ్రుతి మించి రాగాన పడుతుంది. తమ మధ్యన ఉన్న ఇమామును, నాయకుణ్ణి గురువును కూడ పైగంబరుల మాదిరిగా పరమ పునీతులుగా తలపోస్తారు. అందుకే వారిని విమర్శకు అతీతులుగా భావిస్తారు. దురదృష్టవశాత్తూ ఈ **'అతివాదం'** ముస్లిం సమాజంలోనూ జొరబడింది. **వారు కొంత మంది ఇమాముల పట్లగల అభిమానం అతిశయిల్లి వారి అభిప్రాయలను, తీర్పులను, ఇజ్తెహాద్‌ను శిరోధార్యంగా తీసుకోవటమే గాక వాటికి దైవప్రవక్త** (సల్లల్లాహు అలైహి వ సల్లం) **ప్రవచనాలకన్నా ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఆపాదించారు. మితిమీరి ప్రవర్తించటంలో ఇది కూడా ఒక భాగమే.''** (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ తెలుగు: 523-524)

https://teluguislam.net



కొంత మంది ముస్లింలు ఇమాముల ఫత్వాలంటూ కొన్ని హరామ్ విషయాలను హలాల్ చేసుకున్నారు. మరియు కొన్ని హలాల్ విషయాలను హరామ్ చేసుకున్నారు. ధర్మాధర్మాలను నిర్ణయించే అధికారం ఆ మతాధికా రులకు కట్టబెట్టి, వారి తీర్పులకు యథాతథంగా కట్టుబడి ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇలాంటి నిర్ణయం కూడా యూదులకు మరియు క్రైస్తవులకు పోలి యున్నదే. కనుక ఆ విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ ٱتَّخَذُوٓاْ أَحْبَارَهُمْ وَرُهْبَـٰنَهُمْ أَرْبَابًا مِّن دُونِ ٱللَّهِ وَٱلْمَسِيحَ ٱبْنَ مَرْيَمَ وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعْبُدُوٓاْ إِلَـٰهًا وَٰحِدًا ۖ لَّآ إِلَـٰهَ إِلَّا هُوَ ۚ سُبْحَـٰنَهُۥ عَمَّا يُشْرِكُونَ ﴾ التوبة: ٣١

**‘‘వారు అల్లాహ్‌ను వదలి తమ తమ పండితుల(అహ్బార్)ను, సన్యాసుల (రుహ్బాన్)ను తమ ప్రభువులుగా చేసుకున్నారు- మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. నిజానికి వారికి, ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించ వలసిందిగా ఆజ్ఞాపించబడింది. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేడు. వారు నిర్ధారించుకుంటున్న భాగస్వాములకు ఆయన అతీతుడు, పవిత్రుడు.’’** (సూరతు తౌబా:31)

హజ్రత్ అదీ బిన్ హాతిమ్(రజియల్లాహు అన్హు) హదీసు ద్వారా ఈ విషయం మనకు స్పష్టంగా అర్థమవుతుంది. ఆయన ఇలా అన్నారు. ఈ ఆయతును విన్నప్పుడు నేను దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను, **‘‘యూదులు, క్రైస్తవులు ఎన్నడూ తమ పండితులను పూజించలేదు కదా! మరలాంటప్పుడు వారు తమ పండితులను, సన్యాసులను ప్రభువులుగా చేసుకున్నారని ఎందుకు అనబడిందీ?’’** అని విన్నవించుకున్నాను.

https://teluguislam.net



దానికి ఆయన(సల్లల్లాహు అలైహి వసల్లం): **''వారు తమ పండితులను ప్రత్యక్షంగా పూజించకపోవచ్చు. కాని తమ పండితులు ధర్మసమ్మతం (హలాల్)గా ఖరారు చేసిన వస్తువులను వీరూ ధర్మసమ్మతంగా ఖరారు చేశారు. తమ పండితులు అధర్మం (హరామ్)గా నిర్ధారించిన విషయాలను వీరూ అధర్మంగా నిర్ధారించారు. అవునా? వీళ్లు వారిని పూజించారనడానికి ఇదే తార్కాణం'' అని వివరించారు.** (సహీహ్ తిర్మీజీ – లిల్అల్బానీ:2471)

ప్రజలు తమ పీష్వాలకు, మత గురువులకు హలాల్ – హరామ్‌లను నిర్ణయించే హోదాలు కట్టబెట్టేవారికి ఈ ఆయతులో చాలా పెద్ద హెచ్చరిక ఉంది. ఏదేని విషయంలో ఖుర్ఆన్, హదీసులు స్పష్టంగా మార్గదర్శకత్వం వహిస్తున్నప్పటికీ **''మా ధర్మవేత్త దృష్టిలో మాత్రం ఇలా చేయటం సబబు కాదు, దానికి బదులు ఈ విధంగా చేయటం సమంజసం''** లాంటి వ్యాఖ్యలు చేసేవారికి కూడా ఈ ఆయతు హెచ్చరిక లాంటిది.

(తఫ్సీర్ అహ్సనుల్ బయాన్– తెలుగు: 830–831)

## **'గులూ'** అనే పదానికి రెండో అర్థం:

**'హద్దుమీరి కించపరచడం'** ఒక వర్గం వారికి వ్యతిరేకంగా లేక వారు అనుసరించే ఇమామ్ గారి తీర్పుకు వ్యతిరేకంగా విమర్శన చేస్తే, సత్యాసత్యాలను తెలుసుకోకుండా విమర్శనలు చేసిన వారికి విరుద్ధంగా ఫత్వాలు జారి చేస్తారు. మరియు అర్థంపర్థం లేని నిందలు వేస్తారు. మరియు కాఫిర్ వంటి ఫత్వాలు జారి చేయటం వారికి పరిపాటయ్యింది. మరియు వారు తామే స్వర్గవాసులుగా భావించుకొని వారి విమర్శకులను నరకవాసులుగా పేర్కొంటారు. అదే విధానాన్ని యూదులు మరియు క్రైస్తవులు కూడా పాటించేవారు. ఆ విషయాన్ని అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

https://teluguislam.net



﴿ وَقَالَتِ ٱلْيَهُودُ لَيْسَتِ ٱلنَّصَـٰرَىٰ عَلَىٰ شَىْءٍ وَقَالَتِ ٱلنَّصَـٰرَىٰ لَيْسَتِ ٱلْيَهُودُ عَلَىٰ شَىْءٍ وَهُمْ يَتْلُونَ ٱلْكِتَـٰبَ ۗ كَذَٰلِكَ قَالَ ٱلَّذِينَ لَا يَعْلَمُونَ مِثْلَ قَوْلِهِمْ ۚ ﴾ البقرة: ١١٣

**''క్రైస్తవులు సత్యంపై లేరని యూదులు అంటున్నారు. యూదులు సత్యంపై లేరని క్రైస్తవులంటున్నారు. మరి చూడబోతే వారంతా గ్రంథాన్ని చదువుతున్నారు. జ్ఞానం లేని వాళ్ళు కూడా ఇలాంటి మాటే అంటున్నారు. .....''** (సూరతుల్ బఖరా:113)

హజ్రత్ ఈసా (అలైహిస్సలామ్) గారి గురించి తౌరాత్‌లో ప్రస్తావన వచ్చినప్పటికి యూదులు ఆయనను తిరస్కరించి, యూదులు మాత్రమే స్వర్గవాసులుగా చెప్పుకునేవారు. అలాగే ఇన్జీల్ (సువార్త) గ్రంథంలో కూడా హజ్రత్ మూసా (అలైహిస్సలామ్) ప్రస్తావన ఉంది. కాని వారు ఆ విషయాన్ని ఒప్పుకోరు. చివరికి ఒకరికొకరు నరకవాసులుగా పేర్కొంటారు.

ప్రస్తుతం మన సమాజంలో ఉన్న కొంత మంది ముస్లిం ప్రజలను చూడండి వారు నమ్ముకున్న ఇమాముల, లేక గురువుల కొన్ని ఫత్వాలను మరియు బిద్అత్ కార్యాలను తప్పుగా విమర్శించినందువల్లా కఠినమైన వ్యతిరేకతను చూపుతారు. మరియు ఆయా వర్గాలకు చెందిన గురువులు అర్థం పర్థం లేని కొన్ని కట్టుకథలతో మరియు కొన్ని నిరాధారమైన హదీసులతో కూర్పు చేయబడి ఉన్న పుస్తకాలను సరిదిద్దుకోమని కోరితే విముఖతను చూపుతారు. చివరికి సత్యాసత్యాలను తెలుసుకోకుండా మూర్ఖంగా తమ గురువుల తీర్పులను సమర్థించుకొనే ప్రయత్నాలు చేస్తారు. మరియు విమర్శకులను తప్పుడు పేర్లుతో పేర్కొంటారు. ఖుర్ఆన్ మరియు ప్రమాణికమైన హదీసులకు అనుగుణంగా అనుసరించమని కోరితే దానిని వారు తమ గురువులను తప్పు పట్టినట్టుగా భావిస్తారు.

https://teluguislam.net



**నా ప్రియమైన ముస్లింలారా!** మనం అల్లాహ్‌ను మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని మాత్రమే అనుసరించాలి. మరియు ఎవరైతే వారి ఆదేశాలకు అనుగుణంగా తమ జీవితాలను గడుపుతారో వారందరిని మనం మార్గదర్శకంగా తీసుకోవాలి. ఒకవేళ వారు అనుసరించే పద్దతిలో ఖుర్‌ఆన్ ఆదేశానికి లేక ప్రమాణికమైన హదీసులకు వ్యతిరేకంగా ఉంటే, లేక వారి తీర్పుకన్న వేరొక గురువు తీర్పు ఖుర్‌ఆన్ హదీసుల అర్థానికి దగ్గరగా ఉంటే, వాటిని మనం గౌరవప్రదమైన రీతిలో విమర్శ చేసి, ఆ తరువాత ఖుర్‌ఆన్, హదీసులకు అనుగుణంగా ఉన్న తీర్పుల ప్రకారం విధేయతను పాటించటానికి ప్రయత్నం చెయ్యాలి.

కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ وَأُوْلِي ٱلۡأَمۡرِ مِنكُمۡۖ فَإِن تَنَٰزَعۡتُمۡ فِي شَيۡءٖ فَرُدُّوهُ إِلَى ٱللَّهِ وَٱلرَّسُولِ إِن كُنتُمۡ تُؤۡمِنُونَ بِٱللَّهِ وَٱلۡيَوۡمِ ٱلۡأٓخِرِۚ ذَٰلِكَ خَيۡرٞ وَأَحۡسَنُ تَأۡوِيلًا ﴿٥٩﴾ ﴾ النساء: ٥٩

''ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు విధేయత చూపండి. ప్రవక్త(సల్లల్లాహు అలైహి వ సల్లం) కు విధేయత చూపండి. మరియు మీలోని అధికారులకు కూడా. **ఆ పైన ఏ విషయంలోనైనా మీ మధ్య వివాదం తలత్తితే దాన్ని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి.** మీకు నిజంగా అల్లాహ్‌పై, అంతిమ దినంపై నమ్మకం ఉన్నట్లయితే (మీరిలా చేయటం అవశ్యం!) ఇదే మేలైన పద్ధతి పరిణామం రీత్యా కూడా ఇదే అన్నింటికంటే ఉత్తమమైనది.''

(సూరతున్ నిసా:59)

**ఓ అల్లాహ్!** మనందరిని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి మార్గాన్ని అనుసరించేవారిగా, సన్మార్గంపై నడిచి, భయంభక్తి కలిగి ఉన్న పుణ్యాత్ముల వలే మా జీవితాలను మలచి, మా పాపాలను క్షమించి, నరకాగ్ని నుండి రక్షించి, స్వర్గాన్ని ప్రసాదించు! ఆమీన్.

https://teluguislam.net



1) الإسلام دين كامل
2) القرآن و الأحاديث الصحيحة هما الصراط المستقيم
3) الفرقة الناجية أو المنصورة هم السلف الصالح وأهل الحديث
4) أهل السنة والجماعة
5) فضل الأنبياء والصحابة
6) فضل العشرة المبشرة بالجنة
7) فضل أهل البيت
8) فضل المهاجرين والأنصار
9) فضل أهل بيعة الرضوان
10) فضل شهداء بدر
11) فضل المؤمنات
12) اعتقاد أهل السنة والجماعة في الصحابة الكرام رضي الله عنهم
13) فضل أهل القرون الثلاثة (ثم الذين يلونهم ثم الدين يلونهم)
14) من هم أولياء الله
15) صفات أولياء الله
16) نؤمن بكرامات الأولياء
17) الموت حق للأنبياء والأولياء
18) حقيقة الأولياء والشهداء بعد الموت
19) الدعاء لمن مات من المؤمنين
20) من هم أولياء الشيطان؟
21) أقوال الأئمة الأربعة في التقليد
22) الاتباع أم التقليد؟
23) حقيقة الوهابية
24) سيرة الشيخ محمد بن عبد الوهاب رحمه الله تعالى
25) سفر الشيخ للحج والعلم
26) دعوة الشيخ والصعوبات التي واجهها في الدعوة
27) سفر الدرعية والبيعة مع الملك محمد بن مسعود
28) وفاة الشيخ محمد بن عبد الوهاب رحمه الله تعالى
29) الحكومة السعودية
30) لماذا انتشراسم الوهابية؟
31) الفرق المحدثة
32) حقيقة الديوبندية والبريلوية
33) **هل يقلد أهل الديوبندية وأهل البريلوية لإمام أبي حنيفة (رحمه الله تعالى) أم هم ماتريديون والأشعريون؟**
34) ضلالات الصوفية
35) حقيقة جماعة التبليغ
36) لماذا يخالف أهل الديوبند وجماعة التبليغ لأهل الحديث
37) **النصيحة لجماعة التبليغ أن يرجعوا إلى القرآن والسنة الصحيحة**
38) حكم الغلو في الدين